www.jagritiweekly.com

సంపుటి : 76 సంచిక : 43 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి శ్రావణ అమావాస్య

02-08 సెప్టెంబర్ 2024

వెల : ₹20/-



## మన 'మట్టి' గణేశుడు

అందరికీ
వినాయక చవితి
శుభాకాంక్షలు

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# టెక్సాస్‌లో హనుమ



శక్తి, భక్తి, నిస్వార్థ సేవలకు ప్రతిరూపమైన అంజనీపుత్రుడి 90 అడుగుల విగ్రహాన్ని ఇటీవలే టెక్సాస్‌లోని సుగర్‌లాండ్‌లో గల అష్టలక్ష్మీ ఆలయంలో ప్రతిష్ఠించారు. అమెరికాలోనే అతి ఎత్తైన మూడు విగ్రహాలలో ఒకటిగా పేర్కొంటున్న ఈ విగ్రహం ఉత్తర అమెరికాకు 'స్టాట్యూ ఆఫ్ యూనియన్'గా ఉండనుంది. శ్రీరాముడిని, సీతను కలిపిన హనుమ విగ్రహానికి ఆగస్టు 15 నుంచి 18 వరకూ విస్తృత పూజలు నిర్వహించి ప్రాణ ప్రతిష్ఠ చేశారు. త్రిదండి చిన్న జీయర్ స్వామి సహా పలువురు వేద పండితులతో కలిసి పూజాదికాలను నిర్వహించారు. ప్రాణప్రతిష్ఠ సందర్భంగా హనుమ విగ్రహంపై పుష్పాలు, పవిత్ర జలాలను హెలికాప్టర్ నుంచి సంప్రోక్షణ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు 72 అడుగుల పొడవైన పుష్పమాల వేశారు.

# జాగృతి.. ఒక మేలుకొలుపు.. ఒక వేకువ పిలుపు..

జాగృతిని చదువుదాం.. చదివిద్దాం.. జాతీయ భావనను బలోపేతం చేద్దాం..



జాగృతి విస్తరణ కోసం.. ఈ వినాయక నవరాత్రుల సందర్భంగా నగర, మండల కేంద్రాలలో ఏర్పాటు చేసే మండపాల దగ్గర అన్ని రోజులు జాగృతి బ్యానర్ కట్టి స్టాల్‌ని ఏర్పాటు చేయలసిందిగా మనవి.

## స్టాల్ ఏర్పాటుకు సూచనలు :

- జాగృతిని పరిచయం చేయడానికి పాత సంచికలు ఉంచాలి.
- చందా స్వీకరించడానికి చందా పుస్తకం ఉండాలి.
  చందా పుస్తకం లేకపోతే, ప్రక్కన ఇచ్చిన క్యూ.ఆర్. కోడ్‌ని ప్రింట్ తీసుకొని పెట్టుకొండి.
- పైకం చెల్లించిన తర్వాత అమౌంట్ ట్రాన్సేక్షన్ నెం. (UTR No.) రాసుకొని పెట్టుకొండి.
- అడ్రసు, UTR No. నెం. ఈ 9959997013కి వాట్సాప్ చేయగలరు.
- మీ చందా నమోదు చేసేటపుడు పూర్తి చిరునామా, పిన్‌కోడ్, ఫోన్ నెం.తో సహా రాయండి.
- తాత్కాలిక చందా పుస్తకం నెం. చేరిన 6 రోజులలో చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీ ఫోన్‌కి CP-JAGRIT అనే ఐ.డి.తో ఎస్.ఎమ్.ఎస్. వస్తుంది.

Bank QR Code

సంవత్సర చందా రూ.850/-

ఐదు సంవత్సరాల చందా రూ.4000/-

రిజిస్టర్ పార్సిల్ ద్వారా జాగృతిని అందుకోవాలనుకునేవారే అదనంగా సంవత్సరానికి రూ.624/- చెల్లించాలి.

Jagriti Bank A/c details :
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank,
Kothapet Branch, Hyderabad
IFSC : UTIB0002157.

ఇతర వివరాలకు సంప్రదించండి : సర్క్యులేషన్ మేనేజర్ - 9959997013

**మట్టి వినాయకులనే పెడుదాం! పర్యావరణాన్ని కాపాడుకుందాం!!**

jagritiweekly.com facebook.com Jagriti Telugu Weekly youtube.com/@Jagrititv 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.



శ్రీ సత్యమేవ జయతే ఫౌండేషన్

# ధర్మ రక్షణకు పూనుకున్న యువతీ యువకులకు పిలుపు

**నేడు దేశంలో జరుగుతున్న విపత్కర పరిస్థితులకు చింతించడం కాదు... పరిస్థితుల్లో మార్పు తీసుకురావడానికి ఉత్సాహం ఉన్న యువతీ యువకులందరికీ స్వాగతం.**

మీరేం చేయాలి! దేవాలయం కేంద్రంగా వారంలో ఒక్క గంట చుట్టూ ఉన్న హిందూ బంధువులను భక్తమండలి పేరుతో పిలిచి సత్సంగం నిర్వహించడం. దేశభక్తి, దైవభక్తిలకు సంబంధించిన మహాపురుషుల జీవిత సంఘటనలను ప్రచారం చేయడం, ఆదర్శ కుటుంబ వ్యవస్థను ప్రోత్సహించడం. సేవాబస్తీలను కేంద్రంగా చేసుకొని వారికి ఉపాధి, ఆరోగ్య వ్యవస్థలకు సహకరిస్తూ సమరస జీవనం నిర్మించడం. ఈ మహత్తర ఉద్యమం కోసం పూర్తి సమయం అందించే సేవావ్రతులకు వారి కుటుంబ అవసరాలకు ఆర్థిక సహకారం నెలవారి అందిస్తాం. అర్హతలు ఏమిటంటే–సమాజానికి అవసరమైన విషయాలు తెలియజేయడానికి వీలుగా కనీసం తెలుగు చదవడం వ్రాయడం రావాలి. దానితో పాటు పాటలు, మాటలు, భజనలు కవితలు చెప్పే సృజన ఉంటే మంచిది. ఏదైనా ఒక వాహనం నడిపే అలవాటు. ఆసక్తి గల యువతీ యువకులు ఈ క్రింది చిరునామాకు వివరాలు తెలియజేయండి. బయోడేటాను 8712606990, 8712606991 ఫోన్ నంబర్లకు వాట్సప్ చేయగలరు. మీ బయోడేటాలో ధార్మిక సామాజిక సంస్థలతో మీకున్న అనుబంధం, అనుభవం కూడా తెలుపగలరు.

శ్రీ సత్యమేవ జయతే ఫౌండేషన్, Regd. No .97 bk lv/ 2022
ప్రధాన కార్యాలయం, విశాల్ వైభవ్ కాంప్లెక్స్, రోడ్డు. నం. 12,
శ్రీరామ్‌నగర్ కాలనీ, బంజారాహిల్స్, హైదరాబాద్.. 500034

ఫౌండర్ ప్రెసిడెంట్– అశ్విని సుబ్బారావు
వర్కింగ్ ప్రెసిడెంట్ – జి. శ్రీధర్ రావు
ప్రధాన కార్యదర్శి – నందనం కృపాకర్

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - 9959991304

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 సంవత్సర చందా రూ.850

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust,
920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

'ప్రభుత్వాలు వస్తాయి. ప్రభుత్వాలు పోతాయి. కానీ మహిళకు రక్షణ ఉండాలి. మహిళల మీద అత్యాచారాలకు పాల్పడేవారికి కఠిన శిక్షలు పడాలి. అందుకు సంబంధించిన చట్టాలను మా ప్రభుత్వం బలోపేతం చేస్తున్నది' ఆగస్ట్ 25న ప్రధాని నరేంద్ర మోదీ చెప్పిన మాట ఇది. మహారాష్ట్రలోని జల్‌గావ్‌లో జరిగిన లక్‌పతి దీదీ పథకం లబ్ధిదారులతో ముఖాముఖీ సంభాషించిన సందర్భంలో ఈ మాటలు చెప్పారాయన. ఆగస్ట్ 15న ఎర్రకోట మీద నుంచి ఇచ్చిన ఉపన్యాసంలో కూడా ప్రధాని ఈ అంశాలను లేవనెత్తడం ప్రస్తుతం ఉన్న పరిస్థితులను బట్టి అవసరమే. ఈ ప్రకటనలకు ఉన్న నేపథ్యం కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో పీజీ వైద్యురాలిపై జరిగిన ఘాతుకం, మహారాష్ట్రలోనే బాద్లాపూర్‌లో చిన్నారులపై జరిగిన అత్యాచారం. మహిళలపై జరిగే అత్యాచారాల విషయంలో సత్వర స్పందన, విచారణ అత్యవసరమని ప్రధాని హెచ్చరించారు. మలయాళ సినిమా రంగంలో మీటూ ఆరోపణల మీద నివేదిక ఇప్పుడే వెలుగులోకి వచ్చింది. ఇవన్నీ భారతజాతి సిగ్గుతో తలదించుకోవలసిన అంశాలే.

తాను తీవ్ర క్షోభను అనుభవిస్తూ ఈ విషయాలను ప్రస్తావిస్తున్నానని ప్రధాని ఎర్రకోట మీద చెప్పడం ఆలోచించదగినది. దేశంలో మహిళల పట్ల జరుగుతున్న అత్యాచారాల గురించి జాతి యావత్తు లోతుగా ఆలోచించాలని ఆయన కోరారు. లైంగిక అత్యాచారం ఒక స్త్రీ జీవితం మీద ఆ దుశ్చర్య ఎంతటి ఘోరాతి ఘోరమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందో తాను ఊహించగలనని ఆయన అన్నారు. కొన్ని అంశాలు ప్రధాని చాలా స్పష్టంగా చెప్పారు. అత్యాచారాలకు పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి మీద చర్యలకు ఉపక్రమించడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదన్నారాయన. కోల్‌కతా ఆర్‌జీ కర్ ఆసుపత్రిలో జరిగిన అత్యాచారంలో జరిగింది సరిగ్గా ఇదే. బాద్లాపూర్ బాలికలపై అత్యాచారం ఉదంతంలో కూడా పోలీసులు తీవ్రమైన జాప్యం చూపారని ప్రధాని నేరుగా ఆరోపించారు. పాత చట్టాల కాలంలో జాప్యం జరిగింది. నిజమే. ఇప్పుడు కూడా ఎందుకు జరగాలన్నదే ఆయన ప్రశ్న. ఎందుకంటే బీజేపీ ప్రభుత్వం అలాంటి చట్టాలను మార్చింది. అంటే రాష్ట్రాలు, కింది స్థాయి రక్షణ సిబ్బందికి వాటి పట్ల అవగాహన, ఆసక్తి లేవు. ఒకవేళ బాధిత మహిళ లేదా మహిళలకు పోలీసు స్టేషన్‌కు వెళ్లడానికి ఇష్టం లేకపోతే ఈ-ఎఫ్ఐఆర్‌ను

శాలివాహన 1946 శ్రీ క్రోధి శ్రావణ అమావాస్య

## లోపలి పేజీలలో...




ముఖపత్ర కథనం
**మన మట్టి గణేశుడు** 6లో

కథ
**ఆత్మశాంతి**
– గంగుల నరసింహారెడ్డి 20లో

మహిళ
**గీత రాణి.. లలిత బాణి** 26లో





# జాగృతి

## సంపాదకీయం

ఇంటి నుంచే దాఖలు చేసే వెసులుబాటు కల్పించిన సంగతిని కూడా ప్రధాని గుర్తు చేశారు. లైంగిక అత్యాచారాలకు భారత న్యాయ సంహిత ద్వారా మరణ దండన వరకు శిక్ష ఉన్న సంగతిని కూడా ప్రధాని ఈ సందర్భంలో పునరుద్ఘాటించడం అవసరమే. పశ్చిమబెంగాల్‌లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్‌ను జూనియర్ మహిళా డాక్టర్ అత్యాచారానికి బాధ్యురాలిగా నిలబెట్టినట్టే, మహారాష్ట్రలోని బీజేపీ–శివసేన– ఎన్‌సీపీ ప్రభుత్వాన్ని కూడా ఆయన తప్పు పట్టినట్టే.

మూడింట ఒకవంతు మహిళలు భౌతిక, లైంగికహింసకు గురౌతున్నారని

## ప్రధాని ఆవేదన

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 5వ నివేదిక వెల్లడించిన సంగతిని ఇక్కడ గుర్తు చేసుకోవచ్చు. గృహహింస 31.2 శాతం నుంచి 29.3 శాతానికి తగ్గినా 18–49 సంవత్సరాల వయసు కలిగిన మహిళలలో 30 శాతం భౌతిక హింసకు గురి అవుతూనే ఉన్నారని కూడా ఆ నివేదిక చెబుతోంది. మహిళా జనాభాలో 6 శాతం 15వ ఏట నుంచే లైంగిక వేధింపులకు గురి అవుతున్న చేదు వాస్తవాన్ని కూడా ఆ సర్వే వెల్లడించింది. నేషనల్ క్రైమ్ బ్యూరో రెండేళ్ల క్రితం వెల్లడించిన వివరాలు కూడా కలవర పెట్టేవిగానే ఉన్నాయి. ఆ ఒక్క సంవత్సరమే మహిళలపై జరిగిన అత్యాచారాలకు సంబంధించి దేశంలో 4,45,256 కేసులు నమోదైనాయని బ్యూరో వెల్లడించింది. అంటే గంటకు 51 వంతున ఎఫ్ఐఆర్‌లు నమోద య్యాయి. పైగా వీటి సంఖ్య అంతకు ముందు రెండేళ్లలో నమోదైన వాటి కంటే ఎక్కువే. ఇవన్నీ ధైర్యంతోనో, తప్పని పరిస్థితులలోనో పోలీసు స్టేషన్‌ల వరకు వచ్చిన కేసులు. ఇంక బయటి ప్రపంచం దృష్టికి రాని కేసులు ఎన్ని ఉంటాయో ఊహించవచ్చు. విదేశీ మహిళలను కూడా పోకిరీలు వదిలి పెట్టడం లేదు.

మహిళల మీద నేరుగా అత్యాచారాలకు పాల్పడేవారి పశుత్వం ఒకటి. ఇలాంటి కేసుల పట్ల కొందరు వ్యక్తులు, కొన్ని వ్యవస్థలు, ఆఖరికి కొన్ని ప్రభుత్వాలు వ్యవహరించిన, వ్యవహరిస్తున్న తీరు మరొకటి. ఇది తీవ్ర ఆక్షేపణీయమే. ఇందుకు పరాకాష్ట పశ్చిమ బెంగాల్ ఉదంతమే. ఆ అభాగ్యురాలిపై జరిగిన ఘోర నేరాన్ని కప్పి పుచ్చడానికి సాక్షాత్తు రాష్ట్ర ప్రభుత్వమే నిస్సిగ్గుగా ప్రయత్నిస్తున్నది. మహిళ ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్రంలో ఇంత దారుణం జరిగింది. అంతకు ముందు సందేశ్‌ఖాలి ఉదంతంలోను బాధిత మహిళల పట్ల కాకుండా, నేరగాళ్ల వైపే ముఖ్యమంత్రి నిలబడడం జాతిని నిర్ఘాంత పరిచింది. ఇదిలా ఉంటే, కర్ ఆసుపత్రి దుర్ఘటన, వైద్యురాలిపై అత్యాచారం గురించి చెబుతుంటే రాష్ట్ర ప్రభుత్వం తరపున వాదిస్తున్న న్యాయవాది కపిల్ సిబల్ హేళనగా నవ్వడం క్షంతవ్యం కాదు. సాక్షాత్తు దేశ అత్యున్నత స్థానమే వేదికగా ఆ ప్రముఖ న్యాయవాది ఇలాంటి నైచ్యానికి పాల్పడ్డాడంటే ఆ వృత్తికే కళంకం. తన రాష్ట్రంలో, రాష్ట్ర రాజధానిలో జరిగిన అత్యాచారంలో సాక్ష్యాలు తుడిచి పెట్టడానికి ప్రయత్నించినట్టు ఆరోపణలు ఉన్న ముఖ్యమంత్రి మహిళల రక్షణ మరింత పటిష్ట చట్టాలు తేవాలని ప్రధానికి లేఖ రాయడం హద్దులు లేని తెంపరితనం. రాయబరేలీ వెళ్లిన ఈ దేశ విపక్ష నేత కోల్‌కతా అత్యాచారం గురించి మాట్లాడడానికే నిరాకరించడం మహా నేరం. మిగిలిన విపక్షాలు కూడా తక్కువ తినలేదు. కర్ ఆసుపత్రి అత్యాచారం ఘటనతో మమత ప్రభుత్వాన్ని అస్థిర పరచడానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తున్నాయంటూ ఏ రాజకీయ, సామాజిక విలువలూ లేని అఖిలేశ్ యాదవ్ వంటి నేతలు మాట్లాడడం జుగుప్సాకరం కాదా! బీజేపీ రాష్ట్రాలలో జరిగే అత్యాచారాల పట్ల నోరు పారేసుకోవడానికి అత్యుత్సాహం చూపించే ఈ కిరాయి మూకలు, పశ్చిమ బెంగాల్ వంటి బీజేపీయేతర రాష్ట్రాలలో జరిగే అత్యాచారాల పట్ల మౌనం వహిస్తున్నాయి. ఇది అసలు నేరం కంటే పెద్ద నేరం. ★

26 సెప్టెంబర్ 2024, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




40లో

కథ

**ఆదివారం**

– వేముగంటి శుక్తిమతి

ధరహాసం





| | | |
|---|---|---|
| బాంగ్లా అల్లర్ల లక్ష్యం భారత్ (అంతర్జాతీయం) | – | 24 |
| ఆ వైద్య పరీక్షలు అవసరమేమో! (జాతీయం) | – | 28 |
| బహుముఖ ప్రజ్ఞాశాలి నామక్కల్ రామలింగ పిళ్లై (సాహిత్యం) | – | 30 |
| అజ్మీర్ అత్యాచారాల కేసు: ఇదేనా న్యాయం? (నేరం) | – | 32 |
| కేసీఆర్ బృందానికి కాళేశ్వరం ఉచ్చు..! (తెలంగాణ) | – | 34 |
| పంచాయతీలకు శుభ తరుణం (ఆంధ్రప్రదేశ్) | – | 36 |
| 'సింధు–సరస్వతి నాగరికత'.. (చరిత్ర) | – | 42 |
| భారత హాకీ 'కంచుగోడ' శ్రీజేశ్! (క్రీడ) | – | 43 |
| బాలజాగృతి | – | 46 |
| రీ–రిలీజ్ సినిమాలే ఇక దిక్కా!? (సినిమా) | – | 50 |



# మన

‘భూమి నా తల్లి, నేను ఆమె పుత్రుడను’ అని సంకల్పం చెప్పుకునే సంప్రదాయం మనది. హిందూ జీవన విధానానికీ, పర్యావరణ పరిరక్షణకూ అవినాభావ సంబంధం ఉంది. నదినీ, అడవినీ, చెట్టునీ, పుట్టనీ అన్నిటిని కాపాడుకోమంటుంది మన ధర్మం. ఆ ధర్మంలో విఘ్నాధిపతిగా, తొలి పూజలు అందుకునే దైవంగా కొలిచే వినాయక వ్రతంతో ప్రకృతి కలుషితమయ్యే పరిస్థితులు తలెత్తడం కించిత్ బాధాకరమే. అందుకే పర్యావరణ హితమైన తీరులో వినాయక చవితి నిర్వహించుకోవలసిన అవసరం ఏటా పెరుగుతూనే ఉంది. హిందూ సమాజం ఘనంగా జరుపుకునే పండుగ వినాయక చవితి. అటు సామాజికంగాను, ఇటు కుటుంబ పరంగాను కూడా చేసుకునే పండుగ. కానీ కూడళ్లలో ప్రతిష్ఠించే ప్రతిమలకు, కుటుంబం చేసుకునే వ్రతం కోసం పెట్టుకునే ప్రతిమకు అలంకారం కోసం కొన్ని అవాంఛనీయ పదార్థాలు కలసిన వస్తువులను ఉపయోగిస్తున్నారు. అందులో మొదటి స్థానం ప్లాస్టిక్‌దే. థెర్మాకోల్, రసాయనాలు కలిపిన రంగులు పర్యావరణకు హాని చేస్తున్నాయి. భారీ విగ్రహాల తయారీలో కీలకంగా ఉండే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ నీటిని కలుషితం చేస్తూ, జలచరాల మీద దుష్ప్రభావం చూపుతోంది. అందుకే వీటి స్థానంలో కాగితం, గుడ్డ, పూలు, జనుము వంటి పదార్థాలను ప్రత్యామ్నాయంగా ఉపయోగించడం అవసరం. ఇక్కడే మనం గమనించవలసిన విషయం ఒకటి ఉంది. గణేశ్‌పూజ, నిమజ్జనం ఇవన్నీ కలసి పర్యావరణ హితంగా ఉండాలని నిజంగా చెబుతున్నారా? లేదంటే ప్రతి హిందూ పండుగలోను వాతావరణ కాలుష్యాన్ని చూపుతూ మన ధర్మాన్నీ, జీవన విధానాన్నీ పెడతోవ పట్టించేవారు చెబుతున్నారా? అన్నది తప్పక పరిశీలన చేసుకోవాలి. వినాయక చవితి వ్రతం, నిమజ్జనం భారతీయమైన పర్యావరణ పరిరక్షణ దృష్టితో నిర్వహించాలి.

కాలం మారి ఉండవచ్చు. గ్రామాలలో సాధ్యమైనట్టు పట్టణాలలో, నగరాలలో ఆచార వ్యవహారాలను పాటించడం సాధ్యం కాదన్న ఒక వాదన ఉండవచ్చు. అలా అని ఒక ఆచారం లేదా సంప్రదాయం మూల స్వరూపాన్ని, స్ఫూర్తిని విస్మరించడం సరికాదు. అలాగే ఆ పండుగ మౌలిక ఉద్దేశాన్ని మరచిపోకూడదు. మన ప్రతి ఆచారానికీ, సంప్రదాయానికీ స్పష్టమైన శాస్త్రీయ పునాది ఉంది. పురాతన గ్రంథాలలో వాటి ప్రస్తావన ఉంది. వాటిని పరిశీలించవలసి ఉంటుంది. ఉదాహరణకి గణేశ్ విగ్రహం సిద్ధం చేసుకునే విధానం. మూడు రోజుల నుంచి 11 రోజుల పాటు ఉండే గణేశ్ ప్రతిమను తీర్చిదిద్దుకోవడం వెనుక పూర్తి శాస్త్రీయ దృక్పథం ఏర్పరిచారు. ఈ దృక్పథాన్ని అనుసరించినట్టయితే ఆధ్యాత్మికంగా కూడా పరిపూర్ణత సాధించవచ్చునంటారు పెద్దలు. కానీ ఇవాళ గణేశ్ విగ్రహాలను చూస్తే బాధ కలిగే రీతిలో రూపొందిస్తున్నారు. నిజమే, అంత కష్టపడి విగ్రహాలు రూపొందిస్తున్నారు. వాటిని ఎంతో ధనం పోసి ఉత్సవాల నిర్వాహకులు కొంటున్నారు. కానీ వాటిలో ధార్మికసూత్రాలు మృగ్యమై పోతున్నాయి. గణేశ్ విగ్రహ నిర్మాణంలో పాటించ వలసిన విధులు వదిలిపెట్టి, ఎవరి పైత్యం మేరకు వారు రూపొందిస్తున్నారన్నది చేదు నిజం. ఆ క్రమంలో క్రికెట్ ఆడే వినాయకుడు వంటి ఆకృతులు చూడవలసి వస్తున్నది. మన అభిరుచి వేరు. మన ధర్మం వేరు. అది చెప్పే సూత్రాలను ఉల్లంఘించడం ధర్మాన్ని గౌరవించడమో, ఆచరించడమో కాలేదు.

### మట్టే మిన్న

వినాయకుని జననం ఒక రమణీయ గాథ. పార్వతి అమ్మవారు నలుగు పిండితో బొమ్మను చేసి, దానికి ప్రాణప్రతిష్ఠ చేసింది. మన వినాయక వ్రత కల్పం మట్టి వినాయకుడిని చవితి పూజకోసం తీసుకోమని చెబుతుంది. లేదా రజతం, స్వర్ణం. సామర్థ్యాన్ని బట్టి, స్తోమతను బట్టి వాటితో ప్రతిమ చేసుకోమని సూచిస్తుంది. ధర్మశాస్త్రాలు కూడా ఇదే చెబుతున్నాయి. ధర్మసింధు మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించుకోమని చెబుతుంది. స్మృతి కౌస్తుభ కూడా స్వర్ణం, రజతం, లేదా మట్టిని తీసుకుని ప్రతిమను తీర్చిదిద్దుకోమని సూచించింది. కాబట్టి మరే ఇతర పదార్థంతోటి గణేశుడి ప్రతిమ చేయడం ధర్మ విరుద్ధమనే అనాలి. మట్టి వినాయకుడిని నిర్మించుకోవడం, పూజించడం సర్వశ్రేష్ఠమన్నదే

# 'మట్టి' గణేశుడు

వీటన్నిటి భావం. మట్టి అందరికీ అందుబాటులో ఉంటుంది. మట్టి వినాయకుడిని కూడా మూసల ద్వారా రూపొందించడం సరికాదన్న వాదన ఉంది. అంటే దుకాణాలలో రెడీమేడ్ ప్రతిమ కొనడానికి ఉరకవద్దు. ఇంట్లో పిల్లల చేత ఈ బొమ్మ చేయించాలి. ఇప్పుడు పిల్లలతో మట్టితో రకరకాల ఆకృతులు చేయించే ఒక పద్ధతి ఎలాగూ వచ్చింది కూడా. పిల్లలు వినాయకుడిని రూపొందించడానికి మంచి ఇదొక మంచి అవకాశం. చిన్నారులే రూపొందిస్తే వినాయకుడి భావనతో వారు మమేకం కాగలరు.

ఇంట్లోగాని, సామాజికోత్సవాలలో గాని భారీ విగ్రహాలు పెట్టే ప్రయత్నం సరికాదన్నదే పెద్దల మాట. భారీ విగ్రహాలు అట్టహాసంగా నిమజ్జనం నిర్వహించే రీతులు 1980 దశకంలోనే వచ్చాయి. అంతకు ముందు ఏ ప్రతిమ అయినా ఐదు అడుగులకు మించేది కాదు. ఇప్పుడు 11,21,51 అడుగుల ప్రతిమలను కూడా తయారు చేయిస్తున్నారు. ఎప్పుడైతే భారీ విగ్రహాల పద్ధతి ప్రవేశించిందో అప్పుడే మట్టితో రూపొందించే పద్ధతి వెనుకపడింది. కొందరు మట్టి విగ్రహం పేరుతో లోపల గడ్డి, ఆకులు పెట్టి పైన మట్టి మేగుతున్నారు. ఇది అపచారం కాదా! పెద్ద విగ్రహాల కోసం ఇనుపతీగలు, వెదురు ఉపయోగించవలసి ఉంటుంది. విగ్రహాలలో ఇలాంటి పదార్థాలు వాడడం సరికాదు. నిమజ్జనం తరువాత ఇనుపతీగల కోసం విగ్రహాల మీదకు ఎక్కి వాటిని పగలగొట్టడం వంటి పనులు మన కళ్లతో చూడవలసి రావడం బాధాకరమే.

మట్టితో చేసుకున్నా, తరువాత నిమజ్జనం చేసినా చవితి వినాయకుడి ప్రతిమకు కూడా ఒక శాస్త్రం ఉంది. ప్రముఖుల ఆకృతినో, మానవ ఆకృతినో వినాయకునిలో ప్రతిబింబింప చేయడం సరైన భక్తిమార్గం అనిపించుకోలేదు. పురాణాల వివరణ మేరకే, వర్ణనలను అనుసరించే వినాయకుడిని రూపొందించుకోవాలి. ఆధునికత పేరుతో కొన్నిచోట్ల వికారాలకు కూడా పోతున్నారు. దీనిని నివారించాలి. 1950లో మహారాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ఆదేశాలు కూడా ఇవ్వవలసి వచ్చింది. వినాయకుడి మంటపం కాని, అందులో ఆయన ప్రతిమ కాని మన వినోదం కోసం కాదు. జనాన్ని విస్మయపరచడానికి కూడా కాదు. ఆధ్యాత్మిక విజ్ఞానం చెబుతున్న దాని ప్రకారం ప్రతి దేవతా విగ్రహానికి ఒక్కొక్క సూత్రం ఉంది. ఆ సూత్రం మేరకు దేవీదేవతల విగ్రహాలు రూపొందిస్తేనే మనం కోరుకుంటున్న ఆధ్యాత్మికతకు అర్థం ఉంటుంది.

**ఏకదంతముపాస్మహే**

గణపతి అంటే మనిషి శరీరం. ఏనుగు తల. గజాసురుని కథలో ఈ వివరం ఉంటుంది. గణేశుని ప్రతిమకు ఒకే దంతం ఉంటుంది. ప్రతిమను ఇలా రూపొందించడమే శాస్త్రీయమని అంటున్నారు పెద్దలు. అలాగే నాలుగు చేతులు ఉండాలి. చతుర్భుజుడన్నమాట. ఆ దంతం ఒక చేతిలో ఉంటుంది. మరొక చేయి వరముద్రలో ఉండాలి. అంటే ఆశీస్సులు అందించే చేయి. మిగిలిన రెండు చేతులలో గొడ్డలి, బంధం ఉంటాయి.

**ఆసీనుడైన గణపతి**

పూజ కోసం సిద్ధం చేసుకున్న గణేశుని ప్రతిమ ఆసీనుడైన భంగిమలో ఉండడమే సంప్రదాయం. ఇందుకు పెద్దలు చక్కని కారణం చెప్పారు. మనం విఘ్ననాయకుడిని మన ఇంటికి ఆహ్వానించి, ఆవాహన చేసుకున్నాం. ఒక అతిథిని, అందునా విఘ్ననాయకుడిని అతిథిగా ఆహ్వానిస్తే ఆయనను నిలబెట్టి ఉంచగలమా? కాబట్టి గణేశ ప్రతిమ ఆశీసునుడై ఉండే భంగిమలో ఉండడం ఉత్తమం. వివిధ ప్రాంతాలలో విస్తుగొలిపే విగ్రహాలు కూడా ఉంటాయని చదువుతాం. హిమాలయాలలో కొన్నిచోట్ల శిరస్సులేని వినాయకుని విగ్రహాలు



వినాయక చవితి శుభాకాంక్షలు

ఉంటాయట. అంటే పార్వతి అమ్మవారు చేసిన నలుగుపిండి బొమ్మకు శివుడు తల తొలగించిన దృశ్యం గుర్తుకు వస్తుంది. ఎక్కువగా పద్మాసనస్థితిలో గణపతి విగ్రహాలు ఉంటాయి. అరుదుగా తాండవ గణపతి బొమ్మలు కనిపిస్తాయి. అయితే చాలా కొద్ది మాత్రమే నిలబడి ఉన్న వినాయకుని ప్రతిమలు చూస్తాం. వీటి సంఖ్యను కూడా తగ్గించడానికి మార్పు తీసుకురావాలి. ఇంట్లో పూజకోసం చేసిన విగ్రహం విషయంలో కాకున్నా, సామాజికోత్సవాలలో పెట్టే భారీ విగ్రహాలను తయారు చేయడానికి కళాకారులు కొన్ని నియమాలను పాటించాలని విగ్రహశాస్త్రం చెబుతుంది. క్రమబద్ధమైన ఆహారపు అలవాట్లు అందులో ముఖ్యం. చెప్పులు ధరించరాదు. తాను బయటకు పంపుతున్న ఒక విగ్రహానికి వేలాది మంది పూజలు చేస్తారన్న స్పృహ కళాకారుడికి ఉండాలి. వృత్తే అయినా, దానినొక పవిత్ర కార్యంగా అతడు భావించవలసి ఉంటుంది. సాధారణంగా మట్టి రంగులోనే, అంటే ఏనుగు చర్మం రంగులోనే మనం వినాయకుడిని చూస్తాం. కానీ హరిద్రగణపతి, ఊర్ధ్వగణపతి పసుపు రంగులో ఉంటారు. పింగళ గణపతి పచ్చరంగులోను, లక్ష్మీగణపతి శ్వేతవర్ణం లోను దర్శనమిస్తారు.

వినాయక ప్రతిమలలో అందిరినీ ఆకర్షించేది తొండం. ఆ తొండం కుడివైపు చూస్తే ఒక పేరుతోను, ఎడమవైపు చూసే తొండం ఉంటే వేరొక పేరుతోను





వినాయకుడిని పిలుస్తారు. తొండం కుడివైపు వంపు తిరిగితే దక్షిణముఖమూర్తి లేదా దక్షిణాభిముఖిమూర్తి అంటారు. దక్షిణ అంటే కుడివైపునకు చూపిస్తుంది. దక్షిణ దిశ యమలోకాన్ని సూచిస్తుంది. కుడి దిక్కు సూర్యనాడిని కూడా చూపుతుంది. అందుకే కుడిదిశకు తొండం తిరిగి ఉన్న వినాయకుడిని జాగృత్ అని కూడా అంటారు. అటు యముడు, ఇటు సూర్యుడిని కూడా ఇది సూచిస్తుంది. తొండం ఎడమవైపునకు తిరిగి ఉంటే వామముఖి శ్రీగణపతి అంటారు. అంటే చంద్రనాడిని చూపుతుంది. అంటే ప్రశాంతత. ప్రధానంగా తొండం ఎడమవైపు తిరిగి ఉంటే ప్రతిమలనే పూజలో ఉంచుతారు.

ఇంట్లో వినాయక ప్రతిమను చేసేటప్పుడు ఇవన్నీ దృష్టిలో ఉంచుకునే ప్రయత్నం చేద్దాం. లేదంటే, చక్కని ప్రతిమను తెచ్చుకుందామనుకుంటే మీ గ్రామంలో లేదా మీకు దగ్గరలో ఉండే ఒక కుంభాకారుని ఇంటికి వెళ్లి ఆయన దగ్గర నుంచి ఒక మట్టి బొమ్మను తెచ్చుకోండి. పూజకు వాడే పసుపు, కుంకమ, పత్రి అన్నీ దేశీయమైనవే, అంటే సేంద్రియ ఉత్పత్తులు అయి ఉండేలా జాగ్రత్త పడదాం. పల్లె ప్రాంతాలలో నివసించేవారు రైతుల దగ్గర కొనుగోలు చేసి పట్టణాలలో, నగరాలలో ఉన్న బంధువులకి, ఇతర కుటుంబ సభ్యులకి పంపే ప్రయత్నం చేయడం ఇంకా ఉత్తమం. మన మట్టితో వినాయకుడిని చేసుకుందాం. మన ప్రతి పండుగ మనవైన ఉత్పత్తుల తోనే జరుపుకుందాం. విదేశీ దిగుమతులను పరిహరిద్దాం. ప్లాస్టిక్, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి పదార్థాలను దేవుళ్లకు, పూజలకు దూరంగా ఉంచుదాం. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మలు, వాటికి పూసే రంగులు ఆకర్షణీయంగానే ఉంటాయి. అందులో కళాత్మకత ఉంది. కానీ అది పర్యావరణకు చేటు.

నిజానికి మట్టి వినాయకుళ్ల ఆరాధన చాలాచోట్ల



మొదలయిందనే అనాలి. పలువురు నాయకులు, సంస్థలు కూడా మట్టి ప్రతిమలను ప్రజలకు అందించే పనిని ఏటా చేపడుతున్నారు. కర్ణాటక ఈ విషయంలో ఆదర్శంగా నిలిచిందని కొన్ని వార్తలను బట్టి అర్థమవుతుంది. అక్కడ కళాకారులు కృత్రిమ రంగులు వేయని మట్టి వినాయక ప్రతిమలనే చేయడం ప్రారంభించారు. కొన్ని ప్రభుత్వేతర సంస్థలు మట్టి విగ్రహాల వినియోగంపై కార్యశాలలను కూడా నిర్వహిస్తున్నాయి. ఎంఐఎస్ ఇంటర్నేషన్ స్కూల్ 2022లో పర్యావరణహిత వినాయకుల తయారీకి పోటీయే నిర్వహించింది. మట్టి, ఫైబర్, కాగితం తదితర పర్యావరణ హిత పదార్థాలతో విద్యార్థుల చేత ప్రతిమలు చేయించారు. పౌర సమాజమే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ప్రతిమలను బహిష్కరించింది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ చేసే చేటును దృష్టిలో ఉంచుకుని ఆ పదార్థంతో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్ఠించడం బెంగళూరు నగర పాలక సంస్థ నిషేధించింది కూడా. మంచి ఆచారం ఇలా పెడతోవకు వెళ్లినప్పుడు కఠినచర్యలు తప్పవు. తమకు మట్టి ప్రతిమలు చేస్తే కలిగే తృప్తి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మలు చేస్తే కలగదని కొందరు వయసులో పెద్దవారైన కళాకారులు స్పష్టంగా చెబుతున్నారు.

అసలు ప్లాస్టిక్ వాడకుండా వినాయక చవితితో పాటు ప్రతి హిందూ పండుగ చేసుకుందాం. గణేశ్ నిమజ్జనం పేరుతో కొన్ని అవాంఛనీయ పోకడలు ప్రవేశించిన వాస్తవాన్ని సహృదయతతో అర్థం చేసుకుని వాటిని నిలిపివేద్దాం. మనకు ధర్మ రక్షణ ఎంత ముఖ్యమో, ఆచార సంప్రదాయాలను ఆచరించడం ఎంత ప్రధానమో పర్యావరణను రక్షించుకోవడం అంతే ముఖ్యం. ఈ మాట ఎందుకు చెప్పవలసిన వస్తున్నది? మహారాష్ట్ర గణేశ్ ఉత్సవాలకు ప్రసిద్ధి. భారతీయ సమాజాన్ని చైతన్య పరిచినవిగా, హిందువులలో ఐక్యత తెచ్చినవిగా వీటికి చరిత్ర ఉంది. అయినా పర్యావరణ విషయం వచ్చేసరికి కొన్ని నిబంధనలను మనం గౌరవించాలి. ఏటా ఆ ఒక్క రాష్ట్రంలోనే 150 మిలియన్ గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేస్తారని అంచనా. నదులలో, సముద్రంలో, సరస్సులలో వాటిని నిమజ్జనం చేస్తారు. వాటిలో ఎక్కువ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసినవే. ఇవి నెలల తరబడి ఉండిపోతాయి. అవన్నీ రంగులు వేసినవే. ఆ రంగుల నిండా రసాయనాలు. లెడ్, నికిల్, కాడిమియమ్, మెర్క్యురి వంటి లోహాలు కూడా కలుస్తాయి. మట్టి వినాయకుడి ప్రాధాన్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలలో ప్రజలలో చైతన్యం తేవడానికి ఆగస్ట్ 22న తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో లక్ష మట్టి ప్రతిమలను, 32 జిల్లాలలో 64,000 ప్రతిమలను తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పంచిపెడుతుందని ఆమె ఈ సందర్భంగా చెప్పారు. హిందూధర్మం లోకకల్యాణాన్ని కాంక్షిస్తుంది. ప్రతి జీవి ఉనికిని గుర్తిస్తుంది. అలాంటిది మన సంప్రదాయంలో భాగంగా చేసుకునే ఏ పండుగ అయినా లోకకల్యాణం అనే పంథాను అతిక్రమించ కూడదు. పర్యావరణానికి కాస్త కూడా హాని చేయకూడదు. ఆ దృష్టితోనే పండుగలు జరుపుకుందాం. అది విఘ్నాధిపతి వ్రతంతో ఆరంభిద్దాం కాబట్టి సహజ రంగులు వేసిన మట్టి వినాయకుడిని ఇంటికి తెచ్చుకుందాం. సాధ్యమైనంత చిన్న ప్రతిమను ప్రతిష్ఠించుకుందాం. పండుగ పేరుతో పర్యావరణ కాలుష్యమే కాకుండా, శబ్ద కాలుష్యాన్ని కూడా నివారిద్దాం. ★


# సత్య ప్రమాణాల వేలుపు కాణిపాకాధినాథుడు



వినాయక చవితి శుభాకాంక్షలు

**గణపతి సమస్త విశ్వానికి, సకల గణాలకు, గుణాలకు అధిపతి. స్వయంభువు శ్రీ వరసిద్ధి వినాయకస్వామిగా ఆయన కొలువుదీరిన కాణిపాకం సత్యప్రమాణాలకు నెలవుగా, అసత్యవాదులకు సింహ స్వప్నంగా విరాజిల్లుతోంది. సర్వమత ఆరాధ్యుడిగా ఆయన పూజలందుకుంటున్నారు. అన్ని మతస్థులవారు, ముఖ్యంగా ముస్లింలు పెద్ద సంఖ్యలో స్వామిని దర్శించుకొని మొక్కులు సమర్పించుకుంటారు.**





చిత్తూరు జిల్లాలో బాహుదా నది ఉత్తర తీరం లోని కాణిపాకం వరసిద్ధి వినాయకుడు 'సత్య'మూర్తి'గా ప్రసిద్ధుడు. అపవాదులు, నిందలు ఎదుర్కొనేవారు తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకునేందుకు బావిలో ఉద్భవించిన స్వామి సమక్షంలో ప్రమాణం చేయడం నమ్మకంగా వస్తోంది. అసత్య ప్రమాణం చేసేవారికి గణనాథుడే గుణపాఠం చెబుతాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. తప్పులు చేసిన వారిని (చేసినట్లుగా అనుమానితులను) ఇక్కడి కోనేటిలో స్నానం చేయించి, ఆలయంలో ప్రమాణం చేయిస్తే తప్పును ఒప్పుకుంటారట. ఒకవేళ అందుకు భిన్నంగా జరిగితే, గణపయ్యే శిక్షిస్తాడనే నమ్మకం బలపడింది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొనే ప్రజా ప్రతినిధులు కూడా 'కాణిపాకం ప్రమాణం'పై చట్టసభల్లో సవాల్ చేసుకోవడమూ వింటూంటాం. కాగా బ్రిటిష్ హయాంలోని న్యాయస్థానాలు ఇక్కడ చేసిన ప్రమాణాలను పరిగణనలోకి తీసుకునేవట. దుర్వ్యసనాలకు బానిసలైన వారు ఆయన వద్ద ఒట్టు పెట్టుకుంటే వాటికి దూరం అవుతారని భక్తుల నమ్మకం.

స్థలపురాణం ప్రకారం, విహారపురి అనే గ్రామంలో ధర్మాచరణ పరాయణులు, దివ్యాంగులైన (అంధ, బధిర, మూగ) ముగ్గురు సోదరులు తమ చిన్నపాటి పొలంలో సేద్యం చేసుకునేవారు. అక్కడి బావిలో నీరు ఎండిపోవడంతో పూడికి తీతకు ప్రయత్నిస్తుండగా, గడ్డపారకు నల్లరాతి విగ్రహం (బాల'గణనాథుడు) తగిలింది. అంతేకాదు దాని నుంచి స్రవించిన రక్తంతో కూడిన నీరు తాకి వారు అంగవైకల్యం నుంచి విముక్తులయ్యారు. విషయం తెలిసిన గ్రామస్థులు అక్కడికి చేరి బావిని మరింత లోతు తవ్వేందుకు ప్రయత్నిస్తుండగా వారి ప్రమేయం లేకుండానే స్వామి నీటి పైకితేలారు. ఆ సందర్భంలో భక్తులు అభిషేకానికి వినియోగించిన కొబ్బరి నీరు ఎకరం పావు దూరం చిన్న కాలువలా ప్రవహించింది.

'కాణి' అంటే ఎకరంబావు మడి భూమి లేదా మాగాణి అని, 'పారకం' అంటే చేనులోకి నీరు పారడం అని అర్థం.

'కాణిపరకం' అనే తమిళ పదం కాలక్రమంలో 'కాణిపాకం'గా వ్యవహారంలోకి వచ్చింది. వినాయకుడు ఆవిర్భావం నుంచి ఆ బావి నీటితో అలరారడం ప్రత్యేకత. ఈ నీటిని పరమపవిత్రంగా భావించి భక్తులకు తీర్థంగా ఇస్తారు. అక్కడ సర్వకాలాల్లో నీరు పుష్కలంగా ఉంటూ, పచ్చటి పంటలతో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. సాధారణ శకం 11వ శతాబ్దంలో చోళుల మొదటి చక్రవర్తి కుళుత్తుంగ చోళుడు నిర్మించిన ఈ ఆలయాన్ని విజయనగరం చక్రవర్తులు (13 శతాబ్దం) అభివృద్ధి చేశారు. ఇక్కడ వినాయక నవరాత్రులను వైభవంగా నిర్వహిస్తారు. శైవ-వైష్ణవ క్షేత్రంగా భాసిల్లే కాణిపాకంలో వరసిద్ధి వినాయకస్వామి ఆలయంతోపాటు శ్రీ మణికంఠేశ్వర, శ్రీ వరదరాజ స్వామి, శ్రీ వీరాంజనేయ స్వామివారి ఆలయాలున్నాయి. ప్రధానమైన గణనాథుని ఆలయం నుంచి అనుబంధ ఆలయాల వరకు విశిష్ట పురాణ ప్రాధాన్యం ఉంది. స్వామివారి విగ్రహ పరిమాణం నానాటికి పెరుగుతూ వస్తోంది. సుమారు ఏడున్నర దశాబ్దాల క్రితం, పాతికేళ్ల క్రితం భక్తులు చేయించిన వెండి కవచాలు నేడు స్వామి వారికి చాలకపోవడాన్ని బట్టి స్వామి వారి పరిమాణం పెరుగు తోందనడానికి ఉదాహరణ.

వరసిద్ధి వినాయకస్వామి గుడికి వాయవ్యంగా మణికంఠేశ్వరస్వామి ఆలయం ప్రధాన ఆలయానికి అనుబంధ నిలయం. బ్రహ్మహత్యా పాతక నివృత్తి కోసం కుళొత్తుంగ మహారాజు దీనిని నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. అద్భుత శిల్పకళ ఉట్టి పడే ఈ ఆలయ ప్రాంగణంలో మహాగణపతి, దక్షిణామూర్తి, సూర్యుడు, షణ్ముఖుడు, దుర్గాదేవి, మరగదాంబిక ఉపాలయాలు దర్శనమిస్తాయి.

జనమేజయ మహారాజు చేపట్టిన సర్పయాగ దోష పరిహార కోసం శ్రీ మహావిష్ణువు ఆజ్ఞ మేరకు ఇక్కడ వరదరాజస్వామి ఆలయం నిర్మితమైనట్టు చెబుతారు. ఇక్కడ సర్పదోష నివారణ పూజలు చేస్తారు.

'కలౌచండీ వినాయకః' అని నానుడి. ఈ యుగంలో చండి(దుర్గా), గణపతి పిలిస్తే పలికే దైవాలని, చిత్తశుద్ధితో వేడిన వారికి సకల సంపదలు సిద్ధిస్తాయని విశ్వాసం.

– స్వామి



భారతదేశ ఉత్తరాంచలాననున్న పర్వతరాజు హిమవంతుని ముద్దుల మనుమనికి దక్షిణాదివారు తొలి పూజలు చేయటం దేశంలోని భిన్నత్వంలోని ఏకత్వానికి ప్రతీక. హైందవ జనులలోని దైవీభావనలోని అఖండత్వానికీ, హైందవ సంస్కృతిలోని అవిభాజ్యతకూ ఈ దైవం ప్రతీక. విఘ్న నాయకునిగా, వినాయకునిగా పిలుచుకునే ఈ గజనునుడైన గణపతిని గూర్చిన ఎన్నెన్నో కథలూ, గాథలూ, ఆయా కథాగాథలకు అనేకానేక ఆధారభూతాలైన ఇతివృత్తాలు – భారతదేశంలో ప్రసిద్ధిలో ఉన్నాయి. గణపతి అసాధారణమైన రూపం అనేక రకాల భావనలకూ, వివరణలకూ ప్రేరకం అవటమేగాక, అచంచలమైన భక్తి, విశ్వాస, సమర్పణాభావాలకు కేంద్రమైంది.

# తొలి పూజలు అందుకునే ఆది దైవం

ఎం. శ్రీధరమూర్తి




ఋగ్వేద రచయితయైన కవులలోకెల్ల మహాకవిగా పేర్కొనదగిన గణపతి, గజముఖంతో, లంబోదరంతో విలసిల్లే విఘ్నేశ్వరునిగా ప్రశస్తినందిన గణపతి– ఒకరా వేర్వేరా అన్నది ఒక శాశ్వత వివాదంగానే ఉండిపోయింది. ఆ దైవం తొలుదొల్త ద్రావిడుల 'బాలదైవం'గా ఉద్భవించి, ఆర్యపథాలలో సైతం విశేష గౌరవ పూజనీయ స్థానాన్నక్రమించాడని చెప్పే 'కథ' చరిత్రకు అందని అంకం. అలాంటి కథలు అసంఖ్యాకం. పురాణాలు ఈ దైవాన్ని గూర్చి ఎంతగానో స్తుతిస్తాయి. రెండు పురాణాలకు ఆయనే అధినాయకుడు. కడకు అష్ట ఆగమాలు, బ్రాహ్మణాలు, సూత్రాలూ, ధర్మశాస్త్రాలూ సర్వం ఆయనను ప్రస్తుతిస్తాయి. అసంఖ్యాక భారతీయ, విదేశీ పండితులు ఈ దైవతాన్ని అనే దృక్కోణాల నుండి విశ్లేషించి చూశారు. కాని ఆ మహాదేవుడు ఇంకా 'ఇంకని జల' వలె ఆసక్తిదాయకములైన ఎన్నెన్నో రహస్యాలను తనలోనే దాచుకొన్నాడు. నిరంతరం వెల్లడిస్తూనే ఉంటాడు.



గణపతిని గురించి అత్యంత ప్రసిద్ధమైన గాథలలో ఇది ఒకటి; 'జగన్మాత' పార్వతి – పరివార సందోహాలకు కొదువలేని తల్లి. ఆమె ఒకనాడు అభ్యంగన స్నానమాడగోరి – స్నానమందిరపు వాకిట నెవరైన కాపు ఉంచాలని అనుకున్నది. ఆమె తన అభ్యంగ స్నాన సమయాన తన శరీరం నుండి వచ్చిన 'నలుగు'తో ఒక రూపాన్ని చేసింది. ఆ రూపానికి ప్రాణం పోసి వాకిట కాపు ఉంచింది. ఈ కాపున్న వాడు తన విధిని అక్షరశః నిర్వర్తించటంలో – పరమ శివుడే వచ్చినా అడ్డగించాడు. లోనికి పోనివ్వనన్నాడు. పరమేశ్వరుడు ఆగ్రహోదగ్రుడై ఆతని కుత్తుక నుత్తరించాడు. పాపమా 'నలుగు' రూపి శిరం నేలవాలి దొర్లసాగింది. దొర్లి తునాతునకలై పోయింది. ఆసంకల్పితంగానే అయినా తన కుమారుని సంహరించటంతో పరమేశ్వరుడు ఆతనిని పునరుజ్జీవితున్ని చేయవలసి వచ్చింది. కుమారుని శిరస్సుకోసం లోకమంతా గాలించాడు పరమశివుడు. ఎక్కడా సరైన శిరస్సు లభించలేదు. ఒక గజముఖం దొరికితే దానితోనే తృప్తిచెంది, తెచ్చి ఆ కుమారుని మొండేనికి ఆ శిరస్సునంటించి, ప్రాణం పోశాడు. ఆ విధంగా మహాదేవుడైన గజాననుడుద్భవించాడు.

ఒక 'ఆగమం' ప్రకారం – శివపార్వతులిర్వురూ దృష్టి క్రియాశక్తి విషయమై పోటీలు పడి దాంపత్య బాంధవ్యాన్ని కల్పిస్తూ ఒక ఏనుగుల జంటను హిమవత్పర్వత సానువులలో సృష్టించగా–ఆ గజ దంపతులకు జన్మించినవాడీ గజాననుడని ఒక కథ.



గజాననుడు క్రీ.శ.6–8 శతాబ్దాల మధ్యలో ఒక ప్రత్యేక వర్గం వారికి ప్రధాన దైవంగా ఉన్నందు వలన, ఏ సాహితీ, శిలా శాసనాది పత్రాలలోనూ ఆయన గురించి ప్రసక్తి చేయని కారణాన – ఆయన దక్షిణాపథాన ఉన్న ఆనాటి ఆదిమ జాతులు మాత్రమే పూజించిన ఒక విఘ్నకల్పకుడు, క్రూరుడైన భూతజాతివాడని – బ్రిటిషు చరిత్రకారులు వాదిస్తారు. వారింకా అంటారు – ద్రావిడులపై దండయాత్ర చేసిన ఆర్యులు ఆయనకొక ప్రత్యేక స్థానమిచ్చి, తాము వశం చేసుకొన్న ద్రవిడ జాతులవారిని సంతుష్టులను చేయటానికీ, అనునయించటానికీ – గజానుని పూజించి ఆరాధించారు అని.

మన భారతీయ పండితుల భావన ప్రకారం వినాయకుడు – కాలగతిన రూప, నామాలలో మార్పు చెందుతూ వచ్చిన హైందవుల మూల దైవతాలలో ఒకడు. వీరి అభిప్రాయం ప్రకారం ఋగ్వేదకాలంలో దేవతలకు తన సర్వజ్ఞత వలన ఆచార్యత్వం వహించిన ఆ దైవమే పురాణాల కాలానికి గజముఖుడిగా, వినాయకునిగా రూపాంతరం చెందాడని.

**గణపతి రూపు, ప్రాశస్త్యం**

గణపతి రూపాన్ని గురించి అనేక సిద్ధాంతాలూ, ప్రతి సిద్ధాంతాలన్నిటి మాటున కొన్ని మౌలిక భావనలు నిగూఢమై ఉన్నాయని పరిశోధక పండితులు విశ్వసిస్తున్నారు. పార్వతి పృథ్వీ మాతకు ప్రతీకం. ఈ పుడమి 'నలుగు' మట్టి నుండే ఉద్భవి స్తుంది. అన్నదాత వ్యవసాయదారుడైన శివుడు ఈ పైరుల శీర్షాలకున్న 'ధాన్యపు కంకు'లను కోసి ఈ 'మట్టిబిడ్డ'ను ప్రోగు చేస్తాడు. ఈ ధాన్యపురాసులే – గణపతి ప్రతిబింబితాలని కొందరి అభిప్రాయం.

ఈ విధమైన వివరణలకి మరింత బలం చేకూర్చే అంశం–గణపతి ఆహారధాన్యాల అధిష్ఠాన దైవం కావటం. ఆయన ప్రసిద్ధమైన, సుపరిచితమైన 'రూపం' ఈ భావననే సమర్థిస్తుంది. ఆయన



'లంబోదరం' ధాన్యాగారం. ఆయన గజముఖం – ఈ ధాన్యాగారంపై బోర్లించిన కొలతపాత్ర. వంపు తిరిగిన ఆయన తుండం– అరిగిపోయిన నాగేటి కఱ్ఱునకు ప్రతీకం అని కొందరి వివరణ.

మరికొందరు – జీవితానికి ఆధార భూతములైన పంచభూతములు – భూమి, నీరు, వాయువు, అగ్ని (శక్తి) ఆకాశం – వీటిని గణపతి ప్రతిబింబిస్తాడని అంటారు. ఈ పంచభూతములూ – జీవనానికి ఆధారం కనుక– ఇంకా దైవ స్వరూపాలను సుందర శిల్పాదులలో సృజించి, విగ్రహాదులను ఏర్పరచు కోలేని తొలిదశలలో– మానవులచేత దైవ ప్రతీకలుగా పూజలు అందుకుంటూ ఉండేవి. ఈనాడు కూడా ఆ విధమైన 'ప్రతీకా భావన'తో చేస్తున్న పద్ధతులు మనకు 'చక్ర', 'కలశ', 'లింగ' రూప పూజా రీతులతో ద్యోతకమౌతాయి.

ఆ విధంగా పండితుల పరిశోధకుల విషయజ్ఞత లకు ఒక సవాల్ నిచ్చి నిలిచిన వినాయకుడు – ప్రకృతి ప్రతీకమైన పార్వతికి పుత్రుడు. స్రష్టకు ప్రతీకమైన పరమేశ్వరుడు ప్రాణం పోసినవాడు. ఈ తీరున వినాయకుడు – సృజనశక్తి ప్రకృతుల దైవీ సంఘటన పరమ ఫలితమైన జ్ఞానాన్ని ప్రతిబింబి స్తాడు. గణేశుని ఉపనిషత్తులకు అధిష్టాన దైవం 'సోము'నిగా సైతం పరిగణిస్తారు.

ఇలా– ఆహార ధాన్యాధిష్ఠాన దైవతం నుండి – పరమ చరమ సర్వ శక్త్యాత్మునివరకూ అనేక విధాల, అనేక స్వరూపాలలో సంభావించే, ఆరాధించే ఈ గణాధిపతి వర్ణ వర్గాది విచక్షణలు లేక హైందవు లందరి చేతా పూజలు అందుకుంటున్నాడు. దేశకాలాలను బట్టి మార్పులు పొందుతూ వస్తున్న ఈ దేవుని స్వరూప, లక్షణాల అగణ్యాలు, అసంఖ్యా కాలు. నేటివరకూ జరిగిన అనేక పరిశోధనల ఫలితంగా వినాయకుడు 53 చతుర్భుజ ప్రతిమలు, 14 షడ్భుజ విగ్రహాలు, 6 అష్టభుజ విగ్రహాలు, 14 దశభుజ, 4 ద్వాదశ భుజ ప్రతిమల రూపంలో ఉన్నట్లు కనుగొన్నారు. ఆయన గురించిన వర్ణనలు 21 నుండి 108 వరకూ ఉన్నాయి. హింసాత్మక ఆరాధనా విధానం వలన గాని తృప్తిచెందని 'శాక్తగణపతీ' ఉన్నాడు. బాలబాలికలకు ఆనంద దాయకుడూ, అభిమాన పాత్రుడూ అయిన 'బాలగణపతీ' ఉన్నాడు.

**పూజా విధానంలో అనేకత్వం**

ఈ దేవుని స్వరూప లక్షణాలలోనే కాదు, ఈ దేవుని అర్చించే విధానంలో సైతం అనేక మార్గాలు ఆచరణలో ఉన్నాయి. ఆయన ఒకప్పుడు కుప్పపోసిన శంఖాకారపు 'గోమయ' రాశిపై గడ్డికట్ట కిరీటంగా పెట్టిన రూపంలో 'పిళ్ళైరాయు'నిగా ఆరాధించారు. ఆయన 'చక్ర' 'కలక' రూపాలలో పూజలు అందు కోవడం కూడా కద్దు. త్రిశూల, అష్టశూల చక్రాలు సైతం ఆయన ప్రతీకాలుగానే ఆరాధిస్తారు. ఏ కార్యారంభానగాని విఘ్నములను తొలగింపవలసి నదిగా ప్రార్థిస్తూ వినాయకుని కొలిచేటప్పుడు 'కలక' రూపంతోనే కొలుస్తారు.

గణేశపూజ ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చవితినాడు జరుపుతాం. ఆనాడు అందరూ ఆరాధించేది సర్వసాధారణంగా వినాయకుని మట్టి ప్రతిమ. నదీ తీరాలలో, సముద్ర సమీపాలలోనూ నివసించేవారంతా ఆనాడు తైలమంటుకొని అభ్యంగన స్నానంచేసి, స్నానానంతరం – నదీ తీరపు మృత్తికతోనో, సముద్రతీరపు సైకతముతోనో విఘ్నేశ్వర విగ్రహాన్ని తయారుచేసి, దానికి పూజ



లాచరిస్తారు. పూజానంతరం ఆ విగ్రహాన్ని ఆ నీటిలో కలిపివేస్తారు. కొందరు 'రజిత గణపతి' విగ్రహాన్ని కొలిచి ఆ రజిత విగ్రహాన్ని ఎవరైనా బ్రాహ్మణునకు దానమివ్వటం కద్దు.

ప్రస్తుతం అందరూ అమలుచేస్తున్న పూజాపద్ధతి : విఘ్నేశ్వరుని మట్టి విగ్రహాన్ని– అలంకారాలు చేసి, మామిడాకు తోరణాదులతో నెలకొల్పిన 'మంటపం'లో ప్రతిష్ఠించడం – ఆ పూజా కార్యక్రమార్థం అందరు బంధు జనులనూ ఆహ్వానించి, వారి సమక్షంలో విఘ్నదేవుని పూజించటం, నాటి పండుగ వేడుక 'విందు వినోదాలతో' పతాక స్థాయికి చేరుకొంటుంది.

ఈ ధార్మిక కార్యాచరణానికి ఒక జాతీయ సర్వస్థాయిని కల్పించినవాడు స్వర్గీయ లోకమాన్య తిలక్. ఈ పండుగ కార్యక్రమం సాధారణంగా వారం, పదిరోజుల వరకూ విస్తరిస్తుంది సామూహికంగా. ఇన్ని రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో – దైవ విగ్రహాన్ని ప్రజలందరూ పాల్గొనటానికీ, వినాయకుని దర్శించటానికీ ఈ సందర్భంగా ఏర్పరచే హరికథలూ ప్రసంగాలూ సంగీత కార్యక్రమాదులను చూడటానికి వీలైన కేంద్ర ప్రదేశంలో నెలకొల్పుతారు. ఈలాంటి ప్రజా బాహుళ్య మంతటినీ పాల్గొనేందుకు వీలు కల్పించే–సామూహిక కార్యక్రమాలు–మన సమాజం వంటి అధికంగా అనేకత్వం నెలకొని ఉన్న సమాజాల లోని సామాజికులను ఏకీకృతం చేయటానికి అత్యంత ఉపయుక్తాలుగా ఉంటాయి.

**విదేశాలలో గణపతి**

ప్రజా సామాన్యంలో ప్రసిద్ధికి తోడు గణపతి కళాకారులకూ, చిత్రకారు లకూ, శిల్పులకు ఒక అభిమాన విషయమై నాడు. మరీ ముఖ్యంగా శిల్పులు ఈ మహాదేవునికి స్పష్టమైన రూపాన్ని సంతరించటంలో తమ సర్వ కళా శక్తులనూ ప్రదర్శించారు.

పలంపురి వద్దనున్న 'బాల గణపతి' కాంస్య విగ్రహం ఒక అద్వితీయ శిల్పకళాఖండం ఈ విగ్రహం. చోళకళా విధానంతో చతుర్భుజుడై గజాననుడైయున్న ఈ 'బాలదైవం' నగ్నంగా నిలిచి ఉంటాడు. చిందరవందరైన జుట్టుతో చేత వెన్నముద్దతో ముద్దు లొలుకు తుంటాడీ 'బాలగణపతి.' అఫ్ఘానిస్థాన్‌లో మలచిన వినాయక విగ్రహం ద్విభుజుడైన ఖర్వాటుడూ మరుగుజ్జైన విఘ్న నాయకుని విగ్రహం. ఆయన లంబోదరాన్ని ఒక సర్పం చుట్టి ఉంటుంది. ఈ శిల్పం మగధ శిల్పానికి చెందిన అత్యుత్తమ చాతుర్యాన్ని స్ఫురిస్తున్నదని నిపుణులు భావిస్తున్నారు. కాబూల్‌లో ప్రతిష్ఠించినట్టు చెప్పే మరొక విగ్రహంలో గుప్తరాజుల నాటి శిల్పకళారీతులు ప్రదర్శితమౌతున్నాయి.



పలంపురి వద్దనున్న 'బాలగణపతి' కాంస్య విగ్రహం ఒక అద్వితీయ శిల్ప కళాఖండం ఈ విగ్రహం. చోళకళా విధానంతో చతుర్భుజుడై గజాననుడైయున్న ఈ 'బాలదైవం' నగ్నంగా నిలిచి ఉంటాడు. చిందరవందరైన జుట్టుతో చేత వెన్నముద్దతో ముద్దులొలుకుతుంటాడీ 'బాలగణపతి.' అఫ్ఘానిస్థాన్‌లో మలచిన వినాయక విగ్రహం ద్విభుజుడైన ఖర్వాటుడూ మరుగుజ్జైన విఘ్ననాయకుని విగ్రహం. ఆయన లంబోదరాన్ని ఒక సర్పం చుట్టి ఉంటుంది. ఈ శిల్పం మగధ శిల్పానికి చెందిన అత్యుత్తమ చాతుర్యాన్ని స్ఫురిస్తున్నదని నిపుణులు భావిస్తున్నారు.

భారతదేశంతోనే – హంపీ విజయనగరంలోని బ్రహ్మాండమైన విఘ్నేశ్వర విగ్రహం, గోకర్ణంలోని కుర్జు విగ్రహం సుప్రసిద్ధాలు. హోయసల శిల్పులు 'నాట్యగణపతి'ని రూపొందించడానికి తమ దివ్యశక్తులనూ, సర్వనైపుణ్యాన్ని ధారపోశారు. ఒకచేత దండం ధరించి, వేరొకచేత అభయప్రదానము చేసే యీకుబ్జ 'నాట్యగణపతి' లంబోదరంతో రూప, లావణ్యాలతో 'నటరాజు'తోనే పోటీపడేట్లు కనిపిస్తాడు. శ్రీశైలంలోని మల్లికార్జున దేవాలయ కుడ్యాలపై ఒకచోట గణపతి 'వేణువు' నూదుతూ నృత్య స్తపదాలతో నిలచిన శిల్పం ఉంది. అసమాన దైవపు సంగీతాభిమానాన్ని సూచించి అనుపమాన శిల్పఖండమది. మధురైలో సర్వాలంకార శోభితుడైన గణేశుడు తనవలెనే సర్వాలంకృతయైన తన అర్ధాంగిని అంక పీఠాన నుంచుకొని ఉంటారు. కర్ణాటకంలోని సంజనగూడులో గణపతి నగ్నంగా మదనాతుర స్థితిలో మరొక ఉన్మత్త స్త్రీని అంకసీమ నిడుకొక కూర్చుని ఉన్న విగ్రహం ఉంది. ఈ రెండు విగ్రహాలూ – తాంత్రిక పూజా విధానానికి చెందినవే.

**ఆత్మజ్ఞతకు ప్రతీకం**

హిందూ ఆరాధనా విధానాలలోని అనేకానేక దైవతాలనూ ప్రతిబింబించే వివిధ ప్రతిమలూ, విగ్రహాదులూ వివిధములై వింత వింతలైన గాథలూ ఇతివృత్తాలూ వివిధ రహస్యాలూ వీటన్నిటినీ మన మేధా ప్రమాణాలలో అవగాహన చేసుకోవడం, కొలబద్దలతో విలువ కట్టడం అసాధ్యమైన కార్యం. కానీ 'అద్భుత'ములైన ఈ ప్రతి ఒక్క సృష్టి వెనుక ఒక అలౌకికమూ లోకాతీతమూ అయిన రహస్యం, మహత్త్వం ఇమిడి ఉంటాయి. ఆత్మ, దైవం అన్నవి ఉన్నా లేకున్నా శాస్త్రీయ మేధ అవగాహనకూ విశ్లేషణాశక్తికీ అందని స్థాయిలో నిరంతరమైన ఒక అన్వేషణాయత్నం అనాదికాలం నుంచి నిత్యం జరుగుతూనే ఉంది. అదే నిరంతరాన్వేషణ గణపతి రూప రహస్యాన్ని కనుగొనడానికి సైతం సాగుతూనే ఉంది.

**– జాగృతి, 15.9.1969**

**వినాయకుడు ఆధ్యాత్మిక, సామాజిక, విజ్ఞానాత్మక, ఆరోగ్యాది అంశాల సమాహారం. ఆయన ప్రకృతి ప్రేమికుడు. ప్రకృతి సంపదతో ఆయనను అర్చిస్తే, సకల కార్యాలు నెరవేరుతాయని ఆస్తికుల/భక్తుల విశ్వాసం. 'స్వామి కార్యం... స్వకార్యం' అనే నానుడికి వినాయక చతుర్థి పండుగను ప్రథమోదాహరణగా చెప్పవచ్చు. ఆయనకు ఇష్టమైన పుష్పపత్రాలతో అర్చిస్తూ, ఆయన మెచ్చిన పదార్థాలను నైవేద్యంగా సమర్పిస్తున్నామన్న భావనతో పాటు వాటి వెనుక ఆరోగ్య రహస్యాలు ఉన్నాయన్నది విస్మరించరానిది. ఆయనకు జరిగే అర్చన నుంచి నైవేద్యం వరకు అన్నీ ప్రకృతి సంబంధిత వస్తువులు, పదార్థాలే. పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య రహస్యాలు దీనికి నేపథ్యంగా భావించవచ్చు.**




వినాయకుడు అంటే ప్రకృతి. భూమిని, ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడుకుంటే అవి, మనలను కాపాడతాయన్నది ఈ పర్వదినం అందించే సందేశం. పతంజలి యోగశాస్త్రపరంగా, పృథ్వీ తత్త్వం గల మూలాధార చక్రానికి గణనాథుడే అధిష్ఠాన దైవం. మట్టి వినాయకుడిని పూజించాలనడంలోని రహస్యమిదేనని ఆధ్యాత్మికవేత్తలు చెబుతారు. మట్టితో చేసిన ప్రతిమను పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని గణేశ పురాణం చెబుతోంది. 'మృత్తిక (మట్టి) సృష్టి, స్థితి, లయాలకు ప్రతీక. వినాయకుని ప్రతిమ తయారీకి అదే శ్రేష్ఠం. వినాయకోత్పత్తి కథనం ప్రకారం, ఆయన పుట్టుకకు ప్రకృతి సిద్ధ పదార్థమే మూలం. జగన్మాత పార్వతి మంగళ స్నానం ఆచరిస్తూ, నలుగుపిండితో తయారు చేసిన బొమ్మకు ప్రాణం పోసింది.

**ఏక వింశంతి అర్చన విశిష్టత**

గణనాథుడు విష్ణు రూపాంతరమని, శివపార్వతుల తనయుడిగా జన్మించడం వల్ల శివ, విష్ణు తత్త్వాల సంగమమని చెబుతారు. విశ్వనిర్వహణ సజావుగా సాగేందుకు త్రిమూర్త్యాది దేవతలు ఆయనను అర్చిస్తారని శివపురాణం, అష్ట దిక్కులకు వ్యాపించిన శిష్ట జన రక్షకుడని ముద్గల పురాణం పేర్కొంటున్నాయి. వినాయకచవితిని పంచాయతన విధానంలో (విష్ణువు, శివుడు, శక్తి, సూర్యుడు, వినాయకుడు... పూజా సంప్రదాయాలను పంచయతన విధానమంటారు) జరుపుకుంటారు. శ్రీమహావిష్ణువు ధరించిన ప్రధాన అవతారాలు పదికాగా, మహేశ్వరుడి రూపాలు పదకొండు. మరో వివరణ ప్రకారం, పంచేద్రియాలు, జ్ఞానేంద్రియాలు పది, ప్రవృత్తి, నివృత్తి కలిపితే 21 అవుతాయి. వెరసి ఇరవై ఒక్క పత్రాలతో (ఏక వింశతి) హరిహర అభేదంతో వినాయకుడిని కొలుస్తారు.

'శరీర మాధ్యం ఖలు ధర్మ సాధనం' అని పెద్దల మాట. శరీర ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే ధర్మసాధన సాధ్యమవుతుంది. ఈ దృష్టితోనే అందుకు ప్రత్యేక చర్యలు అవసరంలేకుండానే మన ఆచార సంప్రదాయాలలో వాటిని ఇమిడ్చి నిర్ధారించారు. మన ప్రతి పండుగ నేపథ్యాన్ని పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. వినాయక చవితి నాడు నిర్వహించే వ్రతంలో ఏకవింశతి పత్రపూజ, సమర్పిస్తున్న నైవేద్యాలలో ఆరోగ్య రహస్యాలు ఉన్నట్లు ఆధ్యాత్మిక, వైద్య గ్రంథాలు సూచిస్తున్నాయి. సూర్యరశ్మి, పగలు తక్కువగా, రాత్రి ఎక్కువగా ఉండే సమయంలో ఈ పండుగ (భాద్రపద శుద్ధ చవితి) వస్తుంది. ఆ కాలంలో సూక్ష్మక్రిములు స్వైర విహారంతో మనిషి ఆరోగ్యం దెబ్బతినే అవకాశాలు ఎక్కువ. ఈ పండుగ పేరుతో రకరకాల ఆకులు సేకరించి గణనాథుని అర్చించేటప్పుడు ఆయా పత్రాల స్పర్శ, వాటి నుంచి వెలువడే సువాసన కొంత మేలు చేస్తుంది. కనుక, వినాయక పూజకు పత్ర సేకరణ మొక్కుబడిలా కాకుండా నిబద్ధతతో కూడి ఉండాలి.

వినాయకుడి 'సర్వాణ్యంగాని పూజయామి' అంటూ ఇరవై ఒక్క (ఏక విశంతి) రకాల ఆకులతో ఒక్కొక్క నామాన్ని స్మరిస్తూ అర్చిస్తారు. మాచీ పత్రం (దవనం), బృహతీపత్రం (నేలమునగ), బిల్వ (మారేడు), దూర్వారయుగ్మం (గరిక), దత్తూర (ఉమ్మెత్త), బదరీ పత్రం(రేగు), అపామార్గ పత్రం (ఉత్తరేణి), కశ్యపాయ పత్రం (తులసీ), చూతపత్రం (మామిడి), కరవీర పత్రం(ఎర్ర గన్నేరు), విష్ణుక్రాంత పత్రం(అవిసె), దాడిమీ పత్రం (దానిమ్మ), దేవదారు పత్రం, మరువక పత్రం, సింధూర (వావిలాకు), జాజి పత్రం, గండకీ/గానకి పత్రం (సీతాఫలం, కామంచి), శమీ పత్రం (జమ్మి), అశ్వత్థ పత్రం (రావి), అర్జున పత్రం(తెల్ల మద్ది), అర్క పత్రం (జిల్లేడు).... అన్నీ ఓషధీ గుణాలు కలిగినవే. వీటి ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని ప్రకృతి వైద్యం చెబుతోంది. మనం పూజ చేసే ఆకుల పరిమళాలతో (సువాసన) శ్వాసకోశ వ్యాధులు నయమవుతాయని, ఈ పత్రాలు ఎన్నో రకాల రుగ్మతలను నివారిస్తాయని ఆయుర్వేదం చెబుతోంది. ఈ పత్రాలతో స్వామిని తొమ్మిది రోజుల పాటు ఉదయం, సాయంత్రం పూజి స్తారు. చవితిముందు రోజు నిర్వహించే గౌరిదేవి (తదియ గౌరి)వ్రతంలో ఉయోగించే పదహారు రకాల ఆకులలో 'అపామార్గ' (ఉత్తరేణి) ముఖ్యమైనది. ఇలా పూజల పేరుతో ఏడాదికి ఒకసారైనా వివిధ ఆకులు తాకే అవకాశం కలుగుతుందనే కాబోలు పూర్వికులు ఇలాంటి



## కాటన్ కానుక

గణనాథుడు కేవలం భారతదేశానికి, హిందూమతానికే పరిమితం కాదు. అన్య మతస్థులకు, వారి విశ్వాసాలకూ ఆరాధ్యుడు. అపరభగీరథుడుగా మన్ననలు అందుకుంటున్న కాటన్‌దొర కూడా వినాయకుడి ఆశీస్సులకు పాత్రుడయ్యాడు. గోదావరిపై ఆనకట్ట నిర్మాణంలో ఆదిలోనే అవాంతరం ఎదురుకావడంతో పాటు తీవ్ర అనారోగ్యం పాలయ్యాడు. రాజమహేంద్రవరం నాళంవారి వీధిలోని సిద్ధి లక్ష్మీ గణపతి ఆలయాన్ని సందర్శించి, మొక్కుకుంటే వృత్తిగత, వ్యక్తిగత సమస్యలు తీరిపోతాయన్న హితులు సలహాతో ఆయన ఆలయాన్ని దర్శించుకున్నాడు. ఆనకట్ట సకాలంలో, సజావుగా పూర్తయితే స్వామి వారికి జేగంట కానుకగా సమర్పిస్తానని సంకల్పం చెప్పుకున్నాడు. అనుకున్నట్లుగానే ఆనకట్ట నిర్మాణం పూర్తి, కృష్ణానది కాలువ పనులు త్వరితగతిన సాగడంతో, కాటన్ దొర లండన్ నుంచి గంటను తెప్పించి వినాయక స్వామికి సమర్పించాడు.

# ప్రియుడికి ప్రణమాంజలి





**వినాయక చవితి శుభాకాంక్షలు**

సంప్రదాయాలను ప్రవేశపెట్టి ఉంటారు.

చిడుము, సర్పి వంటి వ్యాధులకు గరికతోనే మంత్రం వేస్తారు. పత్రిని ఆధ్యాత్మికంగా గణనాథుని పూజకు వినియోగించినా, అవి మానవులకు ఆరోగ్య దాయకం కూడా. ఉదాహరణకు, అరటి భోజనం జీర్ణ ప్రక్రియలో ఒక భాగమని వైద్య నిపుణులు చెబుతారు. అలాగే మృష్టాన్న భోజనం తరువాత తాంబూలం పేరుతో తమలపాకు సేవనం జీర్ణప్రక్రియకు ఉపకరిస్తుంది. ఉబ్బసం, దగ్గులాంటి వాటి నివారణకు తమలపాకు, సంతనాపేక్షపరులు అశ్వత్థ (రావి) చెట్టుకు ప్రదక్షిణ, సౌందర్య పోషణకు కలబంద, మునగ; వాపుల నివారణకు వావిలాకు.; పల్లెల్లో పొంగు,ఆటలమ్మలకు వేపాకుతో వైద్యం చేయడం నేటికీ ఉంది. ఇలా ప్రతి పత్రంలో ఆరోగ్య సూత్రాలు ఇమిడి ఉన్నాయి.

**ఆరోగ్యప్రద నైవేద్యాలు**

దేవుడికి నైవేద్యం పేరిట చేసే పదార్థాలన్నీ మనిషి భుజించేందుకే అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అటు శాస్త్రం, ఇటు ఆరోగ్యం అన్నట్లు గణపతి నవరాత్రుల సందర్భంగా రోజుకొక ధాన్యంతో ప్రసాదాన్ని పంచే ఏర్పాటు చేశారు. రుతువులను బట్టి ఆహారపు అలవాట్లు ఉండాలంటారు. మానవ గణానికి గణపతి ఇచ్చిన సందేశం ఇదే. ఈ వర్షరుతువులో ఆకలితో పాటు జీర్ణశక్తి తక్కువగా ఉంటుంది. కనుక ఆహారంలో ఉప్పు, కారం, తీపి తగ్గించి తీసుకోవాలి. నూనె పదార్థాల కంటే ఆవిరిపై ఉడికించిన ఉండ్రాళ్లు వంటి పదార్థాలు అందుకు ఉదాహరణ. మోదకాలు (ఉండ్రాళ్లు) ఆయనకు ఇష్టమని చెప్పడం వెనుక మనుషుల ఆరోగ్య పరిరక్షణ దృష్టి కూడా ఉంది. ఆవిరిపై ఉడికిన ఉండ్రాళ్లు పోషక విలువలు కలిగి, సులభంగా జీర్ణమై.. బలం, వీర్యపుష్టిని సమకూరుస్తాయి. మేహపిత్తాది దోషాలను నివారిస్తాయని చెబుతారు. గణపతి పాశం, అంకుశంతో పాటు మోదకాన్ని ధరించి ఉంటాడు. పాశంతో భక్తులను ఆకర్షించి తన దైవప్రేమతో బంధిస్తాడని, అంకుశంతో భక్తులలోని అజ్ఞానం, దుశ్చింతలు, దుర్గుణాలను పోగొడతాడని,కోరినవన్నీ అనుగ్రహి స్తాననడం మోదకానికి గుర్తు అని, ఇక నాలుగవ చేతిలోని అభయ ముద్ర సర్వభయాలను పారదోలతా ననే భరోసాగా ఆధ్యాత్మికవేత్తలు, ప్రవచనకర్తలు విశ్లేషిస్తారు.

అలాగే, మరో నైవేద్యం బెల్లం, నువ్వులతో తయారు చేసిన చిమ్మిలి. బెల్లం జీర్ణశక్తిని కలిగించి వాత పిత్త రోగాలను నివారించే గుణాలు ఉండగా, నువ్వులు శ్వాసరోగాలను, అధికామ్లం, అజీర్తిని తొలగించి, నేత్ర వ్యాధులను నివారించి, శరీర దారుఢ్యానికి సహకరిస్తుందని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు.

**గణనాథుడి నిమజ్జనం**


గణనాథుడు జలరూపుడు. అందుకే భాద్రపద శుద్ధ చతుర్థి నుంచి నవరాత్రోత్సవాలు నిర్వహించి, ప్రతిమలను జల నిమజ్జనం చేస్తారు. ఆ సందర్భంగా వదిలిన ఓషధ గుణాలు గల పత్రి కారణంగా కొత్తగా చేరిన నీటిలోని సూక్ష్మక్రిములు నశిస్తాయని వైజ్ఞానిక రహస్యం ఇమిడి ఉంది. ఇతర జలవనరులు సంగతి ఎలా ఉన్నా ఆ కాలంలో చెరువులే తాగునీటికి ప్రధాన వనరులుగా ఉండేవి. ఇలాంటి ఓషధి పత్రితో ఆ నీరు శుద్ధి అయ్యే అవకాశం ఉంది. జల నిమజ్జనం సంప్రదాయకంగా వస్తున్నా కొన్ని ప్రాంతాలలో, ముఖ్యంగా గ్రామాలలో తోటలు, ఉద్యానవనాలలో మొక్కలు, చెట్ల మొదళ్లలో ప్రతిమలను ఉంచుతారు. అవి వర్షాలకు కరిగి, ఎరువుగా మారి మొక్కల ఎదుగుదలకు ఉపకరిస్తాయి.

చిన్నా పెద్ద తేడా లేకుండా ఈ పండగంటే అందరికీ ఆనందమే. 'సరస్వతీ నమస్తుభ్యం....' అని వాణీదేవికి ప్రణమిల్లి అక్షరాభ్యాసం చేసిన తరువాత గణనాథుడి అనుగ్రహంతో జ్ఞానసముపార్జన చేస్తారు. వినాయక చవితి సామాజిక జీవనానికి ప్రతీకగా నిలుస్తుంది. పత్రి సేకరణ, పూజాద్రవ్యాలు సమకూర్చడంలో పిల్లల భాగస్వామ్యం ఉండేది. వ్రతం కోసం కొందరు పూవులు తెస్తే, శారీరక దారుఢ్యం గలవారు వెలగ తదితర చెట్లు ఎక్కి కాయలు పండ్లు లాంటివి కోసి తెచ్చేవారు. ఇప్పుడంటే రకరకాల వస్తువుతో రూపొందే గణపతి ప్రతమలు విపణిలో కనిపిస్తు న్నాయి కానీ, ఒకనాడు అవి గ్రామీణ వృత్తులలో భాగం. మట్టికి కుంభాకారుడు, పాలవెల్లికి వడ్రంగి, ఫలపుష్పాదులకు వ్యవసాయదారుడు... ఇలా గ్రామీణ వృత్తులను ఆచరణ పూర్వకంగా తెలుసుకునే అవకాశం భావి పౌరులకు ఉండేది.

## గరిక ప్రియుడు



గణనాయకుడికి గరిక అత్యంత ప్రీతిపాత్రం. గరికను 'దేవి' అంటారు. ఇది బుద్ధిపై పనిచేస్తుంది కనుక జ్ఞానప్రధానమైనదిగా చెబుతారు. లోక పీడితుడు అనలాసురుడి (అనలం అంటే అగ్ని) బాధలు భరించలేక దేవతలు గణనాథుడికి మొరపెట్టుకున్నారు. దాంతో ఆయన ఆ అసురుడిని మింగేశాడు. అయితే, విపరీత తాపం కలిగింది. ఆ వేడిని చల్లార్చేందుకు దేవతలు సకల ప్రయత్నాలు చేశారు. ఫలితం కనిపించలేదు. శివుడు గరిక (దూర్వా)ను కుమారుడి శిరస్సుపై ఉంచడంతో తాపం తగ్గింది. అలా గణపతికి, గరికకు బంధం కుదిరింది. దానిపై ఇష్టాన్ని పెంచుకున్నాడు. లోకంలో ఎవరినైనా తీసేసినట్లు మాట్లాడే సందర్భంలో గడ్డిపోచతో పోలుస్తారు. అయితే, సృష్టిలో అల్పమైనదే ఏదీ లేదని చెప్పడమే ఈ ఇష్టంలోని ఆంతర్యం. ఆయనను దూర్వార యుగ్మంతో అర్చిస్తే, సత్వరం ప్రసన్నుడవుతాడని విశ్వసిస్తారు.



**డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి**
సీనియర్ జర్నలిస్ట్



# మట్టి ప్రతిమలకు పెరుగుతున్న ఆదరణ

శిల్పిగా, పర్యావరణ అనుకూల విగ్రహాలను తయారు చేయడం మొదట వృత్తిగా ఉండేది. మా తాతలు, మా తండ్రి నుంచి వచ్చిన విద్య. దానికి నేను మెరుగులు దిద్దుకుంటున్నాను. నైపుణ్యం కారణంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలే కాకుండా మట్టి విగ్రహాల ఆర్డర్లు కూడా వస్తున్నాయన్నది నిజమే. పర్యావరణానికి హాని చేయకుండా విగ్రహాలు ఉపయోగించాలన్న సందేశంతో దాదాపు ఎనిమిదేళ్ల కిందట మరమరాలతో వినాయకుడిని తయారు చేశాం. దానిని తీన్‌మార్ వార్తలతో పాటు పది పన్నెండు ఛానెళ్లు కవర్ చేశాయి. రాష్ట్ర వ్యాప్తంగా క్లిక్ అయింది. బంక అనేది నీటిలో వేస్తే, నీటిని శుద్ధి చేసే గుణముంటుంది దానికి. ఈ మరమరాలు చీమలు, చేపలు సహా జీవచరాలకు మంచి ఆహారం. ఈ రెండూ జోడించి వినాయకుడిని చేయడం జరిగింది. నిమజ్జనం చేస్తే ఎన్నో వేల జలచరాలు సంతోషపడతాయనే ఉద్దేశంతో చేశాం.

ప్రతిస్పందన ఎలా ఉందంటే, శిల్పి, శిల్పానికి సంబంధించి బాగానే ఉంది. అందుకే, ఎంతో సంతోషంతో వాటిని చేయగలుగుతున్నాను. విగ్రహాలు చేసేటప్పుడు చాలామంది కమర్షియల్‌గా ఉంటారు, కానీ మీరు మట్టి విగ్రహాలను చేసేటప్పుడు ఆ నెలంతా దానికే కేటాయిస్తారు. ఆర్థికంగా మీకు ఎలా ఉందంటే, సంతృప్తికరంగానే ఉందనే చెప్తాను. ఆర్డర్ ఇచ్చిన వారు ఇస్తారా, ఇవ్వరా డబ్బు అన్న భావన లేకుండా పని చేస్తాను. ఎంత సంపాదించినా, ఆర్థికపరమైన ఇబ్బందులనేవి ఉంటూనే ఉంటాయి.

కేవలం పర్యావరణ కాలుష్యం గురించి పదే పదే మాట్లాడటం కాకుండా, పర్యావరణానికి హాని చేసే, కాలుష్యానికి దోహదం చేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ లాంటివన్నీ వాడకుండా ఆచరణలో అమలు చెయ్యాలి. అందుకు మట్టికి సంబంధించి అవగాహన కల్పించడం లేదా ఆర్థిక సాయం చేయడం లేదా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం ఇలాంటివన్నీ కూడా చేపట్టాలి. వేరే రాష్ట్రంలో ఆవుపేడతో వినాయకుడిని తయారు చేస్తున్నారు. వేస్ట్ పేపర్‌తో చేయడం వంటివన్నీ చేస్తున్నారు. నేను కూడా పేపర్‌తో చేశాను. కానీ, అవి ఎక్కువ సమయాన్ని తీసుకుంటాయి. ఏడెనిమిది రోజులు కాగితంతో ఒక్క విగ్రహాన్ని చేయడానికి కేటాయించడం మాలాంటి వారికి సరిపడదు. పిఒపి అయితే రోజుకు పది చేయవచ్చు, ఒక గంట పడుతుంది విగ్రహానికి. కానీ పేపర్‌తో అయితే పది రోజులు పడుతుంది. వినియోగదారులు చొరవ చూపితే పర్వాలేదు లేదంటే సమయం, శక్తి వృథా అవుతాయి. వినియోగదారులు కూడా ఆసక్తి చూపడం లేదు. పర్యావరణ పరిరక్షణ అనేది అందరి బాధ్యత. నేను పిఒపికి సంబంధించి అందమైన విగ్రహాలు చేస్తుంటాను. కానీ, నాకూ అనిపిస్తుంటుంది ఇది నీళ్లలో వేశాక ఎప్పుడు కరుగుతుందని! అది రెండు మూడేళ్లు కరగదు.

**– పర్వత్‌వార్ సాయి శ్యామ్, కుబీర్, నిర్మల్ జిల్లా**



# మట్టి గణేశుని కోసం నిరీక్షిస్తున్నారు

మట్టి వినాయక ప్రతిమలు పంచడానికి ప్రేరణ మా నాన్నగారు. నాకు ఊహ తెలిసినప్పటి నుంచి ఇంట్లో మట్టి గణపతి విగ్రహాన్నే పూజించేవాళ్లం. ఎడ్ల పొలాల పండుగకు కూడా మట్టితో ఎడ్లను తయారుచేసి పూజించేవాళ్లం. గత ఏడేళ్ల నుంచి మట్టి గణపతిని తయారుచేసి ఉచితంగా పంచుతున్నాము. మా తమ్ముడు వైద్యుడు. నాన్న విశ్రాంత ఉపాధ్యాయుడు. మా అమ్మ, చెల్లి అందరూ నాకు ఈ పనిలో సహకరిస్తున్నారు. ఎవరేమనుకున్నా సరే నీవు ఈ మంచి చేయి తప్పులేదని ప్రోత్సహిస్తున్నారు. ప్రారంభంలో కొంత కష్టమైంది. ఊర్లో ఉన్న ప్రముఖుల ఇంటికి వెళ్లి కలిసి మట్టి విగ్రహాలను ఇచ్చాను. మిగతావారికి పంచాను. విగ్రహాలు రాగానే ఒక అరగంటలోనే అయిపోయేవి.

ఒక ఏడాది గణపతులను పంచడం ఆలస్యం అయింది. రెండు మూడు గంటల సమయం వరకు ప్రజలు వేచి ఉండి మట్టి విగ్రహాన్ని తీసుకువెళ్లారు. మా మిత్రులు కూడా వచ్చి సహకరించారు. ఈ స్పందన చూసి నాకు చాలా ఆనందం వేసింది. ఈ కార్యక్రమాన్ని చూసి భైంసాలో కొందరు మట్టి గణపతిని తయారుచేసి పంచడం ప్రారంభించారు. దేవుడి దయవలన నాకు ఈ విషయంలో ఆర్థికంగా ఇబ్బందులు కలగలేదు. ప్లాస్టిక్‌ను తగ్గించడం చెట్లను పెంచడం అలవాటు చేసుకోవాలి. ప్రారంభంలో రెండు మూడువందలు పంచేవాడిని ప్రస్తుతం 15 వందల విగ్రహాలను వితరణ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను.

**– సంతోష్ ఆనంద్ జాదవ్, భైంసా**

# మట్టి వినాయకుడినే పూజించాలి..

ఐదు సంవత్సరాల నుంచి మేము గణపతులను పంచుతున్నాం. సంప్రదాయం ప్రకారం మట్టి గణపతినే పూజించాలి. కనుక ప్రజలు ఆ సంప్రదాయాన్ని పునరుద్ధరించాలి. మట్టి గణపతిని పూజించడం అంటే, ప్రకృతిని పూజించడం. జీవనానికి, మనుగడకు ఆలంబన అయిన ప్రకృతిని పూజించే అవకాశం మనకు అలా లభిస్తుంది. మేము పదిహేను వందల గణపతులను గత ఏడాది పంచాం. నేను, నా భర్త ప్రస్తుతానికి మా కాలనీకే పరిమితమై చేస్తున్నాం. ఇది మాకు ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని ఇస్తోంది. ఆ భగవంతుడి ఆశీస్సులు ఎప్పుడూ మాపైన, ప్రతి ఒక్కరిపైనా ఉంటాయని, ఉండాలని ఆశించి, ఈ పని చేపట్టాం.

**– జ్యోత్స్న, నిజామాబాద్**



# 15 ఏళ్లుగా మట్టి విగ్రహాల తయారీ





వినాయక చవితి శుభాకాంక్షలు

**నా** పేరు దినేష్, మాది అనంతపేట, నిర్మల్ జిల్లా. చిన్నతనంలో అందరూ వేరే ఆటలు ఆడుకుంటూ ఉంటే నేను మట్టి విగ్రహాలు చేసేవాడిని. ఎనిమిది సంవత్సరాల నుంచే నాకు ఆ అభిరుచి ఏర్పడింది. విగ్రహాలతో చేసే ప్రధాన పండుగ గణపతి చవితి. ఆ పండుగకే విగ్రహాలను ఎక్కువగా తయారు చేసేవాడిని. మా ప్రాంతంతో పాటు ఇరుగుపొరుగున ఉన్నవారందరికీ మట్టి విగ్రహాలు తయారుచేసి ఇచ్చేవాడిని. అలా పాతిక సంవత్సరాల కిందటే మట్టితో అనుబంధం ఏర్పడ్డది. అదే అలవాటుగా మారి దాదాపు పదిహేను సంవత్సరాలుగా మట్టి విగ్రహాలు తయారు చేసి, ఉచితంగా ఊళ్లల్లో పంపిణీ చేయడం, చుట్టుపక్కల స్కూళ్లల్లో పిల్లల చేత మట్టి విగ్రహాలు తయారు చేయించడం నేర్పి, వారి ఊళ్లల్లో పంచేలా చేస్తున్నాను. పర్యావరణ పరిరక్షణలో భాగంగా, ఏ విధంగా దానిని కాపాడుకోవాలి. పర్యావరణానికి ఎలా హాని జరుగుతోంది? వంటివి వివరిస్తాను. పిఒపి విగ్రహాలు నీళ్లల్లో వేస్తే అవి కలుషితమై చేపలు సహా పంటపొలాలకు ఎలాంటి హానిని కలిగిస్తాయనే విషయాలను వివరిస్తూ అవగాహనా సదస్సులు నిర్వహిస్తాం. డా॥ రావి ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా నేను ఈ విధమైన కార్యక్రమాలు చేస్తూ, జిల్లాలోని మారుమూల ప్రాంతాలలో, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో కూడా మట్టి విగ్రహాలపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించాను. నేను సొంతంగా ఆరు, ఏడు, ఎనిమిది ఫీట్ల ఎత్తైన మట్టి విగ్రహాలు తయారు చేస్తాను. నవరాత్రులప్పుడు దుర్గ విగ్రహాలు, వినాయక చవితి అప్పుడు పెద్ద పెద్ద విగ్రహాలు తయారు చేయడం అలవరచుకున్నాను. అంటే మన రాష్ట్రంలో మొట్టమొదటిసారి పసుపు మట్టితో ఎటువంటి హానికరమైన రంగులు వాడకుండా కేవలం పసుపు మట్టితో తయారుచేసి భైంసా పట్టణానికి అందించాను. దాని తర్వాత నర్సాపూర్‌కి కూడా రెండుమూడుసార్లు ఇచ్చాను. ఏడు అడుగుల గణపతి విగ్రహాలు తయారు చేశాను. మామూలు సమయంలో కూడా పని లేకపోతే ఈ అభిరుచిని ఉపాధిగా మార్చుకున్నాను. ఆ సమయంలో నాకొచ్చిన ఆర్డర్లతోనే లాభాలు పొందాను. నేను మట్టితోనే కాకుండా రాతితో కూడా శిల్పాలు చేస్తాను. నేను ఎక్కువగా ప్రాధాన్యతను ఇచ్చేది మట్టి విగ్రహాలకే. మట్టితో ఎంత పెద్ద విగ్రహాలు చేసినా నీటి రంగులే వాడతాను. గణపతికి పంచెలాంటివి కావాలంటే, పంచె తెచ్చి కడతాను తప్ప ఆ రంగు వేయను. ★





## పండుగ పైసలు పల్లెకు ఇద్దాం...


**పూ**ర్తి సంప్రదాయబద్ధంగా, పర్యావరణహితంగా చవితి పూజ చేసుకుందామని కోరుకునే వారికి, 33 రకాల (30+3) వస్తువుల గంగా గణేశ్ పూజా కిట్. ప్రకృతి సేద్యానికీ, చేతి, కులవృత్తుల వారికీ గోశాలలకూ చేయూతనిచ్చే సంకల్పంతో బాధ్యతా ఫౌండేషన్ సేవా సంస్థ ఈ కిట్‌ను అందిస్తున్నది.వెల రూ. 799/– అరుదైన పూజా వస్తువులతో కూడిన ఈ కిట్ కోసం క్రింది లింక్‌ను క్లిక్ చేసి, లొకేషన్‌ను ఎంచుకొని ముందస్తుగా నమోదు చేసుకోగలరు. స్టాక్ ఉన్నంతవరకే ఈ సౌలభ్యం. గంగా తీరంలోని మట్టితో 20 సెం.మీ. గంగా గణేశ్ విగ్రహం, హరిద్రా గణపతి తయారీ కోసం, గోవు ఆధారిత ఆర్గానిక్ పసుపు, కుంకుమ, అక్షతలు. గోవు ఆధారిత చెరుకుతో వండిన బెల్లం, అటుకుల ప్రసాదం. 56 పేజీల పూజా పుస్తకం. కొబ్బరి పీచుతో చేసిన నిమజ్జన తొట్టి, 21 రకాల అరుదైన పూజా ఔషధీపత్రాలు, 21 విడి విడి ప్యాకెట్స్‌లో... www.ganeshpoojakit.com/locations/




# మార్కెట్‌లో పదేళ్లుగా మట్టి గణేశుడే

**మా** సమాజ సేవా కార్యక్రమంలో భాగంగా ఐదేళ్ల నుంచి మట్టి గణపతి విగ్రహాలు పంచుతున్నాం. ప్రారంభంలో ప్రజలు అంత ఆసక్తి చూపకున్నా, ఇప్పుడు చూపిస్తున్నారు. నాలుగు వందలతో మొదలు పెట్టాం. గత ఏడాది వెయ్యి పంచాం. ఈసారీ అంతే ఉంటుంది. మా పని చూసి స్నేహితులు, యువత కలిసి పనిచేసేందుకు వస్తోంది. గణపతి ఉత్సవాలలో యువతే ముందుండి విగ్రహాలను ప్రతిష్ఠించడం, కార్యక్రమాలు చేస్తుంది. గతంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు పెడుతుండేవారు, కానీ ఇప్పుడు వారిలో డెబ్భై నుంచి ఎనభై శాతం మంది మట్టి విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నారు. మేం కూడా మార్కెట్‌లో పందిరి వేసి గణపతి విగ్రహాన్ని పెడుతుంటాం. గత పదేళ్లుగా మట్టి విగ్రహాన్నే పెడుతున్నాం. అదీ చిన్నదేం కాదు, దాదాపు ఐదు, ఆరు అడుగుల విగ్రహం. అంటే మార్కెట్లో కూర్చుండబెట్టే తొలి గణపతి విగ్రహం కూడా మట్టిదే తెప్పిస్తున్నాం. మార్కెట్లో గణపతిని కూర్చుండబెట్టడం దాదాపు నలభై ఐదు ఏళ్ల నుంచి జరుగుతోంది. నేను వచ్చిన తర్వాత దాదాపు తొమ్మిది, పదేళ్ల నుంచి మట్టి గణపతిని కూర్చోబెట్టడం ప్రారంభించాను.

– భైంసా




38

# అజమహారాజు

గోకర్ణ క్షేత్రంలోని గోకర్ణేశ్వరుని సేవించి ఆకాశమార్గాన వస్తున్న నారదుని మహతిపై గల సుగంధభరితమైన పుష్పమాలిక గాలికి ఎగిరి పడడంతో కన్నుమూసిన భార్య ఇందుమతిని చూసి అజమహారాజు విలపింపసాగాడు.'నీ మధుర భాషణం, మీ మదాలస గమనమయి, నీ విలోలదృష్టి, పరభృతములను, కలహంసలను, హరిణిలను జేరినవి. నీ విభ్రమము పవన కంపితల తలయందు లీనమైనది. నీ విరహ వ్యధతో నా ప్రాణములు నిలువు కున్నవి. ఈ అశోకతరువు నీ నశబ్దనూపుర చరణానుగ్రహ స్మరణయై శోకంతో కుసుమాశ్రువులను రాల్చు చున్నది. ఈ కుమారుడు పాడ్యమి నాటి చంద్రుని వలె దర్శనీయుడై ఉన్నాడు. నన్ను పరి త్యక్తుం గావించుటయను నీ పని ప్రతిపత్తి నిష్ఠురము. నా ధృతి నీ తోడనే అస్తమించినది. నీవు వినా నా జీవితం మన్మథ గేయహీనమగు వసంతాది రుతువులవలె నిరుత్సాహనీరవమగు నిరుత్సవము. ఈ యాభరణములు, ఈ తల్పమునేయేల? నీవు లేని నా సర్వము శూన్యం. గృహిణివి, మంత్రిణివి, సఖివి, చతుష్షష్టి కళల యందు ప్రియశిష్యురాలవు. కరుణాహీనమగు మృత్యువుచే నా సంబంధమైనది ఇంకమి మిగిలి నది? నేను అందచేసిన మధువును గ్రోలిన పిదప నా వేడి కన్నీటితో గూడిన జలాంజలి పరలోకంలో నీ కనుపానమగుగాక!" అని

ఈ విధంగా అజమహారాజు కరుణ రసపూరితముగ విలపింప, వృక్షములు గూడ మకరంద బాష్పములు రాల్చాఇయి. అంత అజుని బంధువర్గ ఆతని అంక తలమునగల ఇందుమతీ దేవిని, దివ్యకుసుమమే అంత్య మండ నముగ, అగురు చందన కాష్ఠములపై దాహనం చేశారు.అజుడు జీవితేచ్ఛతో గాక ప్రజాపవాద భీతితో భార్యతో నగ్ని ప్రవేశము సేయలేదు.

యాగ దీక్షితుడైన వసిష్ఠుడు యోగదృష్టిచే అజుని దుఃఖమెరిగి, తన శిష్యుడిని అజునికి బోధింపంపగా, ఆచన వసిష్ఠుని మాటలను అజునరకు వివరించాడు. 'వసిష్ఠుని యాగము సమాప్తి కానందున నీ తాపకారణం ఎరిగి నన్ను పంపారు. ఓ ప్రఖ్యాతి ధైర్యాశయా! వినుము. తృణబిందు మహర్షి తపో విఘ్నార్థం నియుక్తమైన హరిణి అనే అప్సరసను మనుష్య స్త్రీగా జన్మించేలా ఆయన శపించాడు. పరాధీను రాలనని ఆమె వేడగా, ఆ రుషి 'సురపుష్ప దర్శన పర్యంతం మానవ స్త్రీగా నుండి, సుర పుష్పాలోకనముతో దేవలోకం వెళ్లగలవు'అని శాపావధిని అనుగ్రహించాడు. ఆ హరిణి ఇందుమతిగా జన్మించి,నీ పట్టమహిషియై, శాపనివృత్తి జరుగగా నాకమునకేగినది. జన్మించిన వారికి చావు సిద్ధము. కాన ఆమె చావునకు వగవకుము. కళత్రహీన జీవితమేల యందువా? ఈ వసుధే నీ కళత్రం. భూ పాలన నీ విధి, నీ శోకంతో ఆమె తిరిగిరాదు గదా! ఆమెను చేరుటకు నీవు చని పోవుడమూ తగదు. ఎందుకంటే... పరలోకానికి వెళ్లేవారి గమన ములు భిన్నంగా ఉంటాయి. శరీరికి మరణమే ప్రకృతి, జీవితమే వికృతియని బుధులు అంటారు. కాన జీవించిన కాలంలోనే యథాలాభముగ సంతోషింపవలెను. స్వాభావికం కావడంచే మరణం శోకింపదగ్గది కాదు. జితేం ద్రియులు పామరులవలె శోకమోహితులు కారు. వాయువుతో కదిలితే పర్వతానికి, వృక్షానికి ఇక భేదమేమి ఉంటుంది' అని వసిష్ఠ శిష్యుడు పలికాడు. అజమహారాజు హృదయాన్ని, వృక్షాంకురం సౌధతలమును బలాత్కారముగ భేదించినట్లు శోద శంకువు భేదించెను. అది వైద్యులకు సాధ్య పడలేదు. అజమహారాజు దానిని ఒక వరంగా భావించాడు. యుక్త వయస్కుడగు దశరథుని రాజుగా చేసి ప్రాయోపవేశం చేయ దలచాడు. అల్లే ఆ పరమ పుణ్యుడు తన ఏకపత్నీ వ్రత కేవల కారణంతో మరింత ఉజ్వలుడై ఇక్ష్వాకు వంశాన్ని దీప్తిమంతం చేసి, గంగా సరయూ సంగమంలో దేహత్యాగముచేసి, అమరలోకంలో భార్యను కలుసుకున్నాడు.

**– రమ, జాగృతి, 24.08.62**

ఆధ్యాత్మికం




# హరి వైరిభక్తుడు దక్షుడు

బ్రహ్మ మానసపుత్రులు తొమ్మిది మందిలో ఒకరు దక్షమహర్షి. బ్రహ్మ కుడి బొటన వేలు నుంచి పుట్టినవాడు. మనువు కుమార్తె ప్రసూతిని వివాహ మాడాడు. సృష్టి కార్యంలో బ్రహ్మకు సహకరించాడు. పరమేశ్వరుడు తన కూతురు సతీదేవి భర్తగా ఆయనకు మామగారు. సతీదేవి శివుడిని వివాహం చేసుకోవడం ససేమిరా ఇష్టంలేని దక్షుడు ఆయనతో శత్రుత్వాన్ని కొనసాగించసాగాడు. బ్రహ్మ నిర్వ హించిన సత్రయాగానికి అతిథిగా వెళ్లిన తనను, అల్లుడైన పరమేశ్వరుడు గౌరవించలేదన్న కారణంతో దక్షుడు కినుక వహించాడు. అనంతర కాలంలో తాను నిర్వహించిన యజ్ఞానికి శివుడిని మినహా దేవతలందరిని ఆహ్వానించాడు. పరమేశ్వరుడు లేకుండా యాగం ఉండదని తెలిసినా, ఆయనను లేకండానే వాజపేయ యాగం నిర్వహించి, బృహస్పతి యాగానికి ఉపక్రమించాడు. సతీదేవికి తండ్రి నుంచి పిలుపులేకపోయినా, పుట్టింటిపై మమకారంతో మహేశ్వరుడి సూచనను కూడా పట్టించుకోకుండా యాగానికి వెళ్లింది. అయితే, అక్కడ తండ్రి నుంచి నిర్లిప్తత ఎదురై, తన మర్యాదకు భంగం వాటిల్లడమే కాక, తన భర్తను తూలనాడడంతో యజ్ఞగుండంలో

# భీష్ముడు చేసింది స్వామి ద్రోహమా?

38




భీష్ముడు కౌరవసభలో ఉన్నాడు నిజమే. అయితే భీష్ముడు కౌరవసభలో ఉన్నాడా లేక ఆయన సన్నిధిలో కౌరవులు ఉన్నారా! ఇది గమనించాల్సిన విషయం. ఆ సభ దుర్యోధనుడిది కాదు ధృతరాష్ట్రుడిది కాదు, దుర్యోధనాదుల కంటే , ధృతరాష్ట్రాదుల కంటే ముందుంటాడు భీష్ముడు. ఆ రాజ్యం, ఆ సంపద అంతా భీష్ముని తర్వాత లేదా భీష్ముని ద్వారా వారికి సంక్రమించినది. అయితే సింహాసనం మీద భీష్ముడే ఎందుకు కూర్చోలేదు? ఈ ప్రశ్న అడగవచ్చు. దానికి సమాధానమూ చెప్పవచ్చు. భీష్ముడు కౌరవసభలో ఉన్నాడని, అన్యాయాలు జరుగుతుంటే కౌరవులను వీడి పాండవులతో ఎందుకు చేరలేదని అడగటం మాత్రం సరియైనది కాదు. భీష్ముడు సింహాసనం మీద కూర్చోకపోవటానికి కారణం తెలిసినదే. తన తండ్రిని సేవించేందుకు సత్యవతి తల్లిదండ్రులకు ఇచ్చిన మాట కారణంగా ఆయన రాజ్యాధికారాన్ని స్వీకరించలేదు. వివాహం చేసుకోలేదు. అంతమాత్రాన ఆ చోటు ఆయనది కాకపోదు. అయితే తన సన్నిధిలో జరిగే అన్యాయాలకు భీష్ముడి బాధ్యత లేదా? ఉంది. బాధ్యత ఉంది కనుకనే భీష్ముడు తన చోటు తాను వీడలేదు. తన బాధ్యతను విస్మరించలేదు. సమయం కోసం ప్రతీక్షించి తగిన అవకాశం కొరకు ఎదురు చూసి దుష్టయానికి బుద్ధిగరిపాడు. కనుక భీష్ముడిని తప్పుపట్టాల్సిన అవసరమేమీ లేదు. తన సన్నిధిలో జరిగిన అన్యాయాలకు తగిన మూల్యం కూడా చెల్లించాడు భీష్ముడు. ఆ మూల్యం అంపశయ్యపై.

ఇక సేనాధిపతిగా భీష్ముడు చేసిన పని ఉంది. సేనాధిపతిత్వ అనే పరిధిలో బంధించి చూస్తే ఆయనది స్వామి ద్రోహం అవుతుందేమో? అదలా ఉంచుదాం. ఒక మహా మానవుడిగా సమాజంలో భీష్ముడు అలాగే చేయక తప్పదు. అలా కాదంటే మనం మళ్లీ చిక్కుల్లో పడిపోతాం. అలాంటి పరిమితమైన కొలతబద్ధతో కొలిచి చూస్తే విభీషణుడు భ్రాతృద్రోహి, దేశద్రోహి అవుతాడు. ప్రహ్లాదుడు పితృద్రోహి, భరతుడు మాతృద్రోహి అవుతాడు. కాని వారిని అలా అనగలమా? వారిని అలా అనగలిగితే భీష్ముడిని మనం స్వామి ద్రోహి అనవచ్చు. ఒకవేళ భీష్ముడు స్వామి ద్రోహి అవుతాడేమోకాని, ధర్మద్రోహి మాత్రం కాడు. ధర్మద్రోహి కానివాణ్ని పట్టుకొని స్వామిద్రోహి అని మాత్రం ఎలా అనగలం?

ఇంతకూ ఏమిటి ఆ స్వామిద్రోహం? భీష్ముడు దుర్యోధనుడి ప్రయోజనాలకు భంగకరమైన విధంగా యుద్ధంలో ప్రవర్తించాడు నిజమే. ఆ మాట ఎవరు కాదన్నారు? అయితే భీష్ముడు 'నాయనా దుర్యోధనా! నీవు ఇంతవరకు చేసినదంతా చాలా మంచి పని. అందుకు సంతోషించి, నీ తరఫున యుద్ధం చేస్తాను. నీ కోసం నా ప్రాణాలు ఇస్తాను' అని చెప్పాడా? దుర్యోధనుడి సంగతి భీష్ముడికి తెలుసు. దుర్యోధనుడి పనులు తప్పని తెలుసు, తప్పని నిష్కర్షగా చెప్పాడు కూడా. దుర్యోధనుని శిక్షించాలని ఉన్నవాడు ఆయన. భీష్ముడి సంగతి కూడా దుర్యోధనుడికి తెలుసు. భీష్ముడు పాండవ పక్షపాతం కాదు, ధర్మపక్షపాతం అని తెలియదు కాని. ఇందులో భీష్ముడిని అనవలసిన పని ఏముంది? అంటే దుర్యోధనుణ్ణి అనాలి. తన వాడు కాదని తెలిసి సేనాధిపతిగాఎందుకు పెట్టుకొన్నాడు? అంతేగాదు....నిండు సభలో ద్రౌపదిని అవమానించినప్పుడు భీష్ముడు ఉపేక్షించి ఊరుకున్నాడని, ధర్మద్రోహం చేశాడంటారు. యుద్ధ రంగంలోనేమో ధర్మానికి విజయం కలిగే రీతిగా వ్యవహరిస్తే భీష్ముడు స్వామిద్రోహం చేశాడంటారు. అక్కడ ధర్మద్రోహం ఇక్కడ స్వామి ద్రోహం అని రెండు మాటలూ వారే అంటారు. భీష్ముడు ఎప్పుడూ ధర్మమూర్తి గానే ఉన్నాడు. ఆయనకు ద్రోహబుద్ధి ఉన్నదనటం మన వక్రబుద్ధి లక్షణం అంతే. భీష్ముడు సర్వధర్మాలు, ధర్మసూక్ష్మాలు తెలిసిన మహానుభావుడు. శ్రీకృష్ణుడంతటివాడు కూడా ధర్మ తత్వాన్ని తెలుసుకొనేందుకు యుధిష్ఠిరుణ్ణి భీష్ముడి వద్దకే పంపాడు. అసలు ధర్మరాజే అన్నీ తెలిసినవాడు. అట్టి ధర్మరాజుకు ధర్మోపదేశం చేశాడు. భీష్ముడు. ఆయన సామాన్యుడా?

**– వైశంపాయన, జాగృతి 23.10.1982**

---

దూకి ఆత్మాహుతికి పాల్పడింది. దాంతో ఆగ్రహించిన శివుడు తన జటాజూటం నుంచి శిరోజాలం తీసి, వీరభద్రుడిని సృష్టించి యాగ విధ్వంసం చేయించాడు. శివుడు మామగారి తలనరికి కైలాసానికి వెళ్లాడు.

బ్రహ్మ, విష్ణువు, దేవతల విజ్ఞప్తిపై దక్షుడి మొండానికి మేక తలను అతికించి పునరుజ్జీవునిగా చేశాడు. పశ్చాత్తప్తుడైన దక్షుడు పరమేశ్వరుడిని క్షమాపణ కోరాడు. అహంకారంతో పెద్దలను కించపరచడం వల్ల ఎదురయ్యే విపరీత పరిణామాలకు, అహం ఎంతటి వారి పతనానికైనా హేతువు అవుతుందనేందుకు ఉదాహరణగా నిలిచాడు. దాక్షాయణి (దక్షుని కుమార్తె) మరుజన్మలో హిమవంతుడి పుత్రికగా జన్మించి, తిరిగి శివుడిని పరిణయ మాడింది. కాగా, దక్షుడు ఒకరే అని కొన్ని పురాణాలు, ఇద్దరు అని మరికొన్ని పేర్కొంటున్నాయి. అయితే ఆయన కథా ఇతివృత్తాన్ని గమనిస్తే, ఆయన జీవితం రెండు దశలుగా ఉందని, ఆయన నిర్వ హించిన యజ్ఞం(దక్షయజ్ఞం)లో హతుడు అయ్యేంత వరకు ఒక దశగా, పునరుజ్జీవితుడు అయిన తరువాత మరో దశగా కనిపిస్తున్నట్లు, మరో జన్మలో ప్రచేత మారీషులకు జన్మించడాని ఆధ్యాత్మికవేత్తలు, ప్రవచన కర్తలు చెబుతారు.

దక్షుడు 'దక్షస్మృతి'అనే ధర్మశాస్త్రం రాశాడు. ఏడు అధ్యాయాలు గల ఈ గ్రంథం మానవ జీవన విధానం గురించి వివరిస్తుంది. చతురాశ్రమ వర్ణన, వేకువజామున లేచిన తరువాత చేయవలసిన విధి విధానాలు, గృహస్థాశ్రమం, భార్యాభర్తల ధర్మాలు, చేయవలసిన– చేయ కూడని పనులు, జరామరణాలకు సంబంధించి అంటు సొంట్లు, యోగం ఇందులో వర్ణితాలు.

**– రామచంద్ర రామానుజ**

---

## వివేకానంద సూక్తిశతి

**If I do not find bliss in the life of the spirit, shall I seek satisfaction in the life of the sensec? if I cannot get nectar, shall i fall back upon ditch water?**



సంతసమ్ము కొరకు సాహిత్యమును వీడి
ఇంద్రియముల వెంట ఏల పరుగు
మురికినీట నీకు దొరకునా అమృతము
వినుడి స్వామి సద్వివేక వాణి॥



బండిరాజుల శంకర్

## కథ

ఉదయం తొమ్మిది గంటల సమయం కావస్తుండగా అల్పాహారం ముగించుకొని పాఠశాల కెళ్లడానికి తయారు కాసాగాడు శివశంకర్. ఊరికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న మరో ఊరి ఉన్నత పాఠశాలలో స్కూలు అసిస్టెంటుగా పని చేస్తున్నాడతడు.

"టైమవుతుంది. లంచ్‌బాక్స్ తెచ్చివ్వు" తల దువ్వుకుంటూ వంటింట్లోని భార్యనుద్దేశించి అన్నాడు.

''అయిపోయింది, తెస్తున్నా'' అందావె లోపల్నుండి.

సరిగ్గా తొమ్మిది గంటలకు మోటారు సైకిలుపై బయలుదేరతాడతడు. ఇరవై నిమిషాలలోపే బడికి చేరుకుంటాడు. ప్రార్థన ప్రారంభమయ్యే సమయం కన్నా ముందే బడిలో ఉండడం అతనికి నిత్యకృత్యం.

ఇంతలో ఎవరో బయట నుండి "శంకరన్నా శంకరన్నా" అని పిలిచారు.

బయటకు వచ్చి చూసిన శివశంకర్‌కు పక్కింటి బాలరాజు కనిపించాడు. 'ఏమి సంగతి' అని అతడు అడగకముందే –

"అన్నా, మీ దోస్తు రామకృష్ణ సచ్చిపోయిండం టనే" అని ఆదుర్దాగా చెప్పాడు బాలరాజు.

పక్కలో పిడుగుపడినట్లుగా అదిరిపడ్డాడు శివశంకర్.

"నిజమా? ఏమయిందిరా ?" నిర్ఘాంతపోతూ అడిగాడు.

"అవునన్నా నిద్రలోనే పానం పోయిందంట. గుండె పోటు అని అనుకుంటున్నారు"

ఈలోగా శివశంకర్ భార్య కూడా బయటకువచ్చి ఈ వార్త విని, "అయ్యో ఎంత పనయింది. నిన్న సాయంత్రమే రచ్చకట్ట కాడ కలిశిండు. మనిషి ఎప్పట్లాగనే ఉషారుగ్గనిపించిండు" అంటూ వాపోయింది.

శివశంకర్ వెంటనే తమ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి ఫోన్ చేసి విషయం చెప్పి సెలవుకు అనుమతి తీసుకున్నాడు.

"నేను పోయి చూసొస్త" అని భార్యతో చెప్పి రామకృష్ణ ఇంటికి బరువైన గుండెతో బయలుదేరాడు శివశంకర్. వీళ్ల ఇంటి నుండి వాళ్లింటికి అయిదు నిమిషాల నడక.

దారిలో కలిసిన వాళ్లందరూ ఆ చావు కబురే చెబుతున్నారు.

శివశంకర్, రామకృష్ణలు ఇద్దరూ బాల్య స్నేహితులు. హైస్కూలు దాకా కలిసే చదువుకున్నారు. శివశంకర్ కుటుంబంతో పోల్చుకుంటే రామకృష్ణ కుటుంబం కలిగిన కుటుంబమే. రామకృష్ణ తండ్రి నారాయణ ఓ మోతుబరి రైతు. ఇద్దరి కులాలు వేరైనా ఊరి వరుసల ప్రకారం పరస్పరం 'బావా' 'బావా' అని ఆప్యాయంగా పిలుచుకుంటారు. ఇరు కుటుంబాల మధ్య ఆర్థిక వ్యత్యాసాలున్నా అవి వారి అనుబంధానికి అడ్డురాలేదు. రామకృష్ణ పదవ తరగతితోనే చదువు ఆపేసి వ్యవసాయంలో దిగితే శివశంకర్ తన చదువు కొనసాగించి, ఉపాధ్యాయ ఉద్యోగం సంపాదించి ఊరి నుండే రాకపోకలు కొనసాగిస్తూ ఉండడంతో వారిద్దరి మధ్యా ఉన్న అనుబంధం వారి వయసుతో పాటే పెరిగింది. ఇద్దరికిప్పుడు దాదాపు అరవై సంవత్సరాల వయసు.

శివశంకర్, ఆ ఇంటికి చేరుకునే సరికి వాకిలి నిండా ఊరి జనం ఉన్నారు. అతన్ని చూసి దారి వదిలారు.

అప్పటికే నేలపై పడుకోబెట్టి ఉన్న రామకృష్ణను చూడగానే దుఃఖం ఆగలేదు శివశంకర్‌కు. వలవలా విలపిస్తూ "ఏందిరా బావా, నన్నొక్కన్ని చేసి వెళ్లి పోయినవా, నేను రిటైరయినంక ఇద్దరం కలిసి ఎన్నెన్నో యాత్రలకు పోదామనుకుంటిమి. చిన్నప్పటి లాగ కలిసి తిరుగుదామనుకుంటిమి... అయ్యో..."

అంటూ చనిపోయిన రామకృష్ణ ప్రక్కన కూలబడి పోయాడతడు.


"వీళ్లిద్దరికీ మంచి దోస్తానా" అంటున్నారెవరో.

అలాగే ఏడుస్తూ కూర్చున్న శివశంకర్‌ను అయిదు నిమిషాల తరువాత బలవంతంగా లేపి ఇవతలకి నడిపించుకుంటూ వచ్చారు.

మరో అయిదు నిమిషాల తరువాత తేరుకొని "కొడుకులకు, బిడ్డకు ఫోన్ చేసిండ్రా" అడిగాడు శివశంకర్ తనను పట్టుకున్నతన్ని.

"చేసినం, అట్లనే ఈన అక్కలిద్దరికి కూడా ఫోన్ చేసి చెప్పినం."

మరి కొంతసేపటి తరువాత ఇంకాస్త తేరుకు న్నాడు శివశంకర్. తనకు సన్నిహితులైన వారిని



# ఆత్మశాంతి

గంగుల నరసింహారెడ్డి



వినాయక చవితి శుభాకాంక్షలు

దగ్గరికి పిలిచి మొట్టమొదట చేయవలసిన పనుల్ని పురమాయించాడు.

శవాన్ని సరయిన పద్ధతిలో పడుకోబెట్టించి తల దగ్గర దీపం పెట్టించాడు. అయిదారు కొయ్య చెక్కల్ని తెప్పించి వాకిట్లో చిన్న మంటను ఏర్పాటు చేశాడు. మరో గంటలో షామియానా, కుర్చీలూ, నీళ్ల బాటిల్సు కూడా నాగర్ కర్నూలు నుండి వచ్చేశాయి.

బలవంతంగా దుఃఖాన్ని దిగమింగుకుంటూ, నారాయణ చేయి పట్టుకొని "ఉర్కో మామా, ఏడువకు, మన చేతిలేముంది? అంతా దేవుని లీల, ఆయనెందుకో నిన్ను చిన్న సూపు చూసిండు. ఇంత టీ అయినా తాగు," అంటూ బలవంతంగా నారాయణకు రెండు బిస్కట్లు తినిపించి, టీ త్రాగించాడు. రామకృష్ణ ఆకస్మిక మరణం, అతని సంతానానికి గానీ, తోబుట్టువులకు గానీ ఒక 'లోటు'గా అవుతుందే తప్పా ఇంకేమీ కాదు. కాని అతని ముసలి తండ్రికి మాత్రం అపార నష్టమూ, కష్టమూ అవుతుంది.



రామకృష్ణకు ఇద్దరు అక్కలు. అతనే చిన్నవాడు. అతనికి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు. పిల్లలు ముగ్గురూ హైదరాబాద్‌లోనే ఉంటారు. అక్కలు మాత్రం ఒకరు మహబూబ్‌నగర్‌లో మరొకరు జడ్చర్ల దగ్గర ఉంటారు. అతని తల్లి అయిదేళ్ల క్రితమే చనిపోగా రెండేళ్ల క్రితమే భార్య కూడా చనిపోయింది. ఉన్న పొలాన్ని కౌలుకిచ్చి, ముసలి తండ్రికి సేవలు చేస్తూ ఇంత కాలం గడుపు కొచ్చాడు రామకృష్ణ.

"ఆ ముసలాయిన పొద్దుగాల్నుంచి ఏడుస్తునే ఉన్నాడు, ఊకుంట లేదు" శివశంకర్ దగ్గరికి వచ్చి చెప్పాడొకతను,

"అవును మామను మర్చేపోయిన నేను" అంటూ లోపలికి వెళ్లాడు శివశంకర్.

శివశంకర్‌ను చూడగానే బావురుమన్నాడు రామకృష్ణ తండ్రి నారాయణ. దాదాపు ఎనభై అయిదు సంవత్సరాల వయసుంటుందాయనికి.

'నా తలకు కొరివి పెట్టాల్సినోడు నాకన్నా ముందే పాయెగదా నాయినా' అంటూ రామకృష్ణ చేయి పట్టుకొని విలపించసాగాడు. ఆ ముసలాయన దీన పరిస్థితిని చూడగానే శివశంకర్‌కు కూడా కన్నీళ్లు ఆగలేదు.

బలవంతంగా దుఃఖాన్ని దిగమింగుకుంటూ, నారాయణ చేయి పట్టుకొని "ఉర్కో మామా, ఏడువకు, మన చేతిలేముంది? అంతా దేవుని లీల, ఆయనెందుకో నిన్ను చిన్న సూపు చూసిండు. ఇంత టీ అయినా తాగు," అంటూ బలవంతంగా నారాయణకు రెండు బిస్కట్లు తినిపించి, టీ త్రాగించాడు.

రామకృష్ణ ఆకస్మిక మరణం, అతని సంతానానికి గానీ, తోబుట్టువులకు గానీ ఒక 'లోటు'గా అవుతుందే తప్పా ఇంకేమీ కాదు. కాని అతని ముసలి తండ్రికి మాత్రం అపార నష్టమూ, కష్టమూ అవుతుంది.

కొడుకంత మంచిగా ఆ ముసలాయన్ని ఎవరు చూసుకుంటారు? ఆ విషయం అర్థమై శివశంకర్‌కు నారాయణ ముందుముందు పరిస్థితిపై జాలి కలిగి హృదయం ద్రవించిపోయింది.

మరో గంట తరువాత రామకృష్ణ అక్కలూ బావలూ వచ్చారు. అక్కలిద్దరూ గుండెలు బాదుకుంటూ విలపించారు. మరో రెండు గంటల్లో రామకృష్ణ కొడుకులూ, కూతురూ కూడ తమ తమ కుటుంబాలతో తరలివచ్చారు. మరోసారి అందరి ఏడుపులూ మిన్నంటాయి.

కొడుకుల దుఃఖం కొంత ఉపశమించాక శివశంకర్ వారినిద్దర్ని దగ్గరికి పిలిచి జరుగవలసిన కర్మకాండ గురించి చర్చించాడు.

"జరుగవలసినదంతా మీరే చూసుకోవాలి మామా" అంటూ రామకృష్ణ పెద్దకొడుకు శివశంకర్‌కు డబ్బులిచ్చాడు.

ఊరి బయటనున్న శ్మశానంలో చితికి ఏర్పాట్లు జరిగాయి. తప్పెట్ల వాళ్లిచ్చారు. కాటికాపరి వచ్చాడు. రామకృష్ణ శవయాత్రకు ఊరు ఊరంతా కదిలి వచ్చింది. అంతకు ముందురోజు రాత్రిదాకా అందరితో కలివిడిగా మాట్లాడిన రామకృష్ణ మరో గంటలో చితిమంటలో దహనమై బూడిదగా మారాడు.

భారంగా ఇంటికి తిరిగివచ్చి, ఇంటి బయటనే స్నానం చేసి భార్య అందించిన బట్టలు ధరించి ఇంట్లోకి వెళ్లాడు శివశంకర్.

భోజనం చేయాలనిపించలేదు. మనసంతా దిగులుగా ఉంది. రామకృష్ణతో గడిపిన జ్ఞాపకాలు ఎన్నెన్నో సినిమా రీళ్లలా కళ్ల ముందు కదలాడుతున్నాయి. అర్ధరాత్రి దాటాకగాని నిద్రపట్టలేదతనికి. ఆ కలత నిదుర కలలోనే రామకృష్ణ కనిపించాడు. అతని మోహంలో అంతులేని విచారం కనబడింది శివశంకర్‌కు. రామకృష్ణ తనకేదో చెప్పాలని ప్రయత్నిస్తున్నట్లుగా కూడా తోచిందతనికి.

"ఏం చెప్పాలనుకుంటున్నావో చెప్పు రామకృష్ణా" నిద్రలోనే గట్టిగా అరిచాడు శివశంకర్.

ఈలోగా భార్య తట్టి లేపడంతో మెలుకువ వచ్చిందతనికి.

''అయ్యో, ఏందో కలవరిస్తున్నవు?'' అడిగిందామె.

తండ్రి ద్వాదశ కర్మను కొడుకులు ఎంతో బ్రహ్మాండంగా చేశారు. హైదరాబాద్ నుండి వచ్చిన వారి బంధుమిత్రుల కార్లతో ఊరంతా నిండిపోయి, ఊరిలో పండుగ వాతావరణం కనిపించింది. మధ్యాహ్నం పూట ఊరంతటికి మాంసాహార భోజనం పెట్టారు. దగ్గరి వాళ్లకూ కావల్సిన వాళ్లకూ ఖరీదైన మందును పెట్టారు. బ్రాహ్మణులకు భారీగా సంభావనలిచ్చారు. గంగిరెద్దులు వారినీ, కాటికాపరినీ నజరానాలతో సంతృప్తి పరచారు.‘రామకృష్ణ చనిపోయినా అదృష్టవంతుడేరా, అతని దినాలను పిల్లలు చాలా బ్రహ్మాండంగా చేసింద్రు.”



“ఏదో పీడకలొచ్చిందిలే” అని లేచి మంచినీళ్లు తాగి పడుకున్నాడు కానీ, మళ్లీ నిదుర పట్టలేదతనికి.

* * *

తరువాత వరుసగా మూడురోజుల పాటు పాఠశాలకు వెళ్లి రావడంతోనే సరిపోయింది శివశంకర్‌కు, రామకృష్ణ ఇంటివైపు వెళ్లి రావడానికి వీలుపడ లేదతనికి. ఈ మూడు రోజుల నుండి కూడా అతని కలలోకి రామకృష్ణ వస్తూనే ఉన్నాడు. ఏదో చెప్పాలని ప్రయత్నిస్తూ దీనంగా, నిస్సహాయంగా చూస్తూనే ఉన్నాడు.

ఆ ఆదివారం ఉదయం రామకృష్ణ వాళ్లింటికి వెళ్లి రావాలని తయారవుతుండగా రామకృష్ణ చిన్నబ్బాయి నుండే ఫోన్ వచ్చింది శివశంకర్‌కు.

“మామా, ఇయాల అయిదొద్దులు కదా, బూడిదెత్తుతున్నం. నీవు రావాలే” అని చెప్పాడు.

“అక్కడికి రావాలనే తయారవుతున్నరా, వస్తున్నా” అని బయలు దేరాడతను. దారిలోనే ఎదురయ్యారు ఆ కుటుంబసభ్యులు. శ్మశానంలో చితి కాల్చిన చోట అస్థికల్ని ఏరి కుండలో భద్రపరచి, తలా ఇంత బూడిద ఎత్తి ప్రక్కనున్న చెట్ల మొదళ్లలో పోశారు.

తరువాత అందరితో కలిసి శివశంకర్ కూడా వాళ్లింటికి చేరుకున్నాడు. ఆ ఇల్లు అప్పుడు అయిదు రోజుల క్రితం శవం లేచిన ఇల్లులా లేదు. పిల్లల అల్లరితో, పెద్దల నవ్వులతో సందడిగా, కోలాహలంగా ఉంది.

“ఈ రోజు భోజనాలు మేం పెడ్తున్నంరా శంకరూ, తినిపో” అంది ఆ ఇంటి పెద్ద ఆడపడచు, రామకృష్ణ పెద్దక్క.

‘సరే వదినా” అని అరుగుపై కూర్చున్నాడు శివశంకర్. అదే అరుగుపై గోడవైపు వేసివున్న మంచంపై పడుకొని ఉన్నాడు నారాయణ. మంచం దాకా వెళ్లి అతని చేయి పట్టుకొని ‘మామా’ అని పిలిచాడు.

అతన్ని చూడగానే ముసలి నారాయణకు అప్రయత్నంగానే కన్నీరు కారింది. శివశంకర్ మనసంతా అదోలా మారింది. మంచం కోడుపై కూర్చొని ఆ వృద్ధుని చేయిని పట్టుకొని “అంతా ఆ పైవాడి లీల. మనసును గట్టి చేసుకో” అని ఓదార్పుగా అన్నాడు.

“నా గతే అగుడయిపోయిందిరా, జల్ది సచ్చిపోతే బాగుండు” అన్నాడు నారాయణ గద్గద స్వరంతో.

“అట్లనుకుంటే ఇంకా నీరసపడిపోతావు. నీ బిడ్డలు, మనవండ్లు, మనవరాలు.. ఇంత మంది ఉండంగ నీకేం కష్టం కాదు, ఊరుకో” అని ఊరడించాడే గాని అతనికి తెలుసు రామకృష్ణ లేని లోటును ఎవ్వరూ పూడ్చలేరని.

ఈలోగా నారాయణ పెద్ద కూతురు తండ్రికి కంచంలో అన్నం పెట్టుకొని వచ్చింది. మంచంపై నుండి లేచాడు శివశంకర్.

“శివశంకరు మామా! లోపలికిరా భోంచేద్దువు గాని” అని రామకృష్ణ పెద్ద కొడుకు లోపల్నుండి పిలిచాడు.

అతడు లోపలకి వెళ్లేసరికి చాలామంది కనిపించారు. మగవాళ్లంతా మందు తాగుతున్నారు. కల్లు కూడా తెచ్చినట్లున్నారు. మాంసాహార వంటకాలతో ఇల్లంతా ఘుమఘుమలాడిపోతోంది.

చావుకు సంబంధించిన ఇలాంటి భోజనాల కార్యక్రమంలో మందు తప్పని సరిగా ఉండాల్సిందే. ఓ మందు గ్లాసును శివశంకర్ దగ్గరికి తెచ్చారొకరు, సున్నితంగా తిరస్కరించాడతడు.

“మామ మందు తాగడు” రామకృష్ణ కూతురు చెప్పింది. మటనూ, చికెనూ, పలావు దండిగా పెట్టుకొని తెచ్చి అతనికి అందించారు.

“రేపు మా చిన్నత్తా, ఎల్లుండి మేమూ. ఆవలెల్లుండి మా వదిన తల్లిగారూ, ఆ తరువాత చిన్నొదిన తల్లిగారూ ఇలా ఈ వారమంతా భోజనాలు ఏర్పాటుచేస్తున్నాము'' గర్వంగా ఎవరితోనో అంటుంది రామకృష్ణ కూతురు.

అంటే ఈ వారమంతా అందరికీ భోజనాలతో పాటు మందు కూడా సప్లయి చేయబడుతుందన్న మాట అని మనసులో అనుకొని చిన్నగా నవ్వుకున్నాడు శివశంకర్, అది ఆ ప్రాంతపు సాంప్రదాయం మరి!

“ద్వాదశ దినకర్మ వచ్చే ఆదివారం నాడే వస్తున్నది మామా మర్చిపోకు” అన్నాడు రామకృష్ణ పెద్దకొడుకు అతని దగ్గరికి వచ్చి.

‘సరే’ అన్నట్లుగా తల ఊపాడు. భోంచేస్తూనే అందరి వంకా కలియచూశాడు. ఎవరి ముఖాల్లోనూ కొంచెమైనా విషాదచ్ఛాయలు కనబడడం లేదు.

“మటన్ లేతగా బాగుంది.”

“చికెన్ ఫ్రై కల్లులోకి అదిరింది”

“కల్లు పుల్లగా కాకుండా తీయగా బాగుందిరో, ఎక్కడ్నుంచి తెప్పించార్రా ?”

“మసాల వడలు బాగున్నాయి ఓ రెండోస్కో”

అన్నీ ఇలాంటి మాటలే వినబడుతున్నాయి కానీ ఒక్కరంటే ఒక్కరు కూడా రామకృష్ణ గురించి మాట్లాడ్డం లేదు.

ఇక భోజనం సయించలేదు శివశంకర్‌కు, మారు పెట్టించుకోకుండా చేతులు కడుక్కొని ఇంటికి బయలుదేరాడు .

మనసంతా వికలమయి భారంగా నడిచాడు.

ఆ రాత్రి కూడా అతని కలలోకి రామకృష్ణ వచ్చాడు. ఆ మొహంలో అదే దిగులు!

* * *

ఆ తరువాతి వారం రోజుల పాటు రామకృష్ణ ఇంటిలో జరిగిన భోజనాల గురించి ఊరిలోని వారందరూ గొప్పగా చెప్పుకోసాగారు. కానీ రాత్రిపూట శివశంకర్ కలలోకి దిగులు మొహంతో రామకృష్ణ క్రమం తప్పకుండా రావడం మాత్రం మానలేదు. కారణమేంటో అర్థంగాక అతడు గింజుకోసాగాడు.

తండ్రి ద్వాదశ కర్మను కొడుకులు ఎంతో బ్రహ్మాండంగా చేశారు. హైదరాబాద్ నుండి వచ్చిన వారి బంధుమిత్రుల కార్లతో ఊరంతా నిండిపోయి, ఊరిలో పండుగ వాతావరణం కనిపించింది. మధ్యాహ్నం పూట ఊరంతటికి మాంసాహార భోజనం పెట్టారు. దగ్గరి వాళ్లకూ కావల్సిన వాళ్లకూ ఖరీదైన మందును పెట్టారు. బ్రాహ్మణులకు భారీగా సంభావనలిచ్చారు. గంగిరెద్దులు వారినీ, కాటికాపరినీ నజరానాలతో సంతృప్తి పరచారు.

‘రామకృష్ణ చనిపోయినా అదృష్టవంతుడేరా, అతని దినాలను పిల్లలు చాలా బ్రహ్మాండంగా చేసింద్రు.”

“అవున్రా మనూర్ల ఇంత బాగా ఎవరికీ జరుగలే.”

“ఊరంచున దొడ్డికాడ తండ్రికి పెద్ద బిందాసం కట్టించి, చుట్టూ పూలతోట పెడ్తారంట”

“అస్థికల్ని నదిల కలుపనీకె అందరు బీచుపల్లికి పోతుంటే వీళ్లు మాత్రం తండ్రి అస్థికల్ని విమానంల తీస్కపోయి కాశీలో కలిపొస్తరంట”

ఇలా ఊరిలోని చాలామంది రామకృష్ణ కర్మకాండ గురించి అబ్బురంగా చెప్పుకుంటున్నారు.

కర్మకాండ ఆర్భాటాన్ని చూస్తూ, ఊరి వాళ్ల పొగడ్తల్ని వింటూ ఉన్న శివశంకర్‌కు మాత్రం ఆ తతంగం ఏమీ సంతృప్తిని కలిగించకపోగా బాధనే రగిల్చింది. ఆ సందడిలో అతడిని పట్టించుకోలే

దెవ్వరు. రామకృష్ణ ఫోటో దగ్గరికి క్యూలో వెళ్లి మనస్ఫూర్తిగా శ్రద్ధాంజలి ఘటించి భోంచేయ కుండానే ఇంటికి తిరిగి వచ్చాడు.

ఆ రాత్రి అతనికి రోజులానే కలలో రామకృష్ణ మొహం ప్రత్యక్షమయింది. తనకింత ఘనంగా కర్మకాండ జరిగిందన్న సంతోషం ఆ మొహంలో ఏ కోశానా లేదు. పైగా రోజు కన్నా దిగులు మోతాదు కాస్త ఎక్కువగానే ఉంది.

ఆ తరువాత మూడు రోజులపాటు శివశంకర్ కలలో రామకృష్ణ అదే దిగులు మొహంతో కనిపించాడు.

* * *

దినాలైన మూడు రోజుల తరువాత కాశీకెళ్లిన రామకృష్ణ కొడుకులిద్దరు తిరిగి వచ్చారని తెలిసింది శివశంకర్‌కు.

ఆరోజు మధ్యాహ్నం శివశంకర్ పాఠశాలలో ఉండగా రామకృష్ణ పెద్ద కొడుకు నుండి ఫోన్ వచ్చింది.

“మామా స్కూలు నుండి వచ్చినంక సాయంత్రం మా ఇంటికి రావాల్నే. తాత విషయం మాట్లాడాలే. ఆయినే నిన్ను పిలువనంపమంటున్నడు.”

“సరే, అయిదు గంటలకల్లా వస్తానులే” అన్నాడు శివశంకర్. అప్పటి నుండి అతని మనసులో నారాయణ గురించిన ఆలోచనలే రాసాగాయి.

‘నిజమే కదా, ఆ ముసలాడిని ఇప్పుడేం చేస్తారు. ఎవరి దగ్గరుంచుకుంటారు. ఇన్ని రోజులుగా తనీ విషయం గురించి ఎందుకు ఆలోచించలేక పోయాడు?’ అని తనలో తనే మథనపడ్డాడు.

పాఠశాల ముగిసిం తరువాత ఇంటికి చేరుకొని మొహం కడుక్కొని టీ తాగి, భార్యకు విషయం చెప్పి రామకృష్ణ ఇంటికి బయలుదేరాడు.

అతనక్కడికి చేరుకునేసరికి నారాయణ ఉన్న అరుగుపైనే రామకృష్ణ ముగ్గురు పిల్లలతో బాటు ఇద్దరు అక్కలూ వాళ్ల భర్తలూ కూడా సమావేశమై ఉన్నారు.

అతడు వెళ్లి నారాయణ మంచం ప్రక్కనే కింద కూర్చున్నాడు.

“తాతను ఒక్కన్ని ఈ ఇంట్లో ఉంచలేం. మా ఇండ్లళ్లో మాతోని ఉంచుకోనీకె మాకు వీలుపడదు. అందుకే హైదరాబాద్ దగ్గర ఓల్డేజ్‌హోంల ఉంచు దమను కుంటున్నం మామా” అన్నాడు రామకృష్ణ పెద్దకొడుకు.

“అవున్రా శేఖరూ, నాయనను మా దగ్గరన్నా ఉంచుకుందమనుకుంటే మాకు సేతగాకుండయింది. మాకే ఒకరు చెయ్యాలి.” అంది రామకృష్ణ పెద్దక్క.

వాళ్ల మాటల్ని బట్టి, అతనక్కడికి వెళ్లేసరికే చర్చలు జరుపుకొని ముసలాయన గురించి వారు నిర్ణయం తీసుకున్నట్లుంది.

అందుకు ఏమని జవాబివ్వాలో అర్థంగాక ‘నిజమే కదా’ అన్నట్లుగా తలపంకించాడు.

“కాని తాతనేమో ఈడనే ఉంట అంటున్నాడు. బయట ఎక్కడా ఉండదంటా. ఓల్డేజీ హోంలంటే ఇప్పుడు అప్పట్లాగ కాదు. చాలా నీటుగా ఉంటు న్నాయి. ఇంట్ల మనకన్నా వాళ్లే బాగ చూసుకుంటారు. నీవు తాతకు నచ్చజెప్పు మామా” అన్నాడు రామకృష్ణ చిన్న కొడుకు.

తలతిప్పి నారాయణ వంక చూశాడు శివశంకర్. ఒక్క క్షణం దేహంలో గగుర్పాటు కలిగినట్లుగా అనిపించిందతనికి. ఎందుకంటే ఆ ముసలాయన మొహంలో తనకు రోజూ కలలో కనిపించే రామకృష్ణ మొహంలోని దిగులే కనిపిస్తోంది.

“నన్నేడికో తీస్కపోయి పడేయవద్దని నీవయినా, సెప్పురా శంకరూ. నాకీ ఇంట్లనే ఉండి ఈడ్నే సావాల నుందిరా. నన్నిక్కడినే ఉంచమని సెప్పురా” అంటూ కన్నీరు కారుస్తూ, బలహీన స్వరంతో అంటూనే రెండు చేతులెత్తి అందరికీ నమస్కారం చేయబోయాడు.

శివశంకర్ గభాలున లేచి నారాయణ చేతుల్ని “వద్దు వద్దంటూ” పట్టుకున్నాడు.

శివశంకర్‌కు ఏం మాట్లాడాలో తోచడం లేదు. పక్కన ముసలాయన చిన్నగా రోదిస్తూనే ఉన్నాడు.

“నే నీన్నే సస్తరా, నే నీన్నే సస్తరా “ అని దీనంగా వేడుకుంటున్నాడు.

“పొద్దు గాల్నుంచి ఇట్లనే ఏడుస్తున్నాడు” అంది నారాయణ చిన్న కూతురు, రామకృష్ణ చిన్నక్క.

శివశంకర్ మనసంతా గందరగోళంగా తయారయింది. ముసలాయన వేదన చూస్తుంటే కడుపు తరుక్కుపోతూంది. ఓ రెండు మూడు నిమిషాల వరకు పరి ష్కారం గురించి ఆలోచించాడు.

ఉన్న పళంగా ఈ ముసలాయన్ని ఓల్డేజీ హోంకు పంపకుండా తాత్కాలికంగా నైనా ఉపశమనం కలిగించాలి, అనే నిర్ణయానికి వచ్చాడతడు. ఆ నిర్ణయం బాగుంటే దాన్నే కొనసాగించవచ్చు ననుకున్నాడు.

“ఓల్డేజ్ హోం వారు నెలకు ఎంత తీసుకుం టారు?” అని రామకృష్ణ పెద్దకొడుకు వైపు తిరిగి అడిగాడు శివశంకర్.

“ఇరవై వేల పైనే అవుతుంది మామా, మేమిద్దరం అన్నదమ్ములం చెరి సగం పెట్టుకుందమను



వినాయక చవితి శుభాకాంక్షలు

కుంటున్నాం”

‘మామ ఇష్టం ప్రకారం ఇక్కడే ఉంచుదాంరా అందుకు నేనిద్దరు మనుషుల్ని మాట్లాడతాను. వంట చేయడానికి ఓ ఆడమషీ, పగటిపూట స్నానం చేయించడానికి, రాత్రిపూట తోడుగా పండుకోవ డానికి ఓ మగమనిషినీ మాట్లాడతాను. ఆ ఇద్దరికీ ఈ ఇరవై వేలు సరిపోతాయి. నేను రోజూ సాయంత్రం ఇక్కడికి వచ్చి మామను చూసుకుంటా. మామ బాధ్యత ఇక నాకొదిలేయండి” అన్నాడు శివశంకర్ చిరునవ్వుతో.

సమస్య తీరిందని అందరూ హాయిగా నిట్టూర్చి అతనికి కృతజ్ఞతలు తెలిపారు.

ముసలాయనకు కన్నీరు ఆగిపోయి వెలుగురేఖ మెరిసింది. శివశంకర్‌ను దీవిస్తున్నట్లుగా చేతిని పైకెత్తి చిరునవ్వు నవ్వాడు.

ఇంటికి తిరిగి వస్తున్న శివశంకర్‌కు మనసు లోంచి ఏదో భారం దిగిపోయినట్లుగా హాయిగా ఉంది. ఇంటికి చేరుకొని భార్యకు తను తీసుకున్న నిర్ణయం గురించి చెప్పాడు.

“మంచి పనిచేసినావు. ఎప్పుడయినా వంటామె రాకుంటే నేను వండి పెద్దాయనకు పంపిస్తానులే” అతని నిర్ణయాన్ని మెచ్చుకుంటూనే తన సహకారం వెల్లడించిందామె.

ఆ రాత్రి కలలో శివశంకర్‌కు రామకృష్ణ కనిపించాడు. అప్పుడతని మొహంలో ఇన్నాళ్ల నుండి కనిపించిన దిగులు లేదు. పైగా స్నేహితుని వంక కృతజ్ఞతగా చూస్తున్నట్లుగా ఉంది. అంతకు నుంచి కళ్లలో తృప్తితో కూడిన శాంతి కూడా కనిపించింది శివశంకర్‌కు.

ఆ మరునాటి రాత్రి నుండి శివశంకర్‌కు కలలోకి రామకృష్ణ రావడం మానేశాడు. ★

‘మామ ఇష్టం ప్రకారం ఇక్కడే ఉంచుదాంరా అందుకు నేనిద్దరు మనుషుల్ని మాట్లాడతాను. వంట చేయడానికి ఓ ఆడమషీ, పగటిపూట స్నానం చేయించడానికి, రాత్రిపూట తోడుగా పండుకోవ డానికి ఓ మగమనిషినీ మాట్లాడతాను. ఆ ఇద్దరికీ ఈ ఇరవై వేలు సరిపోతాయిల. నేను రోజూ సాయంత్రం ఇక్కడికి వచ్చి మామను చూసుకుంటా. మామ బాధ్యత ఇక నాకొదిలే యండి” అన్నాడు శివశంకర్ చిరునవ్వుతో. సమస్య తీరిందని అందరూ హాయిగా నిట్టూర్చి అతనికి కృతజ్ఞతలు తెలిపారు.



దేశ విభజన గాయాలు 78 సంవత్సరాలైనా భారత్‌ను వెంటాడుతూనే ఉన్నాయి. బ్రిటిష్ పాలకుల కుట్రతో ఏర్పడిన పాకిస్తాన్ భూతంతో నిత్యం సమస్యలు ఎదుర్కొంటున్నాం. పాలకుల దమనకాండతో తూర్పు పాకిస్తాన్‌లో తిరుగుబాటు చేసిన వారికి చేదోడుగా నిలిచి బాంగ్లాదేశ్ ఏర్పాటులో క్రియాశీలపాత్ర పోషించాం. పాకిస్తాన్ చీలిపోవడంతో ఆ దేశం బలహీన పడుతుందనే మన పాలకుల అంచనాలు తప్పాయి. మతతత్వంతో బాంగ్లాదేశ్ కూడా పాకిస్తాన్‌కు ఏ మాత్రం తీసిపోని విధంగా భారత్‌ను తరచూ చికాకుపరుస్తూనే ఉంది. అయినా ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా సెక్యులర్ పేరుతో కొనితెచ్చుకున్న ముసుగుతో మనల్ని మనమే ద్రోహం చేసుకుంటూ నష్టపోతున్నా, స్పందించాల్సిన సమయంలో కూడా నిమ్మకు నీరెత్తినట్టు ఉంటున్నాం. ఎవరో ఏదో అనుకుంటారని అనవసర సహనంతో చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నాం.


షేక్ హసీనా

# బాంగ్లా అల్లర్ల లక్ష్యం

**బాం**గ్లాదేశ్‌లో ఇటీవల జరుగుతున్న పరిణామాలను ఎవరికి తోచిన విధంగా వారు విశ్లేషించు కుంటున్నారు. ప్రజలు తిరుగుబావుట ఎగురవేశారని, ముఖ్యంగా విద్యార్థి, యువత ఆగ్రహానికి దేశ ప్రధాని షేక్ హసీనా కట్టుబట్టలతో దేశం విడిచి పలాయనం చిత్తగించారని మేధావులుగా చెప్పుకునే వారు దీన్నో విప్లవంగా అభివర్ణిస్తున్నారు. నిరుద్యోగంతో అల్లాడు తున్న యువత వీధుల్లోకి వచ్చి ప్రభుత్వాన్ని పడ గొట్టారని, దీన్నో చారిత్రాత్మక ఘట్టంగా కీర్తిస్తున్నారు. మరికొందరు మరో అడుగు ముందుకేసి ప్రజా వ్యతిరేకత పరాకాష్టకు చేరితే ఇలానే జరుగుతుందని, పదేళ్లుగా అధికారంలో ఉండి మూడో పర్యాయం ప్రధాని బాధ్యతలు చేపట్టిన మోదీ ప్రభుత్వానికి కూడా ఇది ఒక హెచ్చరికలాంటిదని విపరీత భాష్యం చెబుతున్నారు. అక్కడ జరిగిన ఘటనలు, ఉ ద్యమాలు, విప్లవాలను వారి అంతర్గత విషయాలుగా భావించి ఒక సరిహద్దు దేశంగా మనం గమనిస్తూ ఉంటే సరిపోతుంది. అయితే అంతిమంగా అక్కడి హింసాత్మక ఘటనలకు మతం రంగు పులిమి ముఖ్యంగా హిందువులే లక్ష్యంగా సాగుతుండడంతో భారతదేశం ఆందోళన పడాల్సిన పరిస్థితులు ఏర్పడు తున్నాయి. అంతేకాక భారత్‌పైన కక్షగట్టిన విదేశీ శక్తులు బాంగ్లాదేశ్‌ను మనకు వ్యతిరేకంగా ఒక పావుగా వాడుకుంటున్నాయి.

బాంగ్లాదేశ్‌లో పరిణామాలు ఉద్యమంగా రూపాంతరం చెందడం నాణానికి ఒక వైపు మాత్రమే. అదే నాణానికి మరోవైపు మతతత్వ పైశాచికం కనిపిస్తుంది. బాంగ్లాదేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వారికి కల్పిస్తున్న 30 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ప్రారంభమైన ఉద్యమం పలు మలుపులు తిరిగింది. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని రిజర్వేషన్లను ఐదు శాతానికి తగ్గించడంతో పరిస్థితులు కుదుటపడ్డట్టు కనిపించినా అది తాత్కాలికమే అయింది. మన మేధావి వర్గం వారు చెబుతున్నట్టు అది నిరుద్యోగ ఉద్యమం అయితే సుప్రీం కోర్టు తీర్పు అనంతరం వాతావరణం చక్కబడాలి. దీనికి భిన్నంగా హింసాత్మక ఘటనలు రెట్టింపయ్యి ప్రధానిని గద్దె దింపడమే లక్ష్యంగా సాగింది. దీన్ని కూడా సమర్థించే వారున్నారు. షేక్ హసీనా నియంతృత్వ పాలన సాగించారని, ప్రతిపక్షాలను అణిచేశారని, ప్రత్యర్థి నేతలను జైలుపాలు చేశారని, ఎన్నికల్లో అవినీతికి పాల్పడ్డారని, దీనికి నిరసనగా ప్రజాగ్రహం పెల్లుబికిందని చెబుతున్నారు. అవామీలీగ్ కార్యకర్తలను, మైనార్టీలైన హిందువులను లక్ష్యంగా చేసుకొని హింసాత్మక దాడులు చేశారు. రాజకీయ దాడులకు పాల్పడ్డారు. అంటే ఇది ఫక్తు రాజకీయ లక్ష్యంతో జరిగిన అల్లర్లే. షేక్ హసీనా నేతృత్వంలోని అవామీలీగ్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ఆ దేశ ప్రతిపక్షాలకు సైన్యం, విదేశీ శక్తులు తోడయ్యాయి. ఇందులో విద్యార్థులు పావుగా మారారు. అమాయక హిందువులు బలయ్యారు.

బాంగ్లాదేశ్‌లో జరిగిన ఘటనలు వారి అంతర్గత విషయం అని వదిలేయడానికి ఏ మాత్రం వీలులేదు. ఆ దేశంలో దీర్ఘకాలికంగా కొనసాగుతున్న




అవామీలీగ్ ప్రభుత్వం భారతదేశం పట్ల సానుకూలంగా వ్యవహరిస్తుందని కొన్ని విదేశీ శక్తులు కక్షగట్టాయి. ఇప్పటికే చైనా, పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలు దెబ్బతినడంతో నరేంద్ర మోదీ సర్కారు నయానో, భయానో బాంగ్లాదేశ్‌ను దారిలోకి తెచ్చుకొని మరో దేశం పక్కలో బల్లెంలా తయారవ్వ కుండా చూసుకుంది. షేక్ హసీనా భారత్‌తో సత్సంబంధాలు కొనసాగిస్తుండడంతో ఆధిపత్యం చెలాయించేందుకు కాచుకుని కూర్చున్న చైనా భారత్‌ను ఏమీ చేయలేక బాంగ్లాదేశ్‌లో అనిశ్చితికి తెరలేపింది. ఇటీవల చైనా పర్యటనకు వెళ్లిన షేక్ హసీనా భారత దేశానికి వ్యతిరేకంగా ఉండాలనే ఆ దేశ ఒత్తిడిని తట్టుకోలేక మధ్యలోనే తిరుగు పయనమయ్యారు. దీంతో బాంగ్లాదేశ్‌లో తన చెప్పు చేతుల్లో ఉండే ఒక బలహీనమైన ప్రభుత్వం

# భారత్

ఉండాలనే లక్ష్యంగా చైనా అక్కడ రిజర్వేషన్ల ఉద్యమాన్ని పావుగా వాడుకొని అల్లర్లను ప్రేరేపించింది.

మరోవైపు జమ్ము కశ్మీర్ ప్రాంతం నుండి మన దేశంలోకి నిత్యం ఉగ్రవాదులను పంపించే పాకిస్తాన్‌కు మోదీ పాలనలో కట్టడి కావడంతో ప్రత్యామ్నాయంగా బాంగ్లాదేశ్ నుండి భారత్ ఈశాన్య ప్రాంతాల నుండి టెర్రరిస్టులను పంపాలనే కుట్రకు తెరదీసి, బాంగ్లాదేశ్‌లో అశాంతిని రగల్చి ఉద్యమం ముసుగులో పాకిస్తాన్‌కు చెందిన ఐఎస్ఐ ఉగ్రవాదులను ప్రోత్సహించింది. భారత్‌పై కక్షతో




పాటు బాంగ్లాదేశ్‌ను కూడా తమ చెప్పుచేతల్లో ఉంచుకునేలా పాకిస్తాన్ ఉద్యమాన్ని ఉసిగొల్పింది. ఇక ప్రపంచంలో ఎక్కడైనా ఆధిపత్యం కోసం పాకులాడే అమెరికా బాంగ్లాదేశ్‌లో ఒక వ్యూహాత్మక స్థావరాన్ని ఏర్పాటు చేసుకోవాలనే యోచనతో 3 చదరపు మీటర్ల విస్తీర్ణం ఉండే సెంట్ మార్టిన్స్ ద్వీపంపై కన్నేసింది. ఇక్కడ సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని ఏషియాలో చైనాతో పాటు భారత్‌ను కూడా బెదిరించాలని చూసింది. ఇందుకు షేక్ హసీనా సానుకూలంగా లేకపోవడంతో కక్ష పెంచుకున్న అమెరికా కూడా అక్కడ ప్రభుత్వ కూల్చివేతకు తనవంతు సాయం చేసింది. అందుకే పదవి కోల్పోయిన షేక్ హసీనా అమెరికాకు లొంగుంటే తన ప్రభుత్వం పడిపోయేది కాదని నర్మగర్భంగా వ్యాఖ్యానించారు.

ఈ పరిణామాలన్నింటినీ గమనిస్తే షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడంలో భారతదేశ వ్యతిరేక శక్తులు ఎంత క్రియాశీలంగా పనిచేశాయో తెలుస్తుంది. ఉద్యమం చేపట్టిన యువతను పక్కదారి పట్టించి షేక్ హసీనా ప్రభుత్వాన్ని పడగొట్టి తమ చేతిలో కీలుబొమ్మగా ఉండే ప్రభుత్వం ఏర్పడాలని విదేశీ శక్తులు బంగ్లాదేశ్‌లో కుట్రలు చేశాయి. దేశం విడిచి భారత్‌కు వచ్చిన షేక్ హసీనా అమెరికా, బ్రిటన్ దేశాలకి వెళ్లాలని కోరుకుంటున్నా ఆ దేశాలు అనుమతులు ఇవ్వకపోవడమే ఇందుకు ఉదాహరణ.

పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ సంస్థ ఐఎస్ఐ బాంగ్లాదేశ్ అల్లర్లకు మతం రంగు పులిమి హిందువులపై జిహాదీలను రెచ్చగొట్టింది. హిందూ వ్యతిరేక భావజాలాన్ని ప్రేరేపించి సనాతన ధర్మాన్ని అనుసరించే హైందవుల ఇళ్లపై, దేవాలయాలపై దాదాపు 200కు పైగా దాడులు జరిగాయి. ప్రధానంగా 30 శాతంకు పైగా హిందువులు ఉండే 4 జిల్లాలతో కూడిన సిరిగురి కారిడార్‌లో అధికంగా దాడులు జరిగాయి. హిందూ ప్రజాప్రతినిధులను వెంబడించి హత్య చేశారు. అక్కడి అల్లర్లు నిజంగా నిరుద్యోగంతో రగిలిన కడుపు మంట ఉద్యమమే అయితే హిందువుల లక్ష్యంగా దాడులు ఎందుకు జరిగాయి? అవి మతతత్వ దాడులు కావని మన సెక్యులరిస్టులు హిందువులను రక్షించిన ముస్లింలు అంటూ ఒకటి అర ఉదాహరణలను పతాక శీర్షికలుగా చేర్చి మనల్ని వంచిస్తారు కానీ ఈ ఘటనలు ఎందుకు జరిగాయి? వీటి వెనుక ప్రేరేపితులు ఎవరు అని మాత్రం విశ్లేషించరు. తెలిసినా మన లౌకికతత్వం పొరలు కళ్లను కప్పేస్తాయి. చివరికి మన బుజ్జగింపు రాజకీయాలతో దాడులను ఖండించే ధైర్యం కూడా లౌకికవాదులు చేయకపోవడం మన దౌర్భాగ్యం.

కట్టుబట్టలతో శరణార్థిగా వచ్చిన షేక్ హసీనాకు ఆశ్రయం ఇవ్వడాన్ని కూడా అసదుద్దీన్ ఓవైసీతో పాటు కొందరు కుహనా సెక్యులరిస్టులు తప్పుపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లో, అస్సాం, హైదరాబాద్‌లో, దేశంలో ఇతర ప్రాంతాలలో అక్రమంగా చొరబాటుదారులుగా వచ్చిన బాంగ్లాదేశీయులకు, రొహింగ్యాలకు ఆశ్రయం కల్పించాలని డిమాండ్ చేసే వీరు ప్రాణభిక్ష కోసం వచ్చిన మహిళకు ఆశ్రయం ఎందుకిచ్చారని ప్రశ్నించడం వీరికే చెల్లింది. వీరు ఓట్లే లక్ష్యంగా ఎంతమంది అక్రమ చొరబాటుదారులకు దొంగ గుర్తింపు కార్డులిప్పించారో, చొరబాటుదారులతో హైదరాబాద్ నగర శివార్లలో ఎన్ని అక్రమ కాలనీలు వెలిశాయో మన భాగ్యనగరంలో ఎవరిని అడిగినా చెబుతారు. తన ఇంటిపై దాడి జరుగుతుందని వార్త తెలిసిన హసీనా భారత్‌కు పారిపోయి వచ్చారు. అనంతరం అల్లరి మూకలు ఎంత దారుణంగా ఆమె ఇంటిపై దాడులు చేశాయో బహిరంగ రహస్యమే. ఇది కూడా



**వినాయక చవితి శుభాకాంక్షలు**

ప్రజా ఉద్యమమే అని అంటారేమో మన మేధావులు. ప్రాణాపాయంతో శరణు కోరి వచ్చిన వారికి రక్షణ ఇవ్వడం కూడా తప్పేనా? ఒకవేళ ఆమె రాకను నిరాకరించి ఉంటే భారత ప్రభుత్వం అమెరికా ఒత్తిడికి లొంగి ఒక మహిళకు కనీస రక్షణ ఇవ్వలేదని వీరే విమర్శిస్తారు.

మరోవైపు ప్రజావ్యతిరేకత కట్టలు తెచ్చుకుంటే భవిష్యత్‌లో భారత్‌లో కూడా ఇలాంటి ఉద్యమాలు పుడతాయని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. అసలు భారత్‌కు బాంగ్లాదేశ్‌కు పోలికేంటో వారికే తెలియాలి. హసీనా నియంతలా వ్యవహరిస్తూ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించే వీరు కర్ణాటక, తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడాన్ని, ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో 'ఇండి' కూటమికి చెప్పుకోదగ్గ ఫలితాలు రావడాన్ని ఎలా సమర్థించుకుంటారు? ఒకవేళ మోదీ ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తే ఈ ఫలితాలు వచ్చేవా? వీరి బాంగ్లాదేశ్‌లో ఉన్నట్టు ఇక్కడ కూడా సైనిక పాలనను సమర్థిస్తారా?

బాంగ్లాదేశ్‌లో జరుగుతున్న ఘటనలు పైకి ఒక ప్రజా ఉద్యమంలా కనిపించినా అంతర్గతంగా అనేక శక్తులున్నాయి. ముఖ్యంగా భారత వ్యతిరేక శక్తులు మన దేశాన్ని లక్ష్యంగా చేసుకొని ఈ అల్లర్లను అస్త్రంగా వాడుకుంటున్నాయి. మతోన్మాద శక్తులు హిందువుల లక్ష్యంగా జిహాదీ దాడులు చేస్తున్నాయి. ప్రత్యేకించి మనకు వ్యతిరేకంగా ఇన్ని శక్తులు కూడగట్టుకొని ఉద్యమం పేరుతో అల్లర్లను ప్రేరేపిస్తున్నా మన దేశంలోని రాజకీయ పార్టీలు, మేధావులు దీన్ని ఒక ఉద్యమంగా సమర్థించడం, అదే సమయంలో హైందవులపై దాడులను ముక్త కంఠంతో ఖండించకపోవడం వారి అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట.




**ఐ.వి.మురళీ కృష్ణ శర్మ**
సీనియర్ జర్నలిస్ట్



# గీత రాణి..

'కిసాన్‌రాణి' ఈ పేరు విన్నారా? 'అమ్మా! నొప్పులే' పాడిందెవరో తెలుసా? ఈ రెండింటికీ సమాధానాలు 1942 నుంచి 1952 దశాబ్ద మధ్యకాలంలో లభిస్తాయి. తానొక నేపథ్య గాయనీమణి. ఒక్క తెలుగులోనే కాదు; తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, బెంగాలీ భాషల్లోనూ పాడారు. విదేశీ జాతీయగీతం (శ్రీలంక) ఆలాపించింది కూడా ఆమె! మొత్తంమీద పుష్కరకాలంపాటు పాటలే పాటలు. ఎన్ని వందల సంఖ్యల్లో గానం చేశారో ఇప్పటికీ లెక్కకి అందదు. అవిశ్రాంతంగా సంగీత సేవ. గాయనిగా, స్వరకర్తగా, శిక్షకురాలిగా, విశ్లేషకురాలిగా ఎంతగానో అనుభవం గడించిన జీవితం తనది. దాదాపు 75 సంవత్సరాల జీవనకాలం. ఆమె పుట్టింది సెప్టెంబరు నాలుగున. అది 1942.

ఒక చిన్నారికి పరీక్షల భయం పట్టుకుంది. పాఠాలు రాలేదుకానీ పరీక్షలు వచ్చేశాయ్! ఏం చేయాలి మరి? ఎలాగైనా పరీక్షలు ఎగ్గొట్టాలని... కడుపునొప్పి వచ్చిందని నాటకమాడటమే నటన! గీత అంశం. 'ఫస్టుక్లాసులో ప్యాసవుదామని పట్టుబట్టి నే పాఠాల్ చదివితే – పరీక్ష నాడే పెట్టుకున్నదే, బడికెట్లా నే వెళ్లేదే' అనడంతో... 'బాబూ లేవరా! ఈ మందూ తాగరా! నువ్ బాగుంటే మాకు చాలురా! నిక్షేపంగా ఇంటనుండరా' అంటారు పెద్దవాళ్లు. ఆ పాటను పాడిన ముగ్గురిలో కె.రాణి ఉన్నారు, కిసాన్ రాణి అన్నమాట. అది 1952వ సంవత్సరం (1942 ప్లస్ 10). అంటే – ఆ పాట పాడేటప్పటికి రాణికి పదేళ్లు! ఇదే సెప్టెంబర్ ఐదున సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు. సాక్షాత్తు ఆయన ముందే ప్రదర్శన ఇచ్చిన ఘనత ఆమెది. ఇలా రికార్డు స్థాయి విజయాలనేకం ఆమెనే ఏరికోరి వరించాయి. ఎన్ని ప్రత్యేకతలున్నా 'నేను సాధించాల్సింది ఇంకెంతో ఉంది' అనడమే ఆమె వినమ్ర తత్వానికి ఉదాహరణ.

శరత్ సాహిత్యంలో విశిష్టం, విలక్షణం 'దేవదాసు'. ఆ చిత్రంలో తెలుగు, తమిళం, రెండింటా పాటతో రాణి ఖ్యాతి జాతీయస్థాయికి చేరుకుంది. 'అంతా భ్రాంతియేనా, జీవితానా వెలుగింతేనా' అని విషాద గీతం. ఇందులో 'మనసీయగ లేని నీపై మమతలతో / వంతల పాలై చించించే నా వంతా దేవదా? అనేటపుడు ఆమె గొంతులో పలికిన భావం, నాదం ఎందరికో గుర్తుంటుంది ఇప్పటికీ! వెంటాడుతుంది ఆ స్వరం!

అదే చిత్రంలోని మరో గీతికా శ్రోతల మదిని కదిలిస్తుంది. 'చెలియ లేదూ, చెలిమి లేదూ, వెలుతురే లేదూ' అనేది ఈ పాటలో –

***చెలిమి పోయే చెలువు పోయే నెలవే వేరాయే***
***చేరదీసే సేవచేసే తీరూ కరువాయే! నీ దారే వేరాయె***

అంటున్నపుడు భగ్గుమన్న భగ్నప్రేమ మన గుండెల్నీ మండిస్తుంది.

సంగీత సాహిత్యాల మేళవింపు ఇంత సహజంగా ఉందంటే, అదంతా ఆమె నేపథ్యం. తండ్రిది ఎక్కువగా బదిలీలయ్యే ఉద్యోగం కావడంతో, పలు ప్రాంతాల్లో కొనసాగింది రాణి నివాసం. అందుకే ఆయా చోట్ల మమేకత్వం చోటు చేసుకుంది. ఎన్నెన్నో భాషలు తెలిసే వీలు కలిగించింది.

బాల్యం నుంచీ కళా హృదయమే. స్పందించే మనస్తత్వమే. ఇంట్లో, బయటా కూడా ఎంతగానో పాడుతుండేవారు. వేదికమీద ప్రతిభను చాటే అవకాశాల్ని మరెన్నోమార్లు దొరకపుచ్చుకున్నారు.

స్పష్టమైన ఉచ్చారణ, ప్రస్ఫుటమైన భావ వ్యక్తీకరణ. వీటితో ఎంతోమంది ఆమె స్వరమాధురిని మెచ్చుకునేవారు. మరింతగా పాడి కీర్తిశిఖరం అధిరోహించాలని ఆశీర్వదించేవారు.

వాటి ప్రధాన ఫలితమా అన్నట్లు – బోలెడన్ని అవకాశాలు రాణిని చేర వచ్చాయి. ప్రతీ అవకాశాన్నీ వినియోగించుకోవడం తన అనురక్తి ఫలితం. ఆ పాటలన్నింటినీ వేగవంతంగా పూర్తి కానివ్వడం మరో ప్రత్యేక విశేషాంశం. ప్రధాన పాత్రలెన్నింటికో గళ సహకారం.

సహ గాయనులతో ఎంతో హృదయానుబంధం. పట్టుమని ఎనిమిదేళ్లయినా నిండకుండానే, తెలుగు చలనచిత్రానికి తొలిగా పాడారు రాణి. ఆ మాటకొస్తే, అన్నీ కలిపి నాలుగింటితో శ్రవణానందం కల్పిస్తు న్నారు ఇవాళ్టికి కూడా. అందునా గళ వైవిధ్యంతో!

ఎందరు ఎంతగా ప్రయత్నించినా.... అనుకరించలేనంత. భాషలో స్వచ్ఛత, భావంలో స్పష్టత, శైలిలో ప్రత్యేకత, వ్యక్తీకరణలో సహజ సిద్ధత. వీటన్నింటి కారణంగానే, రాణి గానవాహిని ఈనాటికీ ఎందరెందరినో రంజింప చేస్తోంది.

బాల్య ప్రాయంలోనే ఒకే చిత్రంలో నాలుగు పాటలు పాడారు. అప్పట్లో నేపథ్యాన సహ గాయనీమణులు పి.లీల, సరస్వతి. అది చారిత్రక దృశ్యకావ్యం. యౌవన దశలోనూ 'సంతోషం' అనే చిత్రానికి పలు రీతుల్లో స్వరమధురిమ అందించారు. సహగాయకురాలు పి.సుశీల.

అలాగే–జిక్కీ, జమునా రాణి, ఆర్.బాలసరస్వతీ దేవి, ఏపీ కోమల, మరీ ముఖ్యంగా ఎస్.జానకి, ప్రసిద్ధులు మరెందరితోనో కలసి ఆలాపించారు రాణి. స్వప్నసుందరి, రూపవతి, ధర్మదేవత, కన్నతల్లి, మంజరి, జ్యోతి, చరణదాసి, ప్రజారాజ్యం, మేలు కొలుపు, ధాన్యమే ధనలక్ష్మి, విశాల హృదయాలు... ఇవన్నీ తాను స్వరయాత్ర సాగించిన తెలుగు చిత్రాల్లో కొన్నింటి పేర్లు.

ఘంటసాల, ఎ.ఎం రాజా, మాధవపెద్ది సత్యం, పిఠాపురం నాగేశ్వరరావు, ఇంకా పలువురు విఖ్యాత గాయకులతో గీతాలాపన సాగించిన ఘనత ఆమెది.

తనకు ఇరవై ఏళ్ల ప్రాయాన ఒక మలయాళ చిత్రపరంగా ఎల్ఆర్ ఈశ్వరి

# లలిత బాణి



వినాయక చవితి శుభాకాంక్షలు

సహగాయని. సంగీత శ్రోతలను మైమరపింప చేసిన సందేశాత్మక కథా చిత్రమది. ఎంతో పేరు తెచ్చిపెట్టింది.

ఆకాశరాజు, మాయలమారి, అత్తింటి కాపురం, చిన్నకోడలు, సింగారి, చండీరాణి, పుట్టిల్లు, అంతా మనవల్లే, మా గోపి, నిరుపేదల, ఆడబిడ్డ, వదినగారి గాజులు, మేలుకొలుపు... ఇటువంటి మేటి చిత్రాలు ఉన్నాయని ఈనాటివారికి అంతగా తెలియక పోవచ్చు. కానీ వాటన్నిటికి గాత్ర సంపద అందించి విజయవంతం చేసిన ప్రాముఖ్యత మాత్రం గాయని రాణిదే!

ఈ సెప్టెంబరులోనే కదా వినాయక చవితి మహోత్సవం. ఇదే పేరుతో ఆనాడు వచ్చిన చిత్రంలో మధుర గీతిక వినిపించారు రాణి. ఈ చిత్రమే అటు తర్వాత హిందీ, తమిళంలో కూడా వచ్చింది. 'చిన్ని కృష్ణమ్మ చేసిన' అంటూ మొదలయ్యే తెలుగు పాటను విని తీరాల్సిందే.



***హొయలు గొలుపు వలపు***

***ఆ హొయల లయల పిలుపు...*** (పద మధురి మల పాట)

ఆడుకుందాము రావే జంటగా (స్వర విన్యాసాల గీతిక)

ఈ రెండు గీతాలకీ రచయితలు సముద్రాల సీనియర్, జూనియర్. పాటలు రెండింటినీ తనదైన తీరున పాడి ఆబాలగోపాలాన్నీ మెప్పించడం రాణి గొప్ప తనం, స్వర సామర్థ్యం. ఆమెకే ప్రత్యేకం.

చిత్రం విడుదలైనపుడు ఆమెకి పదహారేళ్ల వయసు. లేత గొంతుతో తను పాడిన విధానం ఎంతోమందిని మురిపించింది.

వందలాది గీతాలతో జైత్రయాత్ర కొనసాగించిన ఆ సుస్వరాన్ని ప్రశంసలెన్నో వరించి వచ్చాయి. నాటి రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఆమెను తమ అధికార నివాసానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. గీతాలాపనను మరోమారు విని 'మీ పాట నవీనతను ఆవిర్కరించింది' అని కొనియాడారు. కానుకలు బహూకరించారు.

స్వాతంత్ర్యం, సంస్కృతి; భారతీయ హృదయం అని ఆయన రాసిన పుస్తకాల్లో ఆ గాయకురాలి ప్రస్తావనలున్నాయి. ఆంధ్రుల చరిత్ర-సంస్కృతి; భారతీయ తత్వశాస్త్రం అంటూ వెలువరించిన వాటిల్లో సంగీత ప్రాధాన్యత ప్రస్ఫుటంగా కనిపిస్తుంది / వినిపిస్తుంది. గీత ఆరాధనకు సంబంధించి – అందులో సత్య స్వరూప దర్శనం లభిస్తుందన్నారు. అంతటి సందర్శనకు మూలం గాత్ర సౌలభ్యమేనన్నది నిర్వివాదం.

పండిత ప్రసిద్ధులైన మోక్షగుండం విశ్వేశ్వరయ్య పలు సందర్భాల్లో సంగీత ప్రశస్తిని చాటి చెప్పారు. ఆ విశదీకరణలో రాణి గాత్రతత్వాన్ని విశ్లేషించడం ఎంతైనా కీలకం. అటువంటి మోక్షగుండం శతాబ్ది ఉత్సవాలకు ఆమెను ఆహ్వానించింది కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం. అనంత గౌరవ మర్యాదలతో విమానం పంపించి సభావేదిక దగ్గరకు చేర్చింది. రాణి గాన సౌరభాన్ని ఆఘ్రాణించి పులకితులైన సంగీత శాస్త్రవేత్తలు ఎందరెందరో.

ఒక కార్యక్రమంలో మాట్లాడినప్పుడు – లలిత కళల గురించిన వ్యక్తీకరణ ఆ గాయకురాలి అంతరంగాన్ని ప్రస్ఫుటీకరిస్తుంది. కళలు అనేకం. మూలం, మూలకం సంగీతమే. సంస్కృతి మొత్తానికీ ఆధారం ఇదే. ఆనంద అనుభూతి సాధకం. సంగీతమనేది కళాత్మక కొలువు. ఇందులో లలిత గీతాలకు ప్రథమ స్థానం. అంటే – భావగీతాలకు లలిత రీతిన బాణీలు సమకూర్చడం. లాలిత్యం, గానయోగ్యం వీటిలో సిద్ధిస్తాయి.

ఓహో బ్యూటీ వంటి పదాలతో విన్యాసాలు సాగించారామె.

ఆంగికం భువనం జయజయ అంటూ సంప్రదాయాన్ని పలికించారు.

ఓలే ఓలే ఇన్నావా అని జానపద స్ఫూర్తినీ నిలబెట్టారు.

యువతీ యువకులు మనమంతానని సందేశం అందించారు.

కాదంటారా, మీరు కాదంటారా అంటూ ప్రశ్నల అస్త్రాలు సంధించారు.

విమల ప్రేమయే జీవనలీల అని సారాంశం బోధించారు.

ఒకటి రెండూ మూడూ అంటూ గణిత సంగీతం సృజించారు.

'రూపాయి కాసులోనే ఉంది' అంటే జీవన వేదాంతం.

'ఎందుకున్నావో మాధవా' అని పలికినపుడు ప్రశ్నార్థకం.

'ఎంచక్కా ఎంచక్కా' పేరిట మాటలతో కదనోత్సాహం.

'డేగలాగ వస్తా, తూనీగలాగ వస్తా' నంటూ మహోత్సాహం.

'కొండమీద కొక్కిరాయి కాలుజారి కూలిపోయె' వాస్తవ చిత్రణం.

ఈ విధంగా ఎన్నెన్నో భావోద్వేగాలను గొంతులో పలికించి శ్రోతల సమాదరణను పుష్కలంగా అందుకున్నారామె.

జాతీయత, భాషా ప్రశస్తి చాటిచెప్పే గీతమాలికల్లో...

అల నల్గాండరు నద్భుతపరచిన పురుషోత్తముడు

ఆంధ్రదేశమా వర్ధిల్లు వర్ధిల్లు

ఎంతో ఆనందం... మరెంతో సంతోషం.

నా జీవితపు మాధురివి ఇల నీవే కదా!

ఇలా ఎన్నెన్నో రీతులను అందించిన రాణి జీవన యానం వైభవోపేతంగా సాగింది. నేపథ్య సంగీత ప్రవంతికి పర్యాయపదంగా మారింది.

భాగ్యనగరంలోనే కుమార్తె ఇంట జీవన సంధ్యా సమయం గడచింది. 'మీరు సింహళ భాషలో ఆలాపించారు. ఉజ్బేక్ భాషలోనూ ప్రావీణ్యం కనబరిచారు. అరుదైన గౌరవాలను అందుకున్నారు. ఇదంతా అవలోకిస్తే ఇప్పుడు మీకు ఏమనిపిస్తుంది' అని పత్రికలవారు అడిగితే; ఆమె ఇచ్చిన ఏకవాక్య సమాధానమే పరమోన్నతం.

**'సంగీతం అంతర్జాతీయ భాష అని నిరూపణ అయింది.'**

ఇదీ గీతారాణి మనోగతం, అంతరంగ తరంగం! ★



**జంధ్యాల శరత్‌బాబు**

**సీనియర్ జర్నలిస్ట్**



'ఆయన కులం ఏదో చెప్పరు. కానీ దేశంలో ఉన్నవాళ్లందరి కులాలు గురించీ కావాలాయనకి. అందాల పోటీలలో ఎస్‌సీలు, ఎస్‌టీలు, ఓబీసీలు కనిపించరెందుకు అంటూ గంభీరంగా ముఖం పెట్టి అడుగుతాడు. ఈయనకి మానసిక ఆరోగ్య పరీక్షలేమైనా అవసరమేమో కదా!' అన్నారు బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ. ఆ మాట నిజమే. ఆ పరీక్షలేవో సాధ్యమైనంత తొందరలో చేయించడం మరీ ముఖ్యం. తివారీ మాట ఎలా ఉన్నా, అందాల పోటీలలో అవకాశం దక్కని బడుగువర్గాలలో మైనారిటీలని, అందునా ముస్లింలని సౌకర్యంగా వదిలేశాడు రాహుల్. ఇక్కడ ఆ వర్గాలు అందాల పోటీలో చేరడం గురించి కాంగ్రెస్ నేత పక్షపాతంతో వ్యవహరించాడని అనుకోవాలా? లేకపోతే ఆ వర్గాల అమ్మాయిలకి అందాల పోటీలో చోటు లేదెందుకని అడిగితే గొడవలైపోతాయనా? ఓట్లు పోతాయనా? ఆయనే చెప్పాలి. కనీసం మానసిక ఆరోగ్యం మీద పరీక్షలు జరిగిన తరువాత అయినా ఈ సంగతి వివరంగా చెప్పాలి.

# ఆ వైద్య పరీక్షలు అ

ఒక విషయంలో మాత్రం యావత్ భారతజాతి మనోజ్ తివారీతో ఏకీభవిస్తుంది. రాహుల్‌గాంధీ మానసిక ఆరోగ్యానికి సంబంధించి వైద్య పరీక్షలు అవసరమే. అదికూడా సాధ్యమైనంత త్వరలో నిర్వహిస్తే అది దేశానికి మంచిది. పౌరు లందరి కులగోత్రాలు ఏమిటో తెలియాలంటున్న రాహుల్, ఆయన కులగోత్రాలు అడిగే సరికి, నేను హర్ట్ అయ్యాను అంటూ బాల బుద్ధి ప్రదర్శిస్తారు. అధికారం లేకపోతే ఆ కుటుంబానికి ఊపిరి సలపదని, ఇప్పుడు రాహుల్ కూడా నీళ్లలో నుంచి బయటపడిన చేపలా విలవిల్లాడిపోతున్నారని మనోజ్ తివారీ వ్యాఖ్యానించారు. ఈ వాచాలత యావత్తూ అధికారం నుంచి దూరంగా ఉండడం వల్ల వెల్లువెత్తుతున్నదే.

తేజేందర్ బగ్గా బీజేపీ యువమోర్చా జాతీయ కార్యదర్శి. ఆయన ఇచ్చిన వివరాలు రాహుల్ కళ్లు తెరిపించాలి. బగ్గా మిస్ ఇండియా పోటీలో నెగ్గిన వారి పేర్లు వెల్లడించారు. అందులో మైనారిటీలు, సామాజికంగా వెనుకబడిన వర్గాలుగా చెప్పే వారి నుంచి కూడా యువతులు ఉన్నారు. అయినా ఇలాంటి ప్రకటనలు ఇచ్చేటప్పుడు కాస్త లోతుగా చదవాలి కదా అంటున్నారు బగ్గా. 21 మంది మిస్ ఇండియా విజేతల పేర్లను బగ్గా బహిర్గతం చేశారు. 'రాహుల్ గాంధీ ఒక అజ్ఞాని. ఒక ప్రకటన ఇస్తే దాని గురించి ముందుగా కాస్త అధ్యయనం చేయాలి. తనకు తానే జనం ముందు నవ్వుల పాలు కాకూడదు. ఇక తప్పేదేముంది! మనమే ఆయనకి నాలుగు అక్షరాలు నేర్పుదాం. మిస్ ఇండియా పోటీలు 1947లో మొదలైనాయి. కొంతమంది మైనారిటీ వర్గాల సోదరీమణులు కూడా విజయం సాధించారు. ఈ విషయం రాహుల్ తెలుసుకోవాలి అన్నారు బగ్గా. ఈ నేపథ్యంలోనే జర్నలిస్ట్, ఎక్స్ యూజర్ అజిత్ భారతి రంజైన చెణుకు విసిరారు. 'నేను గాంధీ కుటుంబీకులు జాబితా తయారు చేశాను. అందులో ఒక్క దళిత్‌గాని, ఒక్క మైనారిటీ గాని లేరు తెలుసా!' అని ఎక్స్‌లో ట్వీట్ చేశారాయన.

రాహుల్ గాంధీ బుద్ధి వికసిస్తున్న తీరుతెన్నులకి, అందులో పొటమరిస్తున్న వేగానికీ దేశం దంగైపో తోంది. ఆయన అందాల పోటీలలో కిరీటాలు దక్కించుకున్న వాళ్ల జాబితా కూలంకషంగా చూశాడట. అందులో ఎస్‌సీలు, ఎస్‌టీలు, ఓబీసీ వర్గాల వాళ్ల ఒక్క పేరూ లేదట. మరొక విషయం కూడా ఆయన కనిపెట్టారు. ఎవర్ని చూసినా దేశంలో క్రికెటర్ల గురించి మాట్లాడతారు. బాలీవుడ్ తారల గురించి మాట్లాడతారు. అంతేతప్ప చెప్పులు కుట్టే వాళ్ల గురించీ, పైపులూ గొడుగులూ అవీ బాగు చేసేవాళ్ల గురించీ మాట్లాడరు. ఆఖరికి మీడియాలో యాంకర్లగా ఉన్నవాళ్లంతా కూడా దేశంలో ఉన్న 90 శాతం వర్గాలకు చెందిన వారు కాదంటున్నారు రాహుల్.

అంటే రాహుల్ గాంధీ ఉద్దేశం మిస్ ఇండియా పోటీలలో, ఎంపికలలో రిజర్వేషన్ ఉండాలనా అని ప్రశ్నించారు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు. సినిమా తారలకీ, ఆటలు ఆడేవాళ్లకీ కూడా రిజర్వేషన్ కల్పించాలని అనుకోవడం రాహుల్ బాలబుద్ధికి నిదర్శనమని ఆయన విమర్శించారు. కొందరు నెటిజన్లు సినిమాలకీ, అందాల పోటీలకీ కూడా కులాలనీ, మతాలనీ అంటగట్టకు మహాప్రభో అంటూ రాహుల్‌ని వేడుకున్నారు. అందాల పోటీలలో నడిచేవాళ్లనీ, క్రీడా పోటీలకు వెళ్లే వాళ్లనీ ప్రభుత్వాలు ఎంపిక చేయవు అంటూ ప్రతిపక్ష నేత అజ్ఞానాన్ని ఎత్తి చూపారు కిరెన్. అసలు అందాల పోటీలు అనేవి ప్రైవేటు వ్యక్తులు నిర్వహించు కుంటారన్న సంగతి రాహుల్‌కు తెలుసునా అన్న రీతిలో కిరెన్ ప్రశ్నించడం సబబే. 2016 నుంచి కూడా రాహుల్ మానసిక స్థితి ఎడల బీజేపీ వారికి గుబులు ఉంది. బీజేపీ నాయకుడు శ్రీకాంత్ శర్మ ఆనాడు చాలా అనుమానాలు వ్యక్తం చేశారు. నోరు విప్పితే నరేంద్ర మోదీ మీద విరుచుకు పడడం, పార్లమెంట్ సమావేశాలంటే పారిపోవడం ఇవన్నీ మతి స్థిమితం కోల్పోయిన రాహుల్ చేస్తున్న పనులేనని ఆనాడే బీజేపీ నిర్ధారించింది. చర్చ

జరగాలని దేశ విదేశీ వేదికల మీద నోరు పారేసుకుంటాడు. తీరా చర్చకు సిద్ధమంటే మాత్రం పార్లమెంట్ వైపు కూడా చూడడు. మోదీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తాడు. ఏవీ రుజువులు అని అడిగితే నీళ్లు నములుతాడు. ఇప్పటి బీజేపీ నేతలు ఏమంటున్నారంటే, రాహుల్‌నే కాదు, ఆయన వందిమాగధులనీ, సన్నిహిత మిత్ర బృందాన్ని కూడా పనిలో పనిగా పిచ్చాసుపత్రిలో పరీక్షల కోసం చేర్పిస్తే ఒక పని పూర్తవుతుందని అంటున్నారు.

అసలు రాహుల్ గాంధీ కుల గణన నినాదంలో ప్రయోజనం ఏమిటి అని అడుగుతున్నారు ఎన్నికల విశ్లేషకుడు, జన సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్. సరే, కులగణన వరకు అంగీకరిద్దాం. కానీ దానితోనే పేదరికం పరారైపోతుందంటూ రాహుల్ చెబుతున్న మాట మాత్రం ఏమాత్రం ఆధారం లేదనిదని ప్రశాంత్ కిశోర్ విమర్శించారు. ఆరు

# వసరమేమో!

దశాబ్దాలు పాలించారు కదా, పేదరికం గురించి మీ కుటుంబానికి అప్పుడు ఎందుకు గుర్తుకు రాలేదు అని కూడా అడిగారాయన. తెల్లారి లేస్తే కులగణన అంటూ పలవరించే రాహుల్, కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణలలో ఆ గణనేదో చేసి చూపించాలని, దానితోనే పేదరికం ఎంత వేగంగా పారిపోతుందో నిరూపించాలని కూడా ప్రశాంత కిశోర్ సవాలు విసిరారు.

రాహుల్ ప్రతి విషయాన్ని కులం కోణంతోనే చూస్తున్నారని పైకి అనిపించినా , అంతకు మించిన ఉద్దేశమే ఆయనకు ఉంది. భారతీయ సమాజాన్ని చీల్చివేయడమే ఆయన ఉద్దేశం. కాకపోతే, అందాల పోటీలకీ, సినిమాలకీ, ప్రభుత్వాలకీ సంబంధం ఏమిటి? అందుకే ఈ దేశ ప్రతిపక్ష నేత బాలబుద్ధి మరీ కురచగా ఉందని బీజేపీ నేతలు విమర్శిస్తే తప్పేమిటి? ఆగస్ట్ 24న ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన పార్టీ కార్యక్రమంలో ఈయన ఇలాంటి అమూల్యమైన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. దేశ ప్రజలని జడిపించారు. అంతిమంగా ఆయన మానసిక స్థితి మీద ఆయనే జాతికి అనుమానాలు రేపారు.

ఎంత అబద్ధమో చూడండి! అందాల పోటీ కిరీటాలు దక్కించుకున్న వాళ్ల జాబితా ఆయన చాలా శ్రద్ధగా చదివాడట. దుర్భిణ వేసి చూసినా అందులో ఎస్‌సీ, ఎస్‌టీ, ఓబీసీ మహిళ పేరు కనిపించనే లేదట. ఇప్పుడు అందాల పోటీలో రిజర్వేషన్ ఉండాలన్నట్టు మాట్లాడుతున్న రాహుల్ రేపు సినిమా రంగానికి కూడా వాటిని వర్తింపచేయాలని అడిగినా అడగొచ్చు. కానీ రాహుల్‌కు తెలియని విషయాలు చాలా ఉన్నాయి. అందాల పోటీ అనేది అందరికీ ప్రయోజనం చేకూర్చేది కాదు. అందరి అభిరుచి అసలే కాదు. పైగా అందులో ఆత్మ గౌరవం విషయం ఉందని వాదించే వారూ తక్కువేమీ కాదు. అందాలను ఆరబోయడం ఆత్మగౌరవం లేకపోవడమేనన్న వాదన బలంగా ఉంది. అందాల పోటీల ర్యాంప్ మీదకు రాకుండా రాహుల్ మైనారిటీలను ఎందుకు మినహాయించారు? దీనికి ముందు సమాధానం చెప్పాలి.

రాహుల్ గాంధీ దివాంధుడు. ఈ దేశానికి తొలిసారి ఎస్‌టీ మహిళ రాష్ట్రపతి అయ్యారు. ఓబీసీ వర్గానికి చెందిన వ్యక్తి ప్రధాని. మున్నెన్నడూ లేని రీతిలో కేంద్ర మంత్రి మండలిలో ఎస్‌సీ, ఎస్‌టీలు ప్రాతినిధ్యం పొందారు. ఈ విషయాన్ని కిరెన్ రిజిజు గుర్తు చేశారు. కాబట్టి ఆయన కోరుకున్నట్టు ఈ దేశం చీలికలు పేలికలు కాబోదు అని కిరెన్ హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇలాంటి ప్రయత్నాలు ఎప్పటికీ సాగనివ్వరని కూడా ఆయన ప్రకటించారు. రాహుల్ ముత్తాత తాను ప్రధాని కావడం కోసం దేశాన్ని చీల్చారు. ఇప్పుడు ఈ విభజనవాది ప్రధాని కావడానికి, దేశం మరొకసారి చీలిపోవడానికి మేం ఎప్పటికీ అనుమతించబోమని కూడా కిరెన్ రిజిజు కరాఖండీగా వెల్లడించారు.

మరొక బీజేపీ ఎంపీ కపిల్ మిశ్రా మరొక కొత్త అంశం తెర మీదకి తెచ్చారు. అది కూడా ఎస్‌సీలు, ఎస్‌టీలకి ఈ దేశంలో అవకాశాలేమీ లేవు అంటూ రాహుల్ మొసలి కన్నీరు కారుస్తున్న నేపథ్యంలోనే మిశ్రా ఈ ప్రశ్న వేశారు. ఇవాళ క్షురకవృత్తి, దర్జీ పని, ప్లంబర్, రంగులు వేసే పని, ఏసీ మరమ్మతులు, కారు మరమ్మతులు, పళ్లు కూరల వ్యాపారం, బేకరీలు – ఇవన్నీ ఒకే మతం వాళ్ల చేతులలో బందీలై పోయాయి. గుత్తాధిపత్యంలో ఉన్నాయి. దీని నేపథ్యం ఏమిటి అన్న ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా రాహుల్ హిందువుల మధ్య తంపులు పెట్టి పబ్బం

రాహుల్ ప్రతి విషయాన్ని కులం కోణంతోనే చూస్తున్నారని పైకి అనిపించినా, అంతకు మించిన ఉద్దేశమే ఆయనకు ఉంది. భారతీయ సమాజాన్ని చీల్చివేయడమే ఆయన ఉద్దేశం. కాకపోతే, అందాల పోటీలకీ, సినిమాలకీ, ప్రభుత్వాలకీ సంబంధం ఏమిటి? అందుకే ఈ దేశ ప్రతిపక్ష నేత బాలబుద్ధి మరీ కురచగా ఉందని బీజేపీ నేతలు విమర్శిస్తే తప్పేమిటి? ఆగస్ట్ 24న ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన పార్టీ కార్యక్రమంలో ఈయన ఇలాంటి అమూల్య మైన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. దేశ ప్రజలని జడిపించారు.



వినాయక చవితి శుభాకాంక్షలు

గడుపుకోవాలని అనుకుంటున్నారు అని కపిల్ కుండబద్దలు కొట్టారు. వారి వృత్తులను కొల్లగొట్టిన వారి సంగతి మాట్లాడకుండా, రిజర్వేషన్‌ల కోసం వీధిన పడమంటూ హిందువులను మాత్రం రాహుల్ రెచ్చగొడుతున్నారని కపిల్ విమర్శించారు.

సినిమా రంగంలో దళితులు లేరని అంత కచ్చితంగా రాహుల్ ఎలా చెబుతున్నారన్నది ఇప్పుడు వినిపిస్తున్న ప్రశ్న. నీ ప్రకటన శుద్ధ తప్పు అని ఒక ఎక్స్ యూజర్ ఎలుగెత్తాడు. పైగా ఈ దేశాన్ని ఇలాంటి 'బాలబుద్ధి' నుంచి ఆ దేవుడే రక్షించాలి అని కూడా ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఓట్ల కోసం ముస్లింలకి కోపం రాకుండానూ మైనారిటీ వర్గం పేరును రాహుల్ లాగలేదు కానీ, నిజానికి చాలామంది ముస్లిం యువతులు మిస్ ఇండియా పోటీలో నెగ్గారు. ఈ సంగతి కూడా చాలామంది ఎక్స్‌లో పోస్టు చేశారు. రెండేళ్ల క్రితం ఒక గిరిజన యువతి అందాల పోటీలో కిరీటం దక్కించుకున్న సంగతి రాహుల్‌కి గుర్తు లేదా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. మరీ పూర్వమేమీకాదు. రెండేళ్ల క్రితమే. చత్తీస్‌గఢ్ యువతి రియా ఎక్కా మిస్ ఇండియా కిరీటం దక్కించుకున్నారు. ఈ సంగతి రాహుల్‌కి తెలియదా? తెలిసినా ఇవన్నీ మాట్లాడుతున్నారంటే, ఈ దేశాన్ని కులమతాల పరంగా విభజించడానికే అని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ వ్యాఖ్యానించారు. అలాగే క్రీడారంగం. ఇంతకీ అందాల పోటీలలో ఎస్‌సీ, ఎస్‌టీ, ఓబీసీ యువతులకు స్థానమే దక్కడం లేదని చెప్పడం అంటే వారు అందగత్తెలు కాదని రాహుల్ భావమై ఉండాలి అని మహారాష్ట్ర బీజేపీ నాయకురాలు సీటీ పల్లవి అనుమానం వ్యక్తం చేశారు. అయోధ్య ప్రాణప్రతిష్ఠ విషయంలోను రాహుల్ అన్నీ అబద్ధాలే చెప్పారు. ఆ ఉత్సవంలో దళితులు, గిరిజనులు లేరు అన్న మాట శుద్ధ అబద్ధం.

రాహుల్‌కి మతి స్థిమితం ఉందా లేదా అన్న పరీక్ష అత్యవసరమని ఇప్పటికే జాతికి అర్థమయింది. ఆ మధ్య సినీనటి, ఎంపీ కంగనా రనౌత్ మరొక పరీక్ష కూడా రాహుల్ గాంధీకి జరగాలని సూచించారు. దానిని కూడా దేశం పరిశీలించాలి. ఆయన మత్తు మందులు తీసుకుంటారామో, ఆ పరీక్షలు ఒకసారి జరిపిస్తే పోలా అన్నదే కంగన సూచన. మంచి సూచన.

– జాగృతి డెస్క్

# బహుముఖ ప్రజ్ఞాశాలి నామ

**దేశభక్తి ప్రదీప్తమైన గీతరచయితగా, గాయకుడిగా, నాటక రచయితగా, నవలాకారుడిగా, వ్యాఖ్యాతగా, వ్యాస రచయితగా ప్రసిద్ధి పొందిన మేధావి నామక్కల్ రామలింగ పిళ్లై. తమిళ మహాకవి సుబ్రహ్మణ్యభారతి, దేశకవి నాయక పిళ్లై వంటి మహాకవులు ఆదర్శంగా, వారి అడుగుజాడల్లో నడచిన గాంధేయవాద కవి. అవిభక్త మద్రాసు రాష్ట్రంలో ఆస్థాన కవిగా మహోన్నత గౌరవం అందుకున్న ఆయన జీవితచరిత్రను ఆయన పెద్దల్లుడు, మధురై కామరాజు విశ్వవిద్యాలయం చరిత్ర శాఖ విశ్రాంతాచార్యులు డా॥ కె.ఆర్. హనుమంతన్ మొదట ఆంగ్లంలో రచించి తరువాత తమిళంలోకి అనువదించారు. రామలింగం పిళ్లై జీవిత చరిత్రను నాలుగు ప్రకరణాలుగా వర్గీకరించి విశ్లేషించాడు.**

రామలింగం పిళ్లై 1888వ సంవత్సరం అక్టోబరు 19వ తేదీన సెలంజిల్లా నదీతీర కుగ్రామం మోగనూర్‌లో జన్మించారు. ఆయన తండ్రి వెంకటరామపిళ్లై మోగనూర్‌లో హెడ్‌కానిస్టేబుల్. తల్లి అమ్మణి అంబాళ్ అపార దైవభక్తురాలు. తండ్రి, పోలీస్‌శాఖలో సబ్‌ఇన్‌స్పెక్టర్ ఉద్యోగం ఇప్పించే ప్రయత్నాన్ని తిరస్కరించి, తాలూకా ఆఫీసులో గుమస్తాగా చేరారు. ఆ ఉద్యోగాన్నీ అయిష్టంగా చేశారు. సహోద్యోగుల వ్యంగ్యచిత్రాలు గీయడంతో తహశీల్‌దారు మందలింపుతో ఆ ఉద్యోగానికి రాజీనామా చేశారు. తండ్రి ప్రేరణతో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా చేరినా, ఆయన విప్లవ భావాలవల్ల ఆ ఉద్యోగం ఊడిపోయింది.

**వికసించిన చిత్రలేఖన ప్రతిభ**

కవిగా పరిణితి చెందకముందే అతడిలో చిత్రకారుడు వికసించాడు. పాఠశాలలో విద్యార్థిగానే ప్రధానోపాధ్యాయుడు 'ఏలియట్' చిత్రాన్ని గొప్పగా తీశాడు. ఆయన ఆ చిత్రాన్ని చూసి రామలింగాన్ని మెచ్చుకొని బంగారు తూలికను (Painter's Bruser) బహుకరించాడు. 'ఏలియట్' రామలింగం చిత్రకళా నైపుణ్యాన్ని గూర్చి తన ఇంజనీర్ మిత్రుడైన 'సిమ్‌సన్'తో చెప్పాడు. అతడు చనిపోయిన తన శిశువు చిత్రాన్ని గీస్తే, పది రూపాయలు పారితోషికం ఇస్తానన్నాడు. రామలింగం గొప్పగా గీసిన ఆ చిత్రాన్ని చూసి ఆశ్చర్యచకితుడై అనురాగ పూర్వకంగా తన పర్సులో ఉన్న మొత్తం డబ్బు రూ.875 ఇచ్చాడు. దాంతో ఉబ్బి తబ్బిబ్బైన రామలింగం చిత్రలేఖనాన్ని వృత్తిగా స్వీకరించాడు. ప్రముఖుల చిత్రాలు గీసి ధనార్జన చేశాడు. భారతీయ ప్రముఖులు రామకృష్ణ పరమహంస, వివేకానంద, తిలక్‌గోఖలే, గాంధీజీ వంటి వారి తైలవర్ణ చిత్రాలు గీసి ఎన్నో ప్రశంసలు, బహుమతులు అందుకున్నారు. రాజకీయాల్లో తీరికలేని స్థితివల్ల చిత్రలేఖనానికి స్వస్తి పలికారు.ఆయనలోని కవితా ప్రతిభ వికసించింది.



**స్వాతంత్ర్య పోరాటం - కవితా విన్యాసం**

రామలింగం పిళ్లై దేశభక్తి ప్రదీప్తితో, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. బెంగాలు విభజన సందర్భంగా (1906) దేశ వ్యాప్తంగా అల్లరులు చెలరేగాయి. 'కర్మయోగి' పత్రికలో వ్యాసాలు రాసి యువకుల్లో దేశభక్తిని పెంపొందించాడు. ఆనాటి ప్రముఖ జాతీయోద్యమ నాయకులైన సురేంద్రనాథ్ బెనర్జీ, సి.ఆర్.దాస్, లాలా లజపతిరాయ్, దాదాభాయ్ నౌరోజీ, గోపాలకృష్ణ గోఖలే, బిపిన్‌చంద్రపాల్, బాలగంగాధరతిలక్, అరవింద ఘోష్ వంటివారు రాసిన వ్యాసాలు ఆయనలో దేశభక్తి భావాలు పెంపొందించేందుకు దోహదం చేశాయి. రామలింగం తన పాటల ద్వారా, గంభీరోపన్యాసాల ద్వారా తమిళనాట జాతీయోద్యమ భావాలను వ్యాప్తి చేశాడు. గాంధీజీ పట్ల ప్రగాఢ అభిమానం ఏర్పడటానికి కారణాలను తన స్వీయ చరిత్రలో సుదీర్ఘంగా వివరించారు. తమిళ ఋషిపుంగవుడు 'తిరువళ్లువర్' ప్రబోధించిన సత్యం అహింస వంటి సిద్ధాంతాలు గాంధీజీలో ప్రతిబింబించాయని, గాంధీజీ తిరువళ్లువర్ సిద్ధాంతాలు ఆచరించే మహనీయుడనే ఆయనపై ఆరాధనా భావం కలిగిందని చెప్పాడు.

**ప్రేరణ-ప్రభావాలు**

తమిళనాడులో ప్రసిద్ధుడైన తొలి జాతీయ కవి సుబ్రహ్మణ్య భారతి గంభీరోప న్యాసాల పట్ల, ప్రజలను ఉగ్రూతలూగించే పాటల పట్ల రామలింగానికి గొప్ప ఆరాధనా భావం ఉంది. ఆయన ప్రేరణతో గొప్ప కవితలు రాశాడు. కవిమణి దేశికవి నాయకమ్ "పిళ్లై త్రికరణ శుద్ధిగా దేశసేవ చేసిన వ్యక్తిగా, గాంధేయ కవిగా, తమిళభాషకు ఆస్థాన కవిగా రాణించి ఆ పదవి ఔన్నత్యాన్ని పెంచిన మహానుభావుడని" కీర్తించారు.

గాంధేయవాదిగా జాతీయోద్యమంలో ప్రజలను తన పాటల ద్వారా, ప్రసంగాల ద్వారా గొప్పగా ప్రభావితం చేశారు. చిత్రలేఖనం ద్వారా సంపాదించిన డబ్బును కాంగ్రెస్ కార్యకర్తల కోసం ఖర్చుచేసి అప్పులపాలయ్యారు. దేవకొట్టి తిరునావుక్కరసు అనే స్నేహితుడు ఆయన పేదరికాన్ని చూసి చలించి అప్పుల్లో ఉన్న ఆయన ఇంటినీ, భూమినీ విడిపించి సహాయం చేశారు. ఒక ప్రచురణ సంస్థను స్థాపించి అరుదైన రచనలను ప్రచురించి ఆయనకు నెలసరి ఆదాయం వచ్చే ప్రయత్నం చేశాడు. దురదృష్టం వల్ల ఆయనకు పది సంవత్సరాల కారాగార శిక్ష పడింది. రామలింగం రచనలు ప్రచురించి కొంత మొత్తాన్ని బహుమతిగా ప్రకటించమని రామలింగం మిత్రుడు నాగరాజు అయ్యంగార్ అప్పటి ఆరోగ్య శాఖామంత్రి పి.వి.రాజన్ ఉత్తరం రాశారు. అందుకు అంగీకారం తెలిపిన వారం రోజుల్లో మంత్రి పదవిపోయింది.

రామలింగం 1937లో సేలం జిల్లా బోర్డు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా బోర్డు పాఠశాలల్లో ఆయన కవితా సంగ్రహంలోని 'ప్రార్థనైల్లో' పాటలు విధిగా చదువదగిన పాఠ్య గ్రంథంగా నిర్ణయించారు అతడి పేదరికం తీరుతుందని 25వేల కాపీలు అచ్చు వేయించారు. దురదృష్టంవల్ల 7 సంవత్సరాల తరువాత కూడా 8వేల ప్రతులు మాత్రమే అమ్ముడుపోయాయి. 1932లో సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు ఏడాది

జైలుశిక్ష అనుభవించవలసి వచ్చింది. ఆయనతోపాటు జైలులో ఉన్న ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు వైద్యనాథ్ అయ్యర్ ఆయనకు ఉపయోగపడే గ్రంథాలు, ఆహార వస్తువులు కొనేందుకు ఖాళీ చెక్కును బహూకరించాడు. ఆ డబ్బును ఆహార వస్తువులకు బదులు తిరుక్కురళ్ వ్యాఖ్యలను కొనేందుకు వినియోగించాడు. తిరుక్కురళ్‌కు సరళమైన వ్యాఖ్యానాన్ని ఆ సమయంలోనే రాశాడు. మరికొన్ని నవలలు కూడా జైలు జీవితంలో రాశాడు.

**రామలింగం రచనలకు ప్రోత్సాహం - సత్కారం**

స్వాతంత్ర్యానంతరం రామలింగం రచనలు చేసేందుకు ఎక్కువ అవకాశం దొరికింది. 'తమిళపణ్ణై' అన్న పేరుతో 1939లో స్థాపించిన ప్రచురణ సంస్థ రామలింగం రచనలను ప్రచురించింది. పళనియప్ప బ్రదర్స్ ఇన్బనిలయం, 'భారతి పదివ్యశం' వంటి సంస్థలు రామలింగం రచనలను విరివిగా ప్రచురించి ప్రోత్సహించాయి. 1946లో సంవత్సరం నుండి ఎన్నో సత్కారాలు, సన్మానాలు అందుకున్నారు. 1944వ సంవత్సరం వరకు ఆయన జీవిత చరిత్రను ప్రచురించి ఉన్నత పాఠశాలల్లో పాఠ్యగ్రంథంగా నిర్ణయించారు. శాసనసభలో కల్కి కృష్ణమూర్తి రామలింగం పిళ్లైను ఆస్థాన కవిగా నియమించి

గీతాలు, 5. సంస్కృత సేవ- సంస్కరణాభిలాష గీతాలు, 6. మహిళాభ్యుదయ గీతాలు, 7. విశ్వశాంతి ప్రబోధ గీతాలుగా విశ్లేషించి సవివరంగా చర్చించారు. మూడో అధ్యాయంలో రామలింగం గద్యరచనలను 1. నవలలు, 2. నాటకాలు, 3. వ్యాసాలు, 4. స్వీయచరిత్ర, 5. అనువాదాలు, 6. వ్యాఖ్యానాలు, 7. విమర్శలుగా వర్గీకరించి సమగ్రంగా చర్చించాడు.

నవలలు, 1. మలైకణ్ణన్ (కొండవీటి దొంగ), 2. తామరైకణ్ణి (కమలాక్షి), 3. కర్పగవల్లి. మకైణ్ణన్ (కొండవీటి దొంగ) 1939లో రామలింగ జైల్లో ఉన్నప్పుడు రాశాడు. యం.జి.ఆర్ కథనాయకుడిగా చలనచిత్రంగా రూపొంది తమిళనాట ప్రసిద్ధి పొందారు. తామరైకణ్ణి (కమలాక్షి) : ప్రసిద్ధమైన సాంఘిక నవల. ఇందులో భార్య అనారోగ్యంవల్ల అయిష్టంగా తన భార్య, తల్లి ప్రేరణలవల్ల రెండో పెళ్లి చేసుకొని నాయకుడు పడే కష్టాలు, అవమానాలను సందేశాత్మకంగా చిత్రించారు. కర్పగవల్లి : ప్రసిద్ధమైన సాంఘిక నవల. సంస్కరణ దృక్పథంతో రాష్ట్ర, రాష్ట్రేతర వర్ణాంతర వివాహం ఇతివృత్తం. ఉత్కంఠభరితమైన కథాగమనంతో సాగుతుంది.

రామలింగం నాటక రచయితగా సందేశాత్మక

# క్కల్ రామలింగ పిళ్లై

సంవత్సరానికి ఐదువేల భత్యాన్ని అందించాలని చేసిన సూచనను ముఖ్యమంత్రి రామస్వామిరెడ్డి ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదం పొందారు. తెలుగు, కన్నడ, మళయాళ, సంస్కృత పండితులను కూడ ఆస్థాన కవులుగా నియమించి వారికి ఒక్కొక్కరికి వేయి రూపాయల సాలుసరి భత్యాన్ని అందించేందుకు తీర్మానించారు. ముఖ్యమంత్రిగా రామస్వామిరెడ్డిని తొలగించగా, కుమారిస్వామి రాజా ఎన్నికైన తరువాత ఆ ప్రతిపాదనను అమలుపరచారు. ఆగస్ట్ 15, 1949వ తేదీన 'రాజాజీ హాలు'లో రామలింగం పిళ్లైతో పాటు ఇతర భాషల ఆస్థాన కవులను ఘనంగా సత్కరించారు.

**జాతీయస్థాయి గుర్తింపులు - సత్కారాలు**

రామలింగం 1954లో ఆయన సాహిత్య అకాడెమీ సభ్యుడయ్యాడు. 1971లో కేంద్ర ప్రభుత్వం 'పద్మభూషణ్' బిరుదుతో సత్కరించింది. 1972వ సంవత్సరం ఆగస్టు 24వ తేదీన ఆయన పెద్దల్లుడి ఇంట్లో గుండెపోటుతో మరణించారు. జీవిత చరిత్ర రెండో అధ్యాయంలో రామలింగం కవితారచనలను స్థూలంగా వర్గీకరించి విశ్లేషించాడు. వాటిని 1. దేశభక్తి గీతాలు, 2. గాంధేయ గీతాలు, 3. దైవభక్తి గీతాలు, 4. తమిళభాషా సంస్కృతుల అభినివేశ

నాటకాలు రాశాడు. 1924లో 'అరువణై సుందరం' (ఆరోగ్య ప్రదీపిక). ఇందులో హిందూ ముస్లింల సమైక్య ప్రబోధం ఇతివృత్తం.మామన్‌మగుళ్ (మామ కూతురు): పేదల సంక్షేమం లక్ష్యంగా ఈ నాటకం రాశారు. దీనితో గాంధేయ అహింసా సిద్ధాంతాన్ని ప్రబోధించారు.

**వ్యాసాలు :** రామలింగం వ్యాసకర్తగా మంచి వ్యాసాలు రాశాడు. వాటిలో తమిళ మొళియం – తమిళ రసుమ్ (తమిళభాష తమిళ ప్రభుత్వం). ఇందులో తమిళ భాషా వికాసాన్ని, మాధుర్యాన్ని ప్రశంసించాడు. భాషా దురభిమానాన్ని ఖండించారు. అరిమరావు–ద్రావిడరావు (ఆర్యులు– ద్రావిడులు) అన్నది ఆలోచనాత్మక వ్యాసం. ఇశైతమిళ్ (తమిళ సంగీతం) ఈ వ్యాసంలో తమిళ సంగీతపు ఔన్నత్యాన్ని వివరించారు.

**స్వీయచరిత్ర:** రామలింగం తన సీయచరిత్రను "ఎన్‌కథై" పేరుతో ఆకర్షణీయమైన శైలిలో సత్య కథనంతో రాశారు.

**అనువాదాలు :** రామలింగం "గాంధియన్ పాలిటీ'' అనే ఆంగ్ల గ్రంథాన్ని ''గాంధేయ అరశియల్" (గాంధీజీ రాజనీతి, అనే పేరుతో అనువదించారు. 'ఆదిశంకరుల భజగోవింద



వినాయక చవితి శుభాకాంక్షలు

గీతాలు', భగవద్గీతలో సాంఖ్యయోగాన్ని సరళమైన శైలిలో తమిళీకరించారు.

**వ్యాఖ్యానాలు - విమర్శలు**

రామలింగం పరిశోధనాత్మకంగా 'తిరుక్కురళ్' వ్యాఖ్యానం రాసి తమిళ పండితుల ప్రశంసలు పొందారు. గాంధియడిగళుమ్ చంబనాట్టాళ్వారుకు (గాంధీ – కంబకం) వాకంబునుమ్– వాల్మీకియుమ్ (కంబుడు–వాల్మీకి) అనే గ్రంథాలు పరిశోధనాత్మకంగా వ్యాఖ్యానించి విమర్శకుల మెప్పు పొందారు. నాల్గో అధ్యాయంలో "తమిళ సాహిత్యంలో కవి రామలింగం పిళ్లైస్థానం" అనే అంశాన్ని సోపపత్తికంగా నిరూపించారు. వర్తమాన తమిళ సాహిత్య వికాసపథంలో ఆయనొక మైలురాయి. జాతీయోద్యమ భావాలను, గాంధేయ సిద్ధాంతాలను, తమిళ భాషా సంస్కృతుల ఔన్నత్యాన్ని ఆకర్షణీయమైన పాటల ద్వారా చిత్రించి ప్రజలను గొప్పగా ప్రబోధించారు. ప్రముఖ జాతీయోద్యమ నాయకులైన లోకమాన్య బాలగంగాధర తిలక్, పండిట్ నెహ్రూ, రాజాజీ వంటి వారి స్వాతంత్ర్య పోరాట దీప్తిని కవితల ద్వారా ప్రబోధించారు. రామలింగం తమిళ సాహిత్యానికి సాహిత్యం – సంగీతం– నాటకం అనే ముప్పేట హారాన్ని అందంగా కూర్పు చేశారు. సమకాలిక తమిళ మహాకవులు సుబ్రహ్మణ్యభారతి సరళమైన శైలిని అనుసరించి జనసామాన్యంలో ప్రచారంలో ఉన్న జానపద గేయ బాణీల్లో రచించారు. పాటల్లో రాజకీయాన్ని జోడించి కమ్మి కోలాటం, కల్లుగొండి చిందు వంటి కళారూపాలతో ప్రజలను చైతన్య పరచారు.

కవిత్వం–నవల–నాటకం–వ్యాసం– స్వీయ చరిత్ర – వ్యాఖ్యానం, విమర్శవంటి ప్రక్రియలను సుసంపన్నం చేసి తమిళ సాహిత్య చరిత్రలో విశిష్టస్థానం సంపాదించుకున్నారు.




**డా॥పి.వి.సుబ్బారావు**

విశ్రాంత అధ్యాపకుడు, 9849177594

**హిందూ ఆడపిల్లలను వలలో వేసుకోవడం, అత్యాచారం జరపడం, వారి స్నేహితులను తీసుకురమ్మని లేదంటే వారి పరువు తీస్తామని బ్లాక్‌మెయిల్ చేయడం, ఇలా ఒక గొలుసులా అనధికారిక లెక్కల ప్రకారం 250మంది ఆడపిల్లలను అజ్మీర్ పట్టణంలో లైంగిక దోపిడీ చేసినదెవరో తెలిస్తే ఈతరం వారు చాలామంది నిశ్చేష్టులు అవుతారు. మన సినిమా తారలు, ప్రముఖులు నెత్తిన శాలువాలు పెట్టుకొని వెళ్లే అజ్మీర్ దర్గా సంరక్షకుల కుటుంబ సభ్యులే ఇందులో ప్రధాన పాత్ర పోషించారంటే, వారి మానసికత ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ముస్లింలు ఈ దేశంపై దండయాత్రలకు వచ్చినప్పటి నుంచీ నేటివరకూ ఈ సంస్కృతి కొనసాగుతూ ఉండడం, మనం దానికి అడ్డుకట్ట వేయలేకపోవడం మన తప్పిదం.**



# అజ్మీర్ అత్యాచారాల

ముప్పై రెండేళ్ల కిందట దేశ ఆత్మను పట్టి కుదిపివేసిన అజ్మీర్‌లో ప్రతిష్ఠాత్మక మేయో కళాశాలకు చెందిన 100మంది (అధికారిక లెక్కల ప్రకారం) ఆడపిల్లలపై సామూహిక అత్యాచారం కేసులో ఎట్టకేలకు న్యాయస్థానాలు కళ్లు తెరిచి మిగిలిన ఆరుగురు దోషులకు శిక్షవేశాయి. బాధితులను బ్లాక్‌మెయిల్ చేసి మరీ ఈ అత్యాచారాలకు పాల్పడిన దోషులకు న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్ష, ఐదు లక్షల రూపాయల జరిమానా విధించింది. నఫీస్ చిస్తీ, నసీమ్ అలియాస్ టార్జాన్, సలీమ్ చిస్తీ, ఇక్బాల్ భాటి, సోహిల్ గానీ, సయ్యద్ జమీర్ హుస్సేన్‌లకు జిల్లా కోర్టు 32 ఏళ్ల తర్వాత శిక్ష విధించింది. 1992లోని అజ్మీర్ అత్యాచారం కేసులో మొత్తం 18మందిని నిందితులుగా బహుళ ఛార్జిషీట్లు పేర్కొన్నాయి. ఈ అత్యాచార ఘట్టంలో దోషులు ముస్లింలు కాగా, మెజారిటీ బాధితులు హిందువులు కావడం విచారకరం.

మరొక నలుగురికి ఇప్పటికే శిక్షపడింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఫరూక్ చిస్తీ నాటి అజ్మీర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కాగా, దోషులు అనేక మందికి కాంగ్రెస్ పార్టీతో సంబంధాలు ఉన్నాయని విచారణలో తేలింది. వీరిలో నఫీస్ చిస్తీ అజ్మీర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కాగా, అన్వర్ చిస్తీ సంయుక్త కార్యదర్శిగా పని చేశాడు. డబ్బు, పలుకుబడితో పాటు మతం రక్షణ కూడా ఉన్న దోషులు చట్టానికి చిక్కకుండా ఉండేందుకు చేయవలసిన యత్నాలన్నీ చేశారు.

**అత్యాచారాలు ఎలా ప్రారంభమయ్యాయి?**

సీనియర్ సెకెండరీ పాఠశాలకు చెందిన విద్యార్థిని సోఫియాను మాలిమి చేసుకొని, ఆమెపై ఫరూక్ చిస్తీ అత్యాచారం చేయడంతో ఈ వ్యవహారం ప్రారంభమైంది. మైనర్ బాలిక అశ్లీల చిత్రాలు తీసి, ఇతర ఆడపిల్లలను పరిచయం చేయమని, లేదంటే వాటిని బయటపెడతానని బెదిరించడం ప్రారంభించాడు. ఆ రకంగా ఒక గొలుసులాగా కొత్త కొత్త బాలికలు వారికి బలికావడం ప్రారంభమైంది. కార్యాచరణ పద్ధతి ఒక్కటే–కొత్త బాలికపై అత్యాచారం చేయడం, వారిని కూడా బ్లాక్‌మెయిల్ చేయడం. తనతో పాటుగా మరొక ఇద్దరు చిస్తీలను కూడా ఈ వ్యవహారంలో ఫరూక్ కలుపుకున్నాడు. వారంతా కూడా నాడు కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక వర్గంలో ఉండటమే కాదు, అజ్మీర్ దర్గా సంరక్షకులైన చిస్తీ ఖదీమ్‌లుగా ఉన్నవారు.

**నేరం ఎలా బయటపడింది?**

ఏప్రిల్ 1992లో స్థానిక పత్రిక దైనిక్ నవజ్యోతి జర్నలిస్టు సంతోష్ గుప్తా 17 నుంచి 20 ఏళ్ల మధ్య గల వందమంది యువతులపై లైంగిక అత్యాచారం కథనాన్ని ప్రచురించడంతో అజ్మీర్‌తో సహా దేశం యావత్తు విభ్రాంతికి, వేదనకు లోనైంది. తర్వాత వచ్చిన అనేక వార్తలు బాధితుల సంఖ్య 250 ఉండవచ్చని పేర్కొన్నాయి. దోషులు వందలాదిమంది విద్యార్థినులను లైంగికంగా దోపిడీ చేసినట్టు వార్తలు వెల్లడించాయి.

అజ్మీర్‌కు చెందిన పెద్ద పెద్ద నాయకుల కుమార్తెలు కూడా ఇందులో బాధితులు కావడం దిగ్భ్రాంతికి గురిచేసే విషయం. ఈ కథనాన్నే 'డాటర్స్ ఆఫ్ బిగ్ లీడర్స్ ఆర్ విక్టిమ్స్ ఆఫ్ బ్లాక్‌మెయిల్' (పెద్ద నాయకుల కుమార్తెలు బ్లాక్‌మెయిల్ బాధితులు) అన్న శీర్షికతో ప్రచురించారు. బాధితులంతా అజ్మీర్‌లోని వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినులే. ఆర్థికంగా, రాజకీయంగా బలమైన వారు వీరిపై అత్యాచారానికి పాల్పడ్డారని ఆ వ్యాసం పేర్కొంది. కాగా, అది ప్రచురితమైన వెంటనే ఆధారాలను తుడిచిపెట్టే ప్రయత్నం జరిగింది. ఇందులో భాగస్వాములైన అధికారులు కూడా తమను తాము కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా బాధిత కుటుంబాలను బెదిరించి, అక్కడ నుంచి వెళ్లగొట్టి, బలవంతంగా మౌనం పాటించేలా చేశారు.

**అజ్మీర్ దర్గా సంరక్షకులూ దోషులే**

అజ్మీర్ ప్రజలను నిశ్చేష్టులను చేసిన విషయం అజ్మీర్ దర్గా లేదా ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ దర్గా సంరక్షకులు, ప్రముఖులైన ఖదీమ్‌ల కుటుంబ సభ్యుల ప్రమేయం ఇందులో ఉండడమే. వీరంతా కూడా తమను తాము సూఫీ సన్యాసి ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ అసలు శిష్యుల వారసులమని చెప్పుకుంటారు. ఈ అత్యాచారం కేసు బయటపడిన సమయంలో యువజన కాంగ్రెస్ నాయకులుగా ఉన్న ఫరూక్ చిస్తీ, నఫీస్ చిస్తీల జోక్యం ఉందని తెలిసి జనాలు బిత్తరపోయారు. యధావిధిగా రాజకీయ పలుకుబడి, పాలనా యంత్రాంగ అసమర్థత ఈ కేసు దర్యాప్తు జాప్యంలో ప్రధానంగా ప్రతిఫలించాయి. నిందితుల పలుకుబడి, ప్రభావం ఎంతగా పని చేసిందంటే, ఇందులో సాక్షులు, బాధితులు కూడా అడ్డం తిరిగారు. దీనితో అనేక వివరాలు భూస్థాపితం అయ్యాయి. బాధితులను, సాక్షులను బ్లాక్‌మెయిల్ చేసి, బెదిరించి ముందుకు రాకుండా చేశారు. మరి కొందరు సమాజం వేసే ముద్రలకి భయపడి ముందుకు రాలేదు. ఈ స్కాండల్ బయటపడగానే నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి భైరవ్ సింగ్ షెఖావత్, దోషులను ఎవరినీ వదిలి పెట్టవద్దంటూ అధికారులకు కఠినమైన ఆదేశాలు ఇచ్చారు. అయితే, జిల్లా పోలీసు అధికారులు మాత్రం తమ శైలిలో తక్షణ చర్యలు తీసుకోలేదు. దీనితో ఈ కేసుకు సంబంధించిన ఆధారాలన్నింటినీ ధ్వంసం చేసేందుకు దోషులకు తగిన సమయం దొరికింది.

**పోలీసుల అలసత్వాన్ని ప్రశ్నించిన దైనిక్ నవజ్యోతి**

వార్త వెలుగులోకి వచ్చి 15 రోజులైనా ఎటు

# కేసు: ఇదేనా న్యాయం?



వంటి పోలీసు చర్యలూ లేకపోవడంతో, అంతమంది పాఠశాల విద్యార్థినులను బ్లాక్‌మెయిల్ చేసిన నిందితులు స్వేచ్ఛగా ఎలా తిరుగుతున్నారని ప్రశ్నిస్తూ సంతోష్ గుప్తా మరొక వార్త రాశాడు. దీనిలో బ్లాక్ మెయిల్‌కు ఉపయోగించిన విద్యార్థినుల ఫోటోలను వారి ముఖాలను గుర్తించకుండా బ్లర్ చేసి ప్రచురించాడు. అక్కడితో గుప్తా ఆగలేదు. తర్వాత ప్రచురించిన వార్తల్లో, గత ఐదు నెలలుగా సిఐడికి ఈ వ్యవహారం తెలుసని ఒక వార్త, నాటి రాజస్థాన్ హోం మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ ఘటనలు వెలుగులోకి వచ్చే మూడు నెలల ముందు ఈ అశ్లీల ఫోటోలను చూశారని ఆరోపిస్తూ తర్వాత వార్తను ప్రచురించాడు. ఈ వార్తలతో రాష్ట్ర ప్రజలలో ఆగ్రహం కట్టలు తెంచుకోవడంతో ప్రభుత్వంపై వత్తిడి పెరిగింది.

**పోలీసుల నిష్క్రియవల్లే వ్యాస పరంపర**

నిజానికి ఏడాది ముందు నుంచే స్థానిక పోలీసులకు ఈ వ్యవహారం తెలుసని, స్థానిక రాజకీయ నాయకులు దర్యాప్తుకు అడ్డుపడేందుకు వారు అనుమతించారని నవజ్యోతి ఎడిటర్ స్వయంగా ఆరోపించారు. స్థానిక సమూహాలలో పలుకుబడి కలిగిన ఖదీమ్‌ల కుటుంబానికి చెందిన వారు దోషులు కావడంతో అతడు కూడా ముందు ఈ కథనాన్ని ప్రచురించడానికి తటపటాయించాడుట. దోషులపై చర్యలు తీసుకుంటే భారీ మతకల్లోలాలు జరుగుతాయంటూ స్థానిక రాజకీయ నాయకులు హెచ్చరించి, పోలీసుల దర్యాప్తు ముందుకు వెళ్లకుండా నిలువరించారు. పోలీసుల నుంచి చర్యలు లేకపోవడం వల్లనే తాము పరంపరగా కథనాలు ప్రచురించవలసి వచ్చిందని ఎడిటర్ పేర్కొనడం అక్కడి పరిస్థితికి అద్దంపడుతుంది. ఆ సమయంలో ఐజి పోలీస్ ఆ కథనం అంతపెద్దది కాదని, అందులో నలుగురు ఆడపిల్లల ప్రమేయమే ఉందని, వారి చరిత్ర కూడా ప్రశ్నార్థకమేనంటూ నిస్సిగ్గైన వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రకటనతో ప్రజలు ఆగ్రహోదగ్రులయ్యారు.

**సిబిసిఐడికి కేసు అప్పగింత**

ఈ క్రమంలో, ప్రజాగ్రహాన్ని ఎదుర్కొనేందుకు నిందితులు జాతీయ భద్రతా చట్టం కింద అదుపులోకి తీసుకొని, కేసును సిబిసిఐడికి బదలాయించవలసిందిగా జిల్లా బార్ అసోసియేషన్ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని సూచించింది. ఒక నెల ప్రజా నిరసనల అనంతరం ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి షెకావత్ సిఐడికి అప్పగించారు. కేసు వెలుగులోకి వచ్చాక తొలుత దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో "అజ్మీర్‌లో పాఠశాల విద్యార్థినులను ఎలాగో వలలోకి లాగి, వారి అశ్లీల చిత్రాలు తీశారు. తర్వాత, వారిని బ్లాక్‌మెయిల్ చేయడమే కాక, లైంగికంగా అత్యాచారాలు చేశారు.

దీనితో పాటుగా, నిందితుల గ్యాంగ్ కొత్త ఆడపిల్లలను వలలోకి లాగమని బాధితు లను వత్తిడి చేస్తున్నట్టు సమాచారం అందింది, ఈ స్కాండల్‌లో పలుకుబడి కలిగిన వ్యక్తుల ప్రమేయం ఉంది, ఫోటోల నుంచి కొందరు బాధితులను గుర్తించాం" అంటూ పేర్కొంది. మరొక పది రోజులలో సీనియర్ సిఐడి అధికారులు అజ్మీర్ చేరుకొని దర్యాప్తు చేపట్టారు. ఇందులోనే యువజన కాంగ్రెస్ నాయకులు ఫరూక్ చిస్తీ, నఫీస్ చిస్తీ, అన్వర్ చిస్తీ, అల్మాన్ మహారాజ్ తదితరుల ప్రమేయం బయటపడింది. బాధితుల ఫోటోలను ముద్రించిన ఫోటో స్టూడియో యజమానిని కూడా నిందితుడిగా పేర్కొన్నారు.

**బాధితుల ఆత్మహత్యలు, భీతి**

చిన్నవయసులో, దుర్బలమైన ఆడపిల్లలు కొందరు ఈ పరిణామాలను తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత విషాదకరం. ఈ ఘటనలో అనేకమంది బాధితులను గుర్తించినప్పటికీ, ముందుకు వచ్చి పోరాడేందుకు వారు తిరస్కరించారు. కొద్దిమంది అమ్మాయిలు మాత్రమే ముందుకు వచ్చి తమ స్టేట్‌మెంట్లను నమోదు చేశారు. ఇలా ఇచ్చిన వారిలో కూడా కేసులో పోరాడటానికి కొందరే మిగిలారు. ఇక చిన్న పత్రికలు కూడా దోషుల బాటపట్టి బాధితుల కుటుంబాలను డబ్బులు ఇవ్వకపోతే, ఫోటోలు ప్రచురిస్తామని బ్లాక్‌మెయిల్ చేయడం మరొక పీడకల. అనేకమంది ఆడపిల్లలు ఇందుకు లొంగినా, పుష్పా ధన్‌వానీ అనే యువతి ముందుకు వచ్చి ఒక చిన్న పేపర్ ఎడిటర్‌కు వ్యతిరేకంగా ఎఫ్ఐఆర్ దాఖలు చేసింది.

**దోషులకు శిక్ష**

దాదాపు 250మంది బాధితులున్న ఈ కేసులో 1998లో దోషులకు జీవిత ఖైదు విధించారు. కాగా, ఇందులో నలుగురిని 2001లో రాజస్థాన్ హైకోర్టు నిర్దోషులుగా విడుదల చేసింది. 2003లో మిగిలిన నలుగురు దోషుల శిక్షను 10 ఏళ్లకు తగ్గించారు. కేసును హైకోర్టు, సుప్రీం కోర్టు, ఫాస్ట్ ట్రాక్ కోర్టు, ప్రస్తుతం పోక్సో కోర్టులో విచారించారు. బాధితులకు నేటికి కూడా తమకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదంటే అతిశయోక్తి కాదు. మొత్తం 250మంది బాధితుల్లో కేవలం 12మంది మాత్రమే ఫిర్యాదు దాఖలు చేశారు. మన భారత న్యాయవ్యవస్థకు మిగిలిన ఆరుగురు దోషులను శిక్షించేందుకు 32 ఏళ్లు పట్టింది. ఇప్పుడు కూడా, వారు హైకోర్టు, సుప్రీం కోర్టులను ఆశ్రయించే అవకాశం ఉంది. గతంలో మానసికంగా అస్థిరమంటూ ప్రకటించిన ఫరూక్ చిస్తీకి 2007లో ఫాస్ట్ ట్రాక్ కోర్టు శిక్ష వేసింది. 2013లో రాజస్థాన్ హైకోర్టు ఆ తీర్పును సమర్థించినా, శిక్షా కాలాన్ని యావజ్జీవం నుంచి అతడు జైల్లో ఉన్నంత కాలం వరకూ అంటూ తగ్గించింది.


**అజ్మీర్ 92 చిత్రం**

జులై 2023లో 'అజ్మీర్ 92' చిత్రం విడుదల కావడంతో ఈ కేసు పట్ల తిరిగి ఆసక్తి నెలకొంది. అత్యాచారం, బ్లాక్‌మెయిల్, 250మంది ఆడపిల్లలను ఉచ్చులోకి లాగడం వంటి వాస్తవిక సంఘటనలను ప్రతిబింబిస్తూ ఈ చిత్రాన్ని నిర్మించారు. పుష్పేంద్ర సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కరణ్ వర్మ, సుమీత్ సింగ్ ప్రధాన పాత్రలు పోషించారు. కాగా, ఈ చిత్రానికి ముస్లిం సంస్థలు, ముఖ్యంగా ఖదీం సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. తమ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఈ చిత్రాన్ని నిర్మించారంటూ ఆరోపణలు చేశారు.

– డి.అరుణ



వినాయక చవితి శుభాకాంక్షలు



తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడానికి ప్రధాన కారణంగా ఇప్పటికీ విశ్లేషించుకునే కాళేశ్వరం ప్రాజెక్టు ఆ పార్టీ అధినేతల మెడకు చుట్టుకోబోతోందా? విచారణ కమిషన్ ముందు ముఖ్యనేతలంతా దోషులుగా నిలబడాల్సిన సమయం వస్తోందా? తమ హయాంలో జరిగిన పొరపాట్లను తేలిగ్గా తీసిపారేయలేని పరిస్థితులు ఎదురవుతున్నాయా? జరుగుతున్న పరిణామాలను చూస్తే.. నిజమే అనిపిస్తోంది. కాళేశ్వరం అక్రమాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిజాల తవ్వకాలు సాగిస్తోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు, సెక్యూరిటీ ఇలా.. ఎవరినీ వదిలిపెట్టకుండా గుట్టంతా బయటకు లాగుతోంది. నాటి సర్కారు పెద్దలైన కె.చంద్రశేఖరరావు, తారక రామారావు, హరీష్‌రావుల చుట్టూ ఉచ్చు బిగుసుకుంటోంది. ఇప్పటికే పలువురు ప్రజా ప్రతినిధులను, నిపుణులను, అధికారులను కమిషన్ ప్రశ్నించింది. తాజాగా మాజీ ఈఎన్సీ నరేందర్‌రెడ్డి, అప్పటి సీడీవో ఫజల్ వాంగ్మూలాలను సేకరించింది. వీళ్లిద్దరూ ఇచ్చిన వాంగ్మూలాలు కేసీఆర్ బృందాన్ని ఇరుకునే పెట్టేలా ఉన్నాయంటున్నారు విశ్లేషకులు.

# కేసీఆర్ బృందానికి


ఆ ప్రాజెక్టు నిర్మాణ సమయంలోనే తప్పిదాలు జరిగాయని ఇద్దరు ఉన్నతాధికారులూ కరాఖండిగా చెప్పినట్లు సమాచారం. నిబంధనల ప్రకారం తాము మొదట పలు డాక్యుమెంట్లపై సంతకాలు చేయలేదని, కానీ, ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో తర్వాత సంతకాలు చేసి ఆమోదం తెలపాల్సిన అవసరం వచ్చిందని ఈ ఇద్దరు అధికారులు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు స్పష్టంగా వాంగ్మూలం ఇచ్చినట్లు చెబుతున్నారు. పైనుంచి ఉన్న ఒత్తిళ్ల కారణంగా సరిగా క్వాలిటీ కంట్రోల్ కూడా చేయలేకపోయామని చెప్పినట్లు తెలుస్తోంది. అన్నీ త్వరగా పూర్తి చేయాలన్న ఒత్తిడి తోనే హడావిడిగా అన్ని అప్రూవల్ సంతకాలు చేయాల్సి వచ్చిందని కూడా కుండబద్దలు కొట్టినట్లు సమాచారం. అసలు బ్రిడ్జిల నిర్మాణ స్థలాన్ని కూడా పరిశీలించకుండానే ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని ఆమోదాలు ఇచ్చేశామన్న భయంకర వాస్తవాలు కమిషన్ ముందు వెల్లడించినట్లు చెబుతున్నారు.

**గుట్టు విప్పిన మురళీధర్**

క్వాలిటీ కంట్రోల్‌లో లోపాలు.. పని పూర్తి కాకుండానే సర్టిఫికెట్లు జారీచేయడం.. పని పూర్తయి నట్లు సర్టిఫికెట్లు ఇచ్చిన తర్వాత చెల్లింపులు చేయడం.. అంచనాలు, డిజైన్లలో మార్పులకు సంబంధించిన నిర్ణయాలు ప్రభుత్వ ఆమోదంతోనే తీసుకోవడం.. ఇలా అనేక అంశాలు కాళేశ్వరంపై న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట వెలుగులోకి వచ్చాయి. మేడిగడ్డ బ్యారేజీ క్వాలిటీ, ఇన్‌స్పెక్షన్‌కు సంబంధించి క్వాలిటీ కంట్రోల్ విభాగం వద్ద కేవలం ఒకే ఒక పరిశీలన నివేదిక ఉందని జస్టిస్ ఘోష్ పేర్కొనగా... రెగ్యులర్‌గా తనిఖీలు చేసి లోపాలుంటే నివేదించాల్సి ఉంటుంది. 15 రోజులకోసారి అయినా నాణ్యతా తనిఖీలు చేయాలి. అలా జరగకపోతే అది ఒక ప్రధాన లోపమవుతుందని కమిషన్ ఎదుట విచారణకు హాజరైన నీటిపారుదల శాఖ మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధర్ అభిప్రాయపడ్డారు. నాణ్యత పరీక్షలు చేసి ధ్రువీకరించకుండానే బిల్లులు చెల్లించడం క్రాస్ ఎగ్జామినేషన్‌లో వెలుగు చూసింది. ఇంజినీర్లు అంచనాలు తయారు చేసిన తర్వాత చివరకు ఆమోదం తెలిపేది ప్రభుత్వమేనని ఆయన పేర్కొనగా, ప్రభుత్వంలో ఏ స్థాయిలో జరుగుతుందని జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలోనేనని మాజీ ఈఎన్సీ సమాధానమిచ్చారు.

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్ కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీలు ఏర్పడిన నేపథ్యంలో దీనిపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విచారణలో భాగంగా సుమారు 50 మందికి పైగా ఇంజినీర్లు, ఐఏఎస్ అధికారులు, గుత్తేదారుల నుంచి అఫిడవిట్లు తీసుకొన్న కమిషన్.. ఇప్పుడు క్రాస్ ఎగ్జామినేషన్ ప్రారంభించింది. మాజీ ఈఎన్సీ మురళీధర్ వరుసగా రెండు రోజులు జస్టిస్ ఘోష్ కమిషన్ ఎదుట హాజరై పలు కీలక అంశాలను తెలియజేశారు. బీఆర్ఎస్ సర్కారు ఆదేశాల మేరకే కాళేశ్వరం ప్రాజెక్టు సమగ్ర నివేదికలో మార్పులు, చేర్పులు చేయాల్సి వచ్చిందని మురళీధర్ అంగీకరించారు. బ్యారేజీల వైఫల్యానికి క్వాలిటీ కంట్రోల్ కూడా కారణమే అని, బ్యారేజీల నిర్మాణం జరిగిన నాలుగేళ్లలో ఒక్కసారి మాత్రమే తనిఖీలు చేయడం తప్పేనని ఒప్పుకున్నారు. వేల కోట్ల రూపాయల ప్రజా ధనంతో కాళేశ్వరం ప్రాజెక్టు పనులు జరుగుతుంటే.. ఎప్పటికప్పుడు ఎందుకు తనిఖీలు చేయలేదని మురళీధర్‌ను కమిషన్ నిలదీసింది.

2016 నుంచి 2020 దాకా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం జరిగితే వరంగల్ లోని క్వాలిటీ కంట్రోల్ విభాగం ఒక్కసారి మాత్రమే తనిఖీ చేసినట్టు రికార్డులు చెబుతున్నాయి. 3 నెలలకు ఒకసారి క్వాలిటీ కంట్రోల్ తనిఖీలు చేసి, పనులు నాణ్యతా ప్రమాణాలకు లోబడే జరుగుతున్నాయా? లేదా ? అనే విషయాన్ని నిర్ధారించాల్సి ఉండగా, నాలుగేళ్లు కేవలం ఒక్కసారి మాత్రమే తనిఖీలు చేసి, పనులు క్వాలిటీగా జరిగాయని ఏ విధంగా నిర్ధారించారని కమిషన్? ప్రశ్నించింది. దానికి మురళీధర్ బదులిస్తూ బ్యారేజీల వైఫల్యానికి క్వాలిటీ కంట్రోల్ వైఫల్యం కూడా కారణమని, 2 వారాలకు ఒకసారి తనిఖీలు జరగాల్సి ఉండగా ఆ పని చేయలేదని మురళీధర్ సమాధానం ఇచ్చారు. క్వాలిటీ కంట్రోల్ పరీక్షలు చేయించకుండా చెల్లింపులు చేశారా? రూ.1,342.72 కోట్ల పనులకు ఏ



జస్టిస్ పీసీ ఘోష్



# కాళేశ్వరం ఉచ్చు..!

ప్రాతిపదికన చెల్లింపులు జరిపారు? రిజిస్టర్లలో ఎందుకు మార్పులు చేశారు? అని కమిషన్ ప్రశ్నించింది. బిల్లుల చెల్లింపుల్లో కూడా ఎందుకు మార్గదర్శకాలు పాటించలేదని నిలదీసింది. హైపవర్ కమిటీ వేసిన తర్వాతే కాళేశ్వరంపై నిర్ణయం తీసుకున్నారా? కాళేశ్వరం డీపీఆర్‌ను అనుమతి కోసం సీడబ్ల్యూసీలో దాఖలు చేశాక.. ఎవరి ఆదేశాల మేరకు మార్పు చేశారు? అని కమిషన్ ప్రశ్నించింది. ప్రాణహిత చేవెళ్ల ఎత్తిపోతల పథకాన్ని రీ డిజైన్ చేసి, కాళేశ్వరం లిఫ్టు స్కీమ్‌ను అప్పటి ప్రభుత్వం చేపట్టిందని డీపీఆర్‌ను వ్యాప్కోస్ సంస్థ తయారు చేసిందని మురళీధర్ సమాధానం ఇచ్చారు.

కేంద్ర జలవనరుల సంఘంలోని పలు విభాగాలు 17 రకాల అనుమతులు ఇచ్చాకే కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి నేతృత్వంలోని టెక్నికల్ అడ్వైజరీ కమిటీ ప్రాజెక్టుకు క్లియరెన్స్ ఇచ్చిందని చెప్పారు. ఆ తర్వాత ప్రభుత్వ ఆదేశాల మేరకే డీపీఆర్‌లో మార్పులు జరిగాయని మురళీధర్ బదులిచ్చారు. మరి.. 2020 జూన్ 29న బ్యారేజీల నిర్మాణం పూర్తయితే.. 2019 సెప్టెంబర్‌లోనే సబ్ స్టాన్షియల్ కంప్లీషన్ సర్టిఫికెట్ ఎలా ఇచ్చారని కమిషన్ ప్రశ్నించింది. బ్యారేజీల నిర్మాణం పూర్తికాకపోయినా, వినియోగానికి సరిపడేంత పని జరిగిందని నిర్ధారిస్తూ సబ్ స్టాన్షియల్ కంప్లీషన్ సర్టిఫికెట్ ఇవ్వవచ్చా? టెండర్ నిబంధనలకు సంబంధించిన క్లాజుల్లో దీని ప్రస్తావన ఉందా? బ్యారేజీల నిర్మాణం జరుగుతున్న సమయంలో ఏయే రిజిస్టర్లను నిర్వహించాల్సి ఉంటుంది? పనులు పూర్తి కాకున్నా.. వినియోగానికి సరిపడేంత పని జరిగిందని సర్టిఫికెట్లు ఇచ్చే మార్గదర్శకాలు ఉన్నాయా? ఉంటే చూపించండి అంటూ కమిషన్ నిలదీసింది. ఈఈ సర్టిఫికెట్ జారీ చేస్తే.. దానిపై ఎపీఈ చీఫ్ ఇంజనీర్ కౌంటర్ సంతకాలు చేస్తారా? అని ప్రశ్నించింది. ఇండియన్? స్టాండర్డ్ కోడ్ అనుసరించి కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణం జరిగిందా? అని అడిగింది.

కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎవరు అనుమతి చ్చారు? ఒక్కో కాంపోనెంట్ అంచనాలను ఎవరు తయారు చేశారు? పరిపాలన అనుమతులకు హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ కారణమా? అని కమిషన్ ప్రశ్నించింది. పరిపాలనా పరమైన అనుమతులను హెచ్‌ఓడీఏ ఇచ్చిందని సంబంధిత ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్లే కాంపోనెంట్ వారీగా అంచనాలను తయారు చేశారని, సబ్ స్టాన్షియల్ సర్టిఫికెట్ ఇచ్చే అధికారం కానీ, క్లాజు కానీ లేదని మురళీధర్ స్పష్టం చేశారు.

**ఫజల్ విచారణతో క్లారిటీ**

మరోవైపు.. కాళేశ్వరం సాగునీటి ఎత్తిపోతల పథకం నిర్మాణంలో భాగంగా గోదావరి నదిపై బ్యారేజిల నిర్మాణ స్థలాలను పరిశీలించకుండానే వాటిని ఆమోదించినట్టు నీటిపారుదల శాఖకు చెందిన సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఫజల్, జస్టిస్ ఘోష్ కమీషన్‌కు వెల్లడించారు. మేడిగడ్డ ఆనకట్ట నిర్మాణంలో సీకెంట్ పైల్స్‌కు వెళ్లాలని ఎన్ఐటీ వరంగల్ సిఫార్సుల మేరకు అప్పటి కాళేశ్వరం సీఈ చెప్పారని తెలిపారు.

కాళేశ్వరం సీఈ నివేదిక ఆధారంగానే ఆనకట్టల నిర్మాణ స్థలాన్ని పరిశీలించకుండానే క్రాస్ సెక్షన్స్ ఆమోదించినట్లు కూడా స్పష్టం చేశారు. సుందిళ్ల ఆనకట్ట రెండో బ్లాక్ ఏలో అదనపు ఆరు వెంట్లు డిజైన్స్‌లో మొదట లేవని, ఆ తర్వాత డిజైన్లు మార్పులు చేసి కొత్త వెంట్లను చేర్చినట్లు తెలిపారు. మంత్రివర్గ నిర్ణయం మేరకే అదనపు వెంట్ల నిర్మాణం జరిగిందని వెల్లడించారు.

**ఇంజనీర్ల అంతర్మథనం**

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై అన్ని కోణాల్లో న్యాయ విచారణ జరుగుతున్న సమయంలో ఇరిగేషన్ ఇంజనీర్లు కొందరు అంతర్మథనానికి లోనవుతున్నారు. గత బీఆర్ఎస్ సర్కారు అట్టహాసంగా చేపట్టి, నిర్మాణం కూడా శరవేగంగా పూర్తిచేసిన ఈ ప్రాజెక్టు అక్రమాలపై ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. గత సంవత్సరం అసెంబ్లీ ఎన్నికల సమయంలో అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించిన పిల్లర్లు కుంగిపోయాయి. దీంతో కాళేశ్వరం నిర్మాణంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇందులో భాగంగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ విభాగం మేడిగడ్డ బ్యారేజికి సంబంధించిన అవకతవకలపై క్షేత్ర స్థాయి విచారణ చేపట్టింది. ఈ విచారణకు సంబంధించిన మధ్యంతర నివేదికను జస్టిస్ ఘోష్ కమిటీకి అందజేశారు.



వినాయక చవితి శుభాకాంక్షలు

గతంలో ప్రతిపాదించిన ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టుకు రీ డిజైన్ చేసినకేసీఆర్ సర్కార్ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద మూడు బ్యారేజీలు, కన్నెపల్లి, సిరిపురం, గోలివాడల వద్ద మూడు పంప్ హౌజుల నిర్మాణం చేపట్టింది. అయితే అప్పుడు క్షేత్ర స్థాయిలో ఉంటూ వేగవంతంగా పనులు చేయించిన ఇంజనీర్లకు సరైన గుర్తింపు రాలేదన్న ఆవేదన వ్యక్తం అయింది. ముఖ్యమంత్రితో పాటు ఉన్నతాధికారుల వద్ద కొంతమంది సీనియర్ ఇంజనీర్లు క్రెడిట్ తమదేనని చెప్పుకున్నారని, దీంతో అప్పుడు నిర్విరామంగా శ్రమించిన తమకు ఎలాంటి గుర్తింపు రాకుండా పోయిందన్న ఆవేదన వ్యక్తం అయింది.

తాజాగా విజిలెన్స్ విభాగం అధికారులు జస్టిస్ ఘోష్ కమిటీకి ఇచ్చిన నివేదికలో 21 మంది ఇంజనీర్ల వైఫల్యాలే కారణమని తేల్చినట్టుగా వెలుగులోకి రావడంతో ఈ ఉచ్చులో తాము ఇరుక్కుంటున్నామన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. సర్కారు లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయడంలో కృతార్థులమైనప్పటికీ ఫలితం లేకపోగా నిర్మాణంలోని అవక తవకలకు తమనే బాధ్యులను చేసే పరిస్థితి వస్తోందా? అన్న భయం ఇంజనీర్లను వెంటాడు తోంది.

మరో వైపున జస్టిస్ ఘోష్ కమిషన్ అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించడంతో ఇప్పటి వరకు మేడిగడ్డకే పరిమితం అయిన విచారణ నివేదిక త్వరలో ఆ రెండు బ్యారేజీలపై కూడా సిద్ధం కాక తప్పేలా లేదు.

దీంతో మరికొంతమంది ఇంజ నీర్లు కూడా ఈ వ్యవహారంలో ఇరుక్కునే ప్రమాదం ఉంటుందేమోనన్న చర్చ కూడా సాగుతోంది. దీంతో ఎటువైపు నుంచి ఉపద్రవం ముంచుకొస్తుం దోనన్న ఆందోళన కాళేశ్వరం ఇంజనీర్ వర్గాలను వెంటాడుతోంది.

**సుజాత గోపగోని**
సీనియర్ జర్నలిస్ట్, 6302164068

**రాష్ట్ర ప్రభుత్వం ఒక్కరోజే 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను విజయవంతంగా నిర్వహించి రికార్డు సృష్టించింది. ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ గ్రామసభల్లో ఉపాధి హామీ పథకంలో చేపట్టబోయే పనులకు సంబంధించి జాబితాతోపాటు స్వర్ణ గ్రామ పంచాయతీకి సంబంధించి రూ.4,500 కోట్ల విలువైన పనులకు ఆమోదం లభించింది. సర్పంచులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు ఈ సభల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కోనసీమ జిల్లా వానపల్లిలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొనగా, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కడప జిల్లా రైల్వేకోడూరు మండలంలోని మైసూరావారిపల్లెలో జరిగిన గ్రామసభలో పాల్గొన్నారు. ఆయనతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్ కృష్ణతేజ పాల్గొన్నారు. బీజేపీ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ పార్వతీపురం మన్యం జిల్లా వెంకంపేటలో పాల్గొనగా, ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రులు ఆయా జిల్లాల్లో గ్రామసభల్లో పాల్గొని సర్పంచులలో నూతనోత్తేజాన్ని కలిగించారు. ఎమ్మెల్యేలు కూడా విధిగా ఏదో ఒక గ్రామసభలో పాల్గొని గ్రామసభల ప్రాధాన్యాన్ని తెలియజేశారు.**




# పంచాయతీలకు శుభ

ప్రతి పంచాయతీకి ఒక ప్రత్యేకాధికారిని నియమించి గ్రామసభ నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. ఆయా గ్రామాల్లో ఏయే పనులు అవసరమో అధికారులు ముందుగానే గుర్తించి గ్రామసభలో ప్రవేశపెట్టి ఆమోదించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి గ్రామసభల ద్వారా ఉపాధి పనులకు ఆమోదం లభించడంతో ఉపాధి హామీ సిబ్బందికి ఊరట లభించింది. సర్పంచులు ఇకపై గ్రామసభలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఇది మార్గదర్శకంగా నిలిచిందంటున్నారు. ఆయా సభల్లో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చేసిన ప్రసంగాలు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచుల్లో ఆత్మసైర్యం నింపాయి. గ్రామ పంచాయతీలు ఒక వైభవ స్థితికి వస్తాయని, గ్రామ పంచాయతీల బలోపేతానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని నమ్ముతున్నారు. దీంతో గ్రామాలకు దక్కాల్సిన నిధులు, విధులు సమకూరతాయని, సాక్షాత్తు ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్‌శాఖ, గ్రామీణాభివృద్ధిశాఖను నిర్వహించడంతో ఆ శాఖకు అత్యంత ప్రాధాన్యమేర్పడిందని పేర్కొంటున్నారు. చాలా జిల్లాల్లో 75 శాతం వరకు వైసీపీ సర్పంచులు ఉండటంతో కొందరు సభలకు రాకున్నా మిగతా వారు మాత్రం పాల్గొని గ్రామ సభలను నిర్వహించారు.

**పంచాయతీలకు జవసత్వాలు**

రాష్ట్రంలో కుప్పకూలిన పంచాయతీరాజ్ వ్యవస్థకు జవసత్వాలు నింపేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గ్రామ పంచాయతీలకు అత్యంత కీలకమైన గ్రామసభ నిర్వహణపై మొట్టమొదట దృష్టి సారించింది. గ్రామాల్లో స్థానిక పాలన సక్రమంగా జరగాలంటే గ్రామస్థుల సమష్టి నిర్ణయం ఉండాలి. దానికి మూలం గ్రామసభలు. అవి మొక్కుబడిగా కాకుండా వాస్తవంగా ప్రజల భాగస్వామ్యంతో జరిగితే ప్రజల మనోభావాలను పంచుకునే అవకాశముంటుంది. కేంద్రం కూడా గ్రామ సభలను బలోపేతం చేసేందుకు నిర్ణయ్ అనే పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. ప్రజల భాగస్వామ్యం కల్పించడం, పారదర్శకత, జవాబు దారీతనం పెరిగేలా గ్రామసభలు నిర్వహించేందుకు పోర్టల్‌ను అభివృద్ధి చేసింది. ఈ నేపథ్యంలో ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖను అధ్యయనం చేశారు. కొన్ని రాష్ట్రాల్లో గ్రామ పంచాయతీలు బలోపేతమవ్వడం వెనుక మూలాలను పరిశీలించారు. అక్కడ పనిచేసి వచ్చిన పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ కృష్ణతేజ అనుభవంతో వ్యవస్థను బలోపేతం చేయాలని భావించారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు గ్రామసభలు నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా దానిని చేపట్టాలని నిర్ణయించారు. తద్వారా గ్రామ సభల ప్రాధాన్యాన్ని స్పష్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్రంలో పంచాయతీ వ్యవస్థలను బలోపేతం చేయడంలో భాగంగా ఇటీవల సీఎం చంద్రబాబు పలు సూచనలు చేశారు. స్వర్ణ గ్రామ పంచాయతీ పేరుతో గ్రామాల్లో నాలుగు రకాల సౌకర్యాలు సమకూర్చాలన్నారు. కుటుంబాలకు కనీస అవసరాలైన విద్యుత్, తాగునీటి కనెక్షన్లు, మరుగుదొడ్లు, ఎల్‌పీజీ కనెక్షన్లకు ప్రాధాన్యమివ్వాలన్నారు. గ్రామాలకు ఉమ్మడి సౌకర్యాలైన తాగునీటి సరఫరా పథకం, డ్రైనేజీ, ద్రవ,ఘన వ్యర్థాల నిర్వహణ, వీధిలైట్లు, సీసీ రోడ్లు, అన్ని గ్రామాల మార్కెట్లకు,

సమీప నగరాలకు రహదారి సౌకర్యం కల్పించాలి. గ్రామ పంచాయతీ రోడ్లు, అంతర్గత రోడ్డు, లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలి. గ్రామాల్లో మౌలిక వసతులైన కందకాలు, ఫారంపాండ్స్ ఏర్పాటు చేయాలి. నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి. ఉద్యాన వనం, సెరికల్చర్‌కు అవసరమైన మౌలిక వసతులు, పశువుల కొట్టాలు, పశువులకు సంబంధించిన వసతులు ఏర్పాటుచేయాలి. వీటన్నింటినీ సాధించడం ద్వారా స్వర్ణ గ్రామ పంచాయతీలను సాధించుకోవచ్చని సీఎం పేర్కొన్నారు. పైన పేర్కొన్న అంశాలన్నింటినీ గ్రామసభల్లో చేర్చారు. సభకు రెండు రోజుల ముందు



# తరుణం

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1452 కోట్లు విడుదల చేసింది. గ్రామ పరిధిలోని స్థానిక సంస్థలకు రూ.998 కోట్లు.. అర్బన్ పరిధిలో రూ.454 కోట్లు విడుదల చేశారు. అలాగే పంచాయతీల్లో స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. మేజర్ పంచాయతీలకు గతంలో రూ.250, మైనర్ పంచాయతీల్లో రూ.100 మాత్రమే నిధులు కేటాయించగా వాటిని రూ.25,000, రూ.10,000 లకు పెంచింది. ఈ చర్యలన్నీ పంచాయతీలకు మంచిరోజులు రానున్నాయనేందుకు సంకేతంగా కనిపిస్తున్నాయి.

**ముఖం చాటేసిన వైసీపీ సర్పంచులు**

రాష్ట్రంలో స్థానిక సంస్థలకు దాదాపుగా 70 శాతం మంది వైసీపీ నాయకులే ప్రతినిధులుగా ఉన్నారు. సర్పంచ్ నుంచి జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్ వరకు ఇలా అన్ని విభాగాల్లోనూ వైసీపీ నేతలే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో గ్రామ సభలకు కొంతమంది వైసీపీ సర్పంచులు ముఖం చాటేశారు. సర్పంచులు ఎన్నికల్లో గెలిచాక తొలిసారిగా వారు ప్రాతినిధ్యం వహిస్తున్న పంచాయతీల్లో అత్యంత కీలకమైన గ్రామసభలను ప్రభుత్వం నిర్వహిస్తుంటే కొంత మంది వైసీపీ సర్పంచులు సభలకు దూరంగా ఉన్నారు. మరి కొందరు, తమకు సమాచారం ఇవ్వలేదని కుంటి సాకులు చెబుతూ సభలకు గైర్హాజరయ్యారు. మరికొన్ని ప్రాంతాల్లో వైసీపీ సర్పంచులు సభలకు హాజరై కూటమి ప్రజాప్రతినిధులతో కలిసి వేదికపై ఆశీనులయ్యారు. గ్రామసభను విజయవంతంగా పూర్తి చేయడంతో పాటు పంచాయతీ పరిధిలో చేపట్టాల్సిన పనులు, ప్రజల సమస్యలను తెలుసుకుని ఆ దిశగా చర్చించి అక్కడికక్కడే మరికొన్ని ప్రతిపాదనలు కూడా పంచాయతీ తీర్మానం పుస్తకంలో నమోదు చేశారు. వైసీపీ సర్పంచులు హాజరుకాని సభల్లో పంచాయతీ కార్యదర్శులు తీర్మానాలు చేయించారు. దీంతో అత్యధిక పంచాయతీల్లో సభలు విజయ వంతమైనట్లయింది.

**రూ. 4,500 కోట్ల విలువైన పనులకు తీర్మానాలు**

'మన పంచాయతీ... మన సాధికారత' నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా ఊళ్ల బాగు కోసం ప్రతి ఒక్కరూ పాల్గొనేలా ప్రచారం చేసి తగు చర్యలు తీసుకున్నారు. ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో గ్రామీణ మౌలిక సదుపాయాలు, నీటి సంరక్షణ కోసం 49 రకాల పనులు, వ్యవసాయ అనుబంధ పనులు 38 రకాలు చేపట్టేందుకు ఈ సభల్లో తీర్మానాలు చేశారు. మొత్తం 87 రకాల పనులు, వేతనాలకు రూ.4,500 కోట్లు నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. 9 కోట్ల పనిదినాలు, 87 రకాల పనులతో 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకం ఉపయోగపడుతుంది. గ్రామ సభలు నిర్వహించడంతో పాటు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఆయా గ్రామాల్లో అందుతున్న సౌకర్యాలు తెలుపుతూ నాలెడ్జి బోర్డులు ఏర్పాటు చేశారు.

**గతంలో ఏమైంది?**

ఉపాధి హామీ పథకంలో భాగంగా గత ప్రభుత్వంలో రూ.40,579 కోట్లు నిధులు వచ్చాయి. గ్రామీణాభివృద్ధి కోసం ఈ నిధులను సక్రమంగా వాడి ఉంటే దాని ఫలాలు కనిపించేవి. కానీ ఆ



వినాయక చవితి శుభాకాంక్షలు

నిధులను ఇష్టానుసారం ఖర్చు చేశారు. గత ప్రభుత్వంలో పంచాయతీల ఆదాయం గణనీయంగా తగ్గిపోయింది. 2014–19 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీల ఆదాయం రూ.240కోట్లు ఉంటే 2019–23 సంవత్సరాల్లో కేవలం రూ.170 కోట్లే వచ్చింది. క్షేత్రస్థాయిలో పంచాయతీల ఆదాయం తగ్గిపోవడానికి గత ప్రభుత్వ విధానాలే కారణం. కూటమి ప్రభుత్వం పంచాయతీలకు సర్వ స్వతంత్రత తీసుకురావాలనే సంకల్పంతో పని చేస్తోంది. ఆయా గ్రామాల ప్రత్యేకతలను గ్రామసభల్లో గుర్తించి, నిర్ణయించి వాటిని ప్రమోట్ చేయాలని భావించింది. తయారు చేసే విశిష్టమైన వస్తువులు, ఆహార పదార్థాలను ఎగుమతి చేసి సంపద సృష్టించే మార్గాలను అన్వేషించడమే తమ లక్ష్యంగా పేర్కొంది. పంచాయతీల్లో చాలా భూమి నిరుపయోగంగా ఉంటోంది. దాన్ని క్రమ పద్ధతిలో వినియోగించుకోవాలి.

స్వచ్ఛ భారత్‌ను మరో మెట్టు ఎక్కించేలా గ్రామ పంచాయతీల్లో ఓ ప్రణాళిక ప్రకారం ఎక్కడా చెత్త లేకుండా క్లీన్, గ్రీన్ గ్రామాలుగా తయారు చేసేలా దృష్టి పెడుతున్నారు. పంచాయతీలకు సంబంధించి వృథాగా ఉన్న స్థలంలో కలప మొక్కలను పెంచాలని భావిస్తున్నారు. గ్రామాల్లో ఎకో టూరిజం అభివృద్ధి చేసే ఆలోచన చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పనులను పర్యవేక్షించాల్సిన, నిధుల దుర్వినియోగాన్ని అరికట్టాల్సిన సామాజిక తనిఖీ విభాగం సక్రమంగా పని చేయలేదు. ఆ విభాగానికి కూడా పోలీస్ అధికారిని హెడ్‌గా పెట్టాలని ఆలోచిస్తున్నారు. పంచాయతీల్లో పెండింగ్‌లో ఉండిపోయిన రూ.2వేల కోట్ల ను కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. మెటీరియల్ కాంపోనెంట్ గ్రాంట్‌ను త్వరలోనే ఇస్తామంటోంది.



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్

# మార్క్సిస్టు వెర్రి.. దైవదూషణ



వయినాడ్ విపత్తు ఘోరమైనది. ఆ సమయంలో కేరళ భావి మార్క్సిస్టులు ప్రజల ప్రాణాలను విపత్తుకు వదిలిపెట్టేశారు. ఇప్పుడు మాత్రం ఆ బాధితులను ఆదుకోవడానికి పరమ వికృత రీతిలో నిధి సేకరణ మొదలుపెట్టారు. ఆ నిధి సేకరణ పద్ధతి దైవ దూషణతో సమానం అంటూ ముస్లిం మత గురువులు వీరంగం వేస్తున్నారు. వీళ్లు కూడా జనం వరదల్లో కొట్టుకుపోతుంటే అటు కూడా చూడలేదు. సేవ చేసిందల్లా ఆర్‌ఎస్‌ఎస్ వారు. సరే అసలు విషయం–వయనాడ్ బాధితులను, మృతుల కుటుంబాలను ఆదుకునేందుకు డీవైఎఫ్ఐ ఒక కార్యక్రమం చేపట్టింది. దాని పేరు 'పందిమాంసం సవాలు'. డెమ్రాక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అనే డీవైఎఫ్ఐ సీపీఎం అనుబంధ సంస్థ.

కాసరగోడ్‌లోని రాజాపురం అనేచోట ఆగస్ట్ 10న డీవైఎఫ్ఐ ఈ ఘనకార్యం నిర్వహించింది. 350 కిలోల పందిమాసం అమ్మారు. ఆగస్ట్ 18న ఇంకో విడత సవాలు కూడా అయింది. ఎంత అపచారం! ఈ చాలెంజ్‌లన్నీ దైవదూషణను పరిచయం చేయడానికే అంటూ రాష్ట్ర సున్నీ యువజన యోజన సంఘం కార్యదర్శి నజార్ ఫైయజ్ కూడియాతి ఫేస్‌బుక్‌లో వాపోయారు. కాస్త వింతగా అనిపించినా అతడి వివరణ ఇంకాస్త తెలియాలి. "వయనాడ్ ఉత్పాతంలో బతికి బయట పడిన వారు పందిమాంసం తినడం నిషిద్ధం అన్న సంగతి డీవైఎఫ్ఐకి తెలుసు. అయినా సరే, ఆ సంస్థ కొత్తమంగళం శాఖ ఇలా పోర్క్ సవాల్ అంటూ అమ్మి నిధులు సేకరిస్తున్నది. విషాదం నుంచి బయటపడిన చాలామందికి పందిమాంసం నిషిద్ధమని తెలిసినా నిధులు సేకరించేందుకు దానిని ఉపయోగిస్తున్నారంటే అది వారిని అవమానించడమే.

ఈ రీతిలో నిధులు సేకరించాలంటే ఆహార పదార్థాలే లేవా? వాటితో చాలెంజ్ చేయవచ్చు కదా!" అన్నాడాయన. ముస్లిం పండితుడు, బోధకుడు జియాదీన్ ఫైజీ (జామియా నూరియ్యా అరాబియ్యా, పాలక్కాడ్) కూడా ఈ చాలెంజ్ పట్ల వ్యతిరేకత వ్యక్తం చేశాడు. తీరా ఈయన ఫేస్‌బుక్‌లో ఇలా పోస్టు పెట్టిన తరువాత ఉపసంహరించాడు. పోర్క్ చాలెంజ్‌ని ద్వేషించవచ్చు. లేదా మెచ్చుకోవచ్చు. ఈ రెండూ చేసే హక్కు మన దేశంలో ఉంది. అయితే దీనిని వివాదం చేస్తే, ఆ పని చేసినవాళ్లకి ప్రచారం వస్తుంది కాబట్టి తాను పోస్ట్‌ను ఉపసంహరించానని ఆయన వివరణ ఇచ్చాడు. అయితే దీని వెనకాల రాజకీయ ప్రయోజనం ఉన్న మాట నిజం అని మాత్రం ముక్తాయించారు.

యథాప్రకారం ముస్లిం పెద్దల వాదనలను డీవైఎఫ్ఐ కాసరగోడ్ జిల్లా అధ్యక్షుడు షాలు మాథ్యూ కొట్టి అవతల పారేశాడు. ఇంతకు ముందు మేం చాలా చాలెంజ్‌లు నిర్వహించాం. బిర్యానీ చాలెంజ్, ఫిష్ చాలెంజ్, వెజిటబుల్ కిట్ చాలెంజ్ కూడా నిర్వహించాం, గుర్తు లేదా? అన్నాడాయన. అక్కడితో ఆగలేదు. రాజాపురంలో నిర్వహించిన పోర్క్ సవాల్ భలే విజయవంతమైంది. అక్కడ పందుల ఫారాలు కూడా ఎక్కువే అన్నాడు. ఈ మత పెద్దలు ఇలా అంటున్నారు కానీ, ముస్లింల నుంచి మాకేమీ అభ్యంతరాలు రాలేదు అంటున్నారు డీవైఎఫ్ఐ కొత్తమంగళం ప్రాంత కార్యదర్శి. ఇలాంటి చాలెంజ్‌లు ఈ మధ్య దేశమంతటా జరుగుతున్నాయి. కొవిడ్ బాధితుల నిధుల కోసం కేరళలో మార్క్సిస్టు పార్టీ అనుబంధ సంస్థ బిర్యానీ చాలెంజ్ నిర్వహించేవారు. ఈ చాలెంజ్‌ను దీటుగా పూర్తి చేసినవారి పేర్లను ముఖ్యమంత్రి స్వయంగా చదివేవారు. అసలు ధర కంటే ఎక్కువ ధరతో ఆయా చాలెంజ్ వస్తువులను జనానికి అంట గట్టడమే చాలెంజ్ అంటే. ఇంతకీ ఇందులో జీవ హింస లేదా? లేదు. ఇటు మార్క్సిస్టులకీ లేదు. అటు ముస్లింలకీ లేదు. ఉన్నవల్లా గొడవలు. కానీ హిందువుల పండుగలలో, ముఖ్యంగా జాతరలలో బలులు మాత్రం వీళ్లకి పెద్ద జీవహింసగా కనిపిస్తుంది. ★

# మైనారిటీ పెంపకం



ఇద్దరు విద్యార్థుల మధ్య గొడవ మతం రంగు పులుముకుందని ఒక పత్రిక పాపం మొసలి కన్నీరు కార్చింది. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఆగస్ట్ 16వ తేదీన జరిగిన గొడవ అది. హోంవర్క్ దగ్గర వచ్చిన గొడవతో ఒక ముస్లిం కుర్రాడు సాటి విద్యార్థినిని కత్తితో పొడిచాడు. ఆ కుర్రాడు 19వ తేదీన చనిపోయాడు. అసలు హోంవర్క్ విషయంలో ఇద్దరు విద్యార్థుల మధ్య గొడవ చంపుకునే వరకు ఎలా వెళ్లింది? అందులో మళ్లీ హిందువుల పిల్లవాడే ఎందుకు చచ్చిపోవాలి? ముస్లిం కుర్రాడే ఎందుకు పొడిచే ధైర్యం కలిగి ఉండాలి? ఇవన్నీ జవాబు దొరకని ప్రశ్నలు కావు. చాలామంది మాట్లాడడానికి ఇష్టపడని విషయాలు మాత్రమే.

ఇంతకీ ఆ ఇద్దరు విద్యార్థులకీ చిరకాలంగా వైరం ఉందట. హోంవర్క్ బుక్ తాను అడిగినా ఇవ్వకుండా, మరొకరికి ఇచ్చినందుకు ఆగ్రహించిన ఆ ధైర్యం కలిగిన విద్యార్థి కత్తితో పొడిచాడు. అది కూడా ఎక్కడ పొడిస్తే కచ్చితంగా ప్రాణం పోతుందో అక్కడే, తిరుగు లేకుండా పొట్టలో పొడిచాడు. ఇవన్నీ పోలీసులు చెప్పినవే.

రాష్ట్ర ప్రభుత్వం బీజేపీది కాబట్టి ఈ విద్యార్థికి ప్రత్యేక వైద్యం కోసం నిపుణులను నియమించింది. అయినా అతడిని రక్షించలేనంత పకడ్బందీగా కత్తితో పొడిచాడు భావి భారత మైనారిటీ వర్గీయుడు. అసలు ఆ కుర్రాడు బడికి వస్తూ కూడా కత్తి ఎందుకు తెచ్చాడు?

ఈ సంగతి అతడి తండ్రి చెప్పగల దేమోనని కొడుకుతో పాటు అతడిని కూడా అరెస్టు చేశారు పోలీసులు. అయితే జనానికి కాస్త ఊరట కలిగించే రీతిలో ఈ కత్తివీరుడైన ముస్లిం బాలకుడి కుటుంబం నివసిస్తున్న ఇంటిని పోలీసులు కూల్చేశారు. కానీ అది అద్దె ఇల్లు. అద్దె ఇల్లే కాదు, చట్ట విరుద్ధంగా నిర్మించినది కూడా.

అటవీ భూమిని ఆక్రమించి కట్టారట. రషీద్ ఖాన్ అనేవాడు దీని యజమాని. ★


వినాయక చవితి శుభాకాంక్షలు

# ఆరోగ్య మైత్రి హెల్త్ క్యూబ్ ఓ వరం

ఇటీవల తన ఉక్రెయిన్ పర్యటన సందర్భంగా ప్రపంచంలోనే తొలి 'పోర్టబుల్ ఆసుపత్రి' అయిన 'ఆరోగ్య మైత్రి హెల్త్ క్యూబ్'లు నాలుగింటిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యుద్ధంతో నలిగిపోతున్న ఆ దేశానికి కానుకగా ఇచ్చారు. అత్యవసరం వైద్య చికిత్స కోసం ఉపయోగించే ఈ క్యూబ్‌లు సైనిక దళాలకు ఒక వరం. అందుకే, మన దేశంలో కూడా భారతీయ సైన్యం, వైమానిక దళం కలిసి తొలిసారి లద్దాక్‌లో 15,000 ఎత్తునుంచి పారాచూట్ ద్వారా జార విడిచారు.

అత్యంత విషమ పరిస్థితుల్లో ఉపయోగించే ఈ క్యూబ్‌లను భీష్మ్ (భారత్ హెల్త్ ఇనిషియేటివ్ ఫర్ సహయోగ హిత అండ్ మైత్రి) ప్రాజెక్టు కింద దేశీయంగా అభివృద్ధి చేశారు. వీటిని మారుమూల, చొరబడలేని ప్రదేశాల్లో పారాచూట్‌ల ద్వారా బట్వాడా చేయడమే కాదు, వాటిని తక్షణమే క్రియాశీలకం చేయవచ్చు. మానవీయ సహాయం, విపత్తు ఉప శమనం (హెచ్‌ఎడిఆర్)లో భాగంగా అవస రమైన ప్రాంతాలకు కీలక సరఫరాలను బట్వాడా చేయడ మన్న ప్రధానమంత్రి మోదీ దార్శనికతతో ఇది సమలేఖనం అవుతుందని రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది.





వైమానికదళ వర్గాల ప్రకారం, ప్రత్యేక ఆపరేషన్లలో ఉపయోగించే సి130–జె విమానాన్ని ఉపయోగించి, నిర్దిష్ట ప్రదేశంలో పారాచూట్ ద్వారా దీనిని వైమానిక దళం జారవిడిచింది. కార్యాచరణ నైపుణ్యానికి ప్రసిద్ధి చెందిన భారతీయ సైన్యానికి చెందిన పారా బ్రిగేడ్ ఖచ్చితత్వంతో జారవిడచగల అత్యాధునిక పరికరాలను ఉపయోగించి, దానిని మోహరించడంలో కీలక పాత్ర పోషించింది.

ప్రకృతి వైపరీత్యాలు తరచుగా సంభవించే లద్దాక్‌లోని ఎత్తైన ప్రదేశాలలోనూ, కఠినమైన వాతా వరణంలోనూ ఇటువంటి ట్రామా కేర్ (క్షతగాత్రులకు చికిత్స) అత్యవసరం. అనేక సందర్భాలలో సజీవంగా ఉన్న సైనికులను లేదా అక్కడ మోహరించి ఉన్న వారికి వైద్యసేవలు అత్యవసరమైనప్పుడు సరైన సమయంలో వారిని ఆసుపత్రులకు తీసుకు వెళ్లడం కొన్నిసార్లు కష్టమవుతుంది. అటువంటి పరిస్థితుల్లో ఈ సౌకర్యం వారికి ప్రాణాలను కాపాడేందుకు ప్రాణ రక్షకునిగా పనిచేస్తుంది. మారుమూల, పర్వత ప్రాంతాలలో మానవీయ సహాయం, విపత్తు ఉప శమనం (హెచ్ ఎడిఆర్) కార్యకలాపాలకు తోడ్పడే సైనిక పరికరాల సామర్థ్యాన్ని ఈ ఆపరేషన్ పట్టి చూపుతుంది.

**ఇంతకీ ఈ ఆరోగ్య మైత్రి క్యూబ్ ఏమిటి?**

ప్రాజెక్టు భీష్మ్ కింద అభివృద్ధి చేసిన ఈ ఆరోగ్య మైత్రి క్యూబ్ 200 మంది క్షతగాత్రులకు తక్షణ, సమగ్ర చికిత్సను అందించగలదు. వైద్యం అత్యవసర మైన పరిస్థితుల్లో విపత్తు ప్రతిస్పందనను పెంచేందుకు తగిన వినూత్న సాధనాలతో దీనిని రూపొందించారు. క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన సమన్వయం, తక్షణ పర్యవేక్షణ, వైద్య సేవల నిర్వహణను సులభతరం చేసేందుకు వీటిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ– కృత్రిమ మేథ), డేటా అనలెటిక్స్‌తో అనుసంధానం చేశారు. ఈ మొత్తం యూనిట్ తేలికగా రవాణా చేయగలిగిన 72 భాగాలను కలిగి ఉంటుంది. ఇవి చేతితో, సైకిల్ లేదా డ్రోన్ ద్వారా తీసుకువెళ్లేంత సాటిలేని సరళతను కలిగి ఉంటాయి. ప్రాథమిక చికిత్స నుంచి అత్యాధునిక వైద్య, సర్జికల్ సంరక్షణ అవసరం అయ్యే పెద్ద సంఖ్యలో క్షతగాత్రులున్న సందర్భంలో, కేవలం 12 నిమిషాల్లో దీనిని ఏర్పాటు చేసి, చికిత్సను అందించే సామర్థ్యాన్ని ఈ క్యూబ్ కలిగి ఉంటుంది. తక్షణమే ఏర్పాటు చేయగల సామర్థ్యం దీని అత్యంత కీలకమైన లక్షణం. తద్వారా, అత్యవసర పరిస్థితుల్లో అత్యంత అవసరమైన ప్రాథమిక చికిత్స నుంచి నిశ్చయాత్మక చికిత్స మధ్య గల కీలక సమయ అంతరాన్ని సమర్ధవంతంగా తగ్గిస్తుంది.

ఈ క్యూబ్‌లు బలంగా, జలనిరోధితను కలిగి, చాలా తేలికపాటి బరువుతో ఉంటాయి. వీటిని విభిన్న కన్ఫిగరేషన్లకు అనుగుణంగా రూపొందించారు. ఈ కారణంగా భిన్న అత్యవసర పరిస్థితుల్లో వీటిని ఉపయోగించడానికి అనువుగా ఉంటుంది. విమానాల నుంచి జారవిడచడం నుంచి ఉపరితల రవాణా వరకూ ఈ క్యూబ్‌ను ఎక్కడైనా, ఎప్పుడైనా మోహరించి, తక్షణ ప్రతిస్పందన సామర్థ్యాన్ని నిర్ధారించవచ్చు. ఈ క్యూబ్ కీలక లక్షణం దాని అత్యాధునిక వైద్య పరికరాలు, సమర్థవంతంగా దానిని తిరిగి ప్యాక్ చేసి, తిరిగి మోహరించేందుకు ఆర్‌ఎఫ్‌ఐడి– ట్యాగ్‌ను కలిగి ఉండడమే. అందచేసిన టాబ్లెట్‌లో అనుసంధానం చేసిన అత్యాధునిక భీష్మ్ సాఫ్ట్‌వేర్ వ్యవస్థ దానిని ఉపయోగించేవారికి అవసరమైన వస్తువులు ఎక్కడ ఉన్నాయో తక్షణమే కనుగొనడానికి, పర్యవేక్షణకు, ఉపయోగించడానికి తోడ్పడు తుంది. దీనికి తోడుగా కాలం చెల్లిన వాటిని విసర్జించడానికి సహాయం చేసి, తదుపరి మోహరింపులకు సంసిద్ధతను నిర్ధారిస్తుంది.

అయోధ్యలో రామాలయంలో బాలరాముని ప్రతిష్ఠ సందర్భంగా ఈ క్యూబ్‌లను వాడిన సంగతి తెలిసిందే. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి సుమారు ఎనిమిదివేల మంది ప్రముఖులు, అతిథులు హాజరవు తున్న నేపథ్యంలో ఎటువంటి పరిస్థితినైనా తక్షణమే ఎదుర్కొనేందుకు వీటిని ఉపయోగించారు.

– జాగృతి డెస్క్

కథ

# ఆదివారం

వేముగంటి శుక్తిమతి

ఆదివారంనాడు ఆలస్యంగా నిద్రలేవడం, లేచాక ఆమూలాగ్రం పేపర్ చదవడంలో ఉన్న ఆనందం నాకు దేనిలో ఉండదు.

"మీరు పేపరు పట్టారంటే ఓమానాన వదలరు. ఆదివారం సినిమాకెళ్లటం, షాపింగ్ చేయడం, హోటల్ భోజనం అన్నీ మరో ఆదివారానికి వాయిదా" లోపలి నుండి సుమతి గొంతు.

ఇంతలో ఫోను మోగింది. వంటింట్లో ఉన్న సుమతి గబగబా బయటికి వచ్చి చేతితో సుదుటిని వాయించుకుంటూ చిరాకుగా మొహం పెడితే పట్టించుకోకుండా "రఘు ఫోన్" సంతోషంతో అంటూ వాడితో ఫోన్లో మాట్లాడి మరోమారు నా జీవితాన్ని నెమరు వేసుకున్నాను.

'నాన్న కిష్టమైన చదువు, అమ్మకిష్టమైన పెళ్లి, భార్యకిష్టమైన డబ్బు, నగలు ఇలా నా జీవితం జరిగిపోతుంది'.

'మంచి ఇల్లు, ఇల్లాలు, డబ్బు, అంచలంచలుగా ఉద్యోగంలో ప్రమోషన్లు, హోదా అన్నీ ఉన్నా మనసులో ఏదో అశాంతి నా ఆత్మను కట్టిపడేసి ఎదుటివారి మెప్పుకోసం చేస్తున్న ఒక్కొక్క పని నన్ను పాముల కాటేస్తూ, నా స్వభావానికి నా ప్రవర్తన భిన్నంగా ఉన్నట్టు నా లోపల ఇంకెవరో ఉండి నన్ను నియంత్రిస్తున్నట్లు భావన,'

'నా చుట్టూ నేను పనిచేసే కార్పొరేట్ ప్రపంచం లోని అలజడి. కంప్యూటర్ తో పాటు నేను కూడా యంత్రమై సాగించే డబ్బు వేట, హడావిడి'.

'నాకు ఫోన్లో రఘు చెప్పిన మాటలు మరోసారి మనసులో మారుమోగాయి.'

'ఈ రోజు క్యాన్సర్ ఆస్పత్రిలో అన్నదాన శిబిరం ఏర్పాటు అవుతుందని, అక్కడికి నన్ను రమ్మని, ఆ అర్ధాకలితో ఉన్న రోగులకు, వారి బంధువులకు వాళ్ల స్వచ్ఛంద సంస్థ ద్వారా సంతృప్తిగా భోజనం పెట్టే కార్యక్రమంలో పాల్గొనడమనే అవకాశం భగవంతుడు కేవలం మానవుడికే ఇచ్చాడని, దీనివలన ఆత్మ సంతృప్తితోపాటు అర్థవంతమైన జీవితం గడిపామని భావన వస్తుందని, ఈ అవకాశాన్ని పోగొట్టుకోవద్దని, తనకు తోచినంత విరాళం ఇవ్వమని..."

నా మనసులో ఆనందం ఊటబావిలో నీరూరినట్లు ఊరుతుంది.

సాటిమనిషి సహాయార్థ అవయవ దానం, గోదానం, భూ దానం, సువర్ణ దానం, వస్త్ర దానం, విద్యా దానం మొదలైనవన్నీ పరోపకారాలే.

అయినా అన్నింటికంటే ముందుండేది అన్న దానం.

అక్కడి వాళ్లందరూ మొక్కుబడిగా కాకుండా సేవాతత్పరతతో బాధ్యతగా పని చేస్తున్నారు.

వాళ్లంతా ఒకరితో ఒకరికి పరిచయం ఉన్నా వేరే మాటలేవీ మాట్లాడుకోకుండా ప్రతిఒక్కరూ వంట చేసే పనిలో నిమగ్నమైనారు. అందరూ గ్రీన్ డ్రెస్ వేసుకున్నారు. నాకూ ఒకటి ఇచ్చారు.

ఆకుపచ్చ రంగు శక్తిని, బతుకును గాక పచ్చని జీవితానికో గుర్తు.

వంట పూర్తయింది. మేమందరం ఒక్కొక్క పదార్థాన్ని టేబుళ్ల మీదికి చేర్చాం.

విశాలంగా, శుభ్రంగా ఉన్న ఆ స్థలానికి వచ్చిన అవసరాలను నిర్దేశించే ప్రమాద స్థితిలో ఈ సత్కార్యం రాయిని వెన్న ముద్దలా మార్చే మహా ప్రయత్నంలా అనిపించింది నాకు..

ఆకలి అందరికీ ఒకటే. ఆకలి తీర్చే విషయంలో దరిద్రుడినీ, ధనికుడిని ఒకటి చేసేది ఈ అన్నమే.

వేగం అభివృద్ధి మాటున ఉక్కిరిబిక్కిరి అవుతున్న మానవ సంబంధాలన్నీ ఇక్కడ సజీవంగా మారినట్లు అనిపించింది.

ఒక్కొక్కరు ప్లేట్లలో మేము వడ్డిస్తున్న రకరకాల పదార్థాలను చూస్తూ కృతజ్ఞతా భావంతో మా అందరివైపు ఓసారి చూసి తినడం మొదలుపెట్టారు.

ఇంట్లో విశాలమైన డైనింగ్ టేబుల్ మీద అందమైన పింగాణి పాత్రల్లో ఉన్న వంటకాలను వడ్డించుకుని ఆకలి ఉన్నా లేకున్నా సున్నితంగా, నాజూగ్గా తినీ తిననట్లు తినడానికి ఇక్కడ వీళ్లు ఆత్రంగా అవురావురని తినటానికి ఎంతో వ్యత్యాసం అనిపించింది.

వీళ్లు తినే అన్నంలో పరబ్రహ్మ స్వరూపం కనిపించింది.

డబ్బే ముఖ్యం అనుకునే వాళ్లు మనుషుల్ని ప్రేమించలేరు.

మానవసంబంధాలు ఆర్థిక

ఇంటికి చేరేసరికి చాలా చీకటైంది. ఇంట్లో అంతా తుఫాను ముందు ప్రశాంతతలా ఉంది. ఎవరినీ పలకరించకుండా మేడమీదికి వెళ్లాను.

ఇన్నాళ్లూ నేనొక డబ్బు సంపాదించే యంత్రంగా ఉన్నాను.

నాలో తెలియని ఆర్ద్రత, సేవాదృక్పథం ఉందని ఈనాడే తెలుసుకున్నాను.

ఆఫీస్‌కెళ్లేసరికి నేను చేసిన రెండు మూడు ప్రాజెక్టులు విజయవంతమై కంపెనీ



ఆదాయం పెరిగిందని అభినందనల వర్షం. కానీ ఆ పొగడ్తలన్నీ ఇంతకుముందులా చెవులకు విందుగా, మనసుకు ఆనందంగా లేవు.

“ఇంత గొప్ప సక్సెస్నిచ్చిన నీకు కారు గిఫ్ట్ ఇస్తున్నాను” ఎం.డి మాటలు.

ఇంకా ఎవరెవరో వచ్చి ఏవేవో మాటలతో పొగిడేస్తున్నారు.

“ఇంటికి వెళ్లగానే ‘కప్పు కాఫీ ఇస్తావా సుమతీ?’ కుర్చీలో కూర్చుంటూ అడిగాను.

“ఓహ్. దానికేం తక్కువ! కప్పు కాఫీ కాకుంటే రెండు కప్పులిస్తాను” ఆమె కోపాన్ని ప్రదర్శించింది.

సుమతి అనవసరంగా కోపం తెచ్చుకునే మనిషి కాదు. అందుకే ఆమె మొహంలో కాసేపట్లో ప్రశాంతత నెలకొంది.


“సుమతీ! నువ్వు అనుకున్నట్టు నీకు ఆదివారపు ఆనందాలేవి ఇవ్వలేక పోయాను. లక్షల ఖరీదు చేసే కారు గిఫ్ట్ ఇంటికి తెస్తున్నప్పుడు కూడా నాకు ఏ అనుభూతి కలగలేదు.”

“ఏంటండీ! మీరు, ఈ రోజు వింతగా మాట్లాడుతున్నారు?”

“అదే ఆదివారం గురించి. ఆదివారం అంటే విశ్రాంతి తీసుకునే రోజు, నాకు తెలుసు. కానీ అనుకోకుండా ఈ ఆదివారం నేను పాల్గొన్న అన్నదాన కార్యక్రమంలో కడుపు నిండిన వాళ్ల మనస్ఫూర్తిగా కృతజ్ఞతాభావంతో “థాంక్యూ” అన్న ఆ చిన్న మాటలో వెలకట్టలేని భావన నాకు కలిగింది.

“సుమతీ… రఘు నా స్నేహితుడని మాత్రమే నీకు తెలుసు. కానీ స్నేహం కంటే ఎక్కువ వాడంటే నాకు గౌరవం. ఆదర్శం. మా ఇద్దరి ఆలోచనలు, అభిప్రాయాలు ఒకటే. అయినా అందుకు విరుద్ధంగా మా ఇద్దరి పరిస్థితులూ మా జీవిత గమ్యాన్ని కూడా విభిన్నం చేశాయి.

**వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది**



ఆర్థికంగా చితికిపోయిన వాడి కుటుంబం కోసం వాడి జీవితం త్యాగం చేశాడు. బాధ్యతలు మోయటానికి బ్రహ్మచారిగానే మిగిలి పోయాడు.

“అయినా ఎన్నెన్నో స్వచ్ఛంద సంస్థలతో సంబంధం పెంచుకొని తనవంతుగా విరాళాలు సేకరిస్తాడు. కొందరు సహృదయంతో సహాయపడితే మరికొందరు బలీయంగా అవమానాలు చేస్తారు.”

“ఎందుకంటే డబ్బున్న ప్రతి వాడికి ఉదారత్వ ముండదు. ఉదారత్వమున్న ప్రతివాడికి డబ్బు ఉండక పోవచ్చు.”

“సరే, నా రెండు ప్రాజెక్టులు సక్సెస్ అయినందుకు చాలా సంతోషంగా ఉంది. కాసేపలా తిరుగుదాం. పిల్లల్ని రెడీ చెయ్” అంటూ లేచాను.



**వినాయక చవితి శుభాకాంక్షలు**

అనుకున్న సమయానికి అందరం హోటల్‌కు చేరాం.

“సుమతీ ఏమి ఆర్డర్ చేద్దాం?” హోటల్ బాయ్ ఇచ్చిన మెనూ చూస్తూ అన్నాను.

“మీ ఇష్టం” నిరాసక్తిగా అంది సుమతి,

ఎన్నోసార్లు వెళ్లిన ఆ హోటల్ ఆ రోజు కొత్తగా, పరాయిగా అనిపించింది. చుట్టంతా డబ్బు పెట్టుబడి పెట్టి లాభాల కోసం చూసే ప్రదేశంగా, వాళ్ల మాట్లాడుకునేదంతా వ్యాపారధోరణిలా అనిపించింది. అక్కడున్న పదార్థాలన్నీ డబ్బువాసన వస్తున్న వింత భావన.

“ఏమండీ!” సుమతి పిలుపుకు ముందున్న పదార్థాన్ని స్పూన్‌తో కెలుకుతూ ఏదో ఆలోచిస్తున్న నేను ఈ లోకంలోకి వచ్చాను.

‘ఇది కాకుండా ఇతరుల కడుపు నింపే స్థానం ఎక్కడుందో అక్కడికి మీతోపాటు నేనూ వచ్చి ఆ పుణ్యకార్యాన్ని పంచుకుంటానండీ. ఇప్పుడు మీకు ఇష్టమైన ప్రపంచంలోకి మీరు ప్రయాణం చేయాలనుకుంటున్నారు. మీరే నా ప్రపంచమై నేను కూడా మీతో ప్రయాణిస్తాను” అంటూ అక్కడి నుండి లేచిన సుమతిని పిల్లలతోపాటు నేనూ అనుసరించాను.

సృజనాత్మకమైన ఏ కళైనా, పనైనా మనిషిని ఎంత ఎత్తుకు తీసుకుపోతుందో, ఎంతటి అలౌకికానందాన్ని ఇస్తుందో ఆలోచిస్తున్న నాకు ఎంతో సేపటి వరకు నిద్రపట్టదు.

వడ్రంగి చేతిలో సుందరమైన కలప కళాకృతులు, కుమ్మరి చేతిలో రకరకాల మట్టిపాత్రలు, శిల్పకారి చేతిలో చిత్రవిచిత్ర శిల్పకళాఖండాలను శ్రమజీవులైనవారు సమాజం కోసం సంపదనుత్పత్తి చేసినట్టు నిస్వార్థం అనేది కూడా మనిషి సామాజిక స్పృహకు ఒక ఉత్పత్తి.

ప్రశాంతంగా నిద్రపోతున్న సుమతిని చూస్తున్న నాకు మంచి రోజులు వచ్చినట్లు అనిపించింది.

వచ్చేవారం కథ..
**ఆటలో అరటిపండు**
– ఓట్ర ప్రకాష్‌రావు



# ‘సింధు–సరస్వతి నాగరికత’ ఒక వాస్తవం

**తమ వితండవాదం తమదే తప్ప, విజ్ఞాన శాస్త్రం ఆధారాలతో సహా కళ్లకు కట్టినట్టు విషయాన్ని చూపిస్తున్నా, మార్క్సిస్టు పిడివాదులకు సత్యాన్ని అంగీకరించడం కష్టంగా ఉంటుందని మరొక్కసారి రుజువైంది. నిన్నటివరకూ, ‘హరప్ప నాగరికత’గా మనందరం చదువుకున్న నాగరికతను, ‘సింధు– సరస్వతి నాగరికత’గా చరిత్ర పాఠ్య పుస్తకాల్లో అభివర్ణించడం వారందరికీ అలవికాని బాధను రగిలించింది. దానిని ‘హిందుత్వ అజెండా”గా అభివర్ణిస్తూ వివాదానికి తెరలేపారు. వారికి భారతీయమైనది ఏదైనా పాపపు మాటలా వినిపించడమే బాధాకరం. అందుకే, ఇది మేధావులు ఎప్పటినుంచో వాడుతున్న పదబంధమే తప్ప రాజకీయ ఉద్దేశంతో వాడింది కాదు కనుక ఇది హిందుత్వ అజెండా కానే కాదంటూ ఎన్‌సిఆర్‌టి ప్యానెల్ అధిపతి మిచెల్ డానినో స్పష్టం చేయవలసి వచ్చింది.**




ఆరవ తరగతి సామాజికశాస్త్ర పాఠ్యపుస్తకంలో మొత్తం విషయాలను ఐదు ఇతివృత్తాలలో పొందుపరిచారు – ‘ భారతదేశం, ప్రపంచం: భూమి, ప్రజలు’, ‘గత చరిత్ర యవనిక’, ‘మనం సాంస్కృతిక వారసత్వం, జ్ఞాన సంప్రదాయాలు,’ ‘పాలన –ప్రజాస్వామ్యం,’ ‘మన చుట్టూ ఉన్న ఆర్థిక జీవనం.’ ఇందులో భాగంగా, ‘సమాజ అన్వేషణ: భారత్, దాని ఆవల’ అన్న పాఠంలో హరప్పా నాగరికతకు బదులుగా ‘సింధు– సరస్వతి’, ‘ఇండస్ –సరస్వతి’ పేర్లను ఉపయోగించడాన్ని వామపక్ష పర్యావరణ వ్యవస్థ హిందుత్వ అజెండాగా అభివర్ణిస్తూ తీవ్రంగా వ్యతిరేకించనారంభించింది. దీనితో ఈ పాఠ్యపుస్తకాలను రూపొందించిన ఎన్‌సిఆర్‌టి కమిటీ అధిపతి మిచెల్ డానినో ఆ మార్పులను సోదాహరణంగా సమర్థించుకున్నారు. హరప్పా నాగరికతను ‘సింధు–సరస్వతి’ లేదా ‘ఇండస్–సరస్వతి’ అన్న ప్రత్యామ్నాయ పేర్లతో ప్రస్తావించాలన్న నిర్ణయం కొత్తదీ కాదు, రాజకీయ అజెండాతో కూడినదీ కాదంటూ ఆయన స్పష్టం చేశారు.

విస్కాన్‌సిన్ యూనివర్సిటీకి చెందిన ఆర్కియాలజిస్టు ప్రొఫెసర్ జొనాథన్ మార్క్ కెనోయర్, బ్రిటిషు పురాతత్వశాస్త్రవేత్త జేన్ మెక్‌లన్‌టోష్, కీ.శే. రేమండ్ అల్‌చీన్ వంటి పురావస్తు తత్వశాస్త్రజ్ఞులు భారతీయ ఉపఖండం పురాతత్వశాస్త్రంపై అత్యంత పట్టు ఉండేదని, తమ రచనలలో వారే తొలిసారి ఈ పదబంధాన్ని ఉపయోగించారంటూ ఆయన చెప్పుకొచ్చారు. ఫ్రెంచి పురాతత్వశాస్త్రవేత్త జీన్–మారీ కాసల్ కూడా హరప్ప నాగరికత నేపథ్యంలో ‘సరస్వతి నది’ ఉనికి గురించి మాట్లాడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వీరితో పాటుగా కీర్తిశేషుడైన అమెరికా పురాతత్వశాస్త్రవేత్త గ్రెగరీ పోస్సెల్ తన ‘ది ఇండస్ ఏజ్’ అన్న గ్రంథంలో సరస్వతీ నదికి అనేక అధ్యాయాలను అంకితం చేసిన విషయాన్ని డానినో పట్టి చూపారు. కనుక, ఈ ప్రత్యామ్నాయ పేర్లను వాడడమే తన దృష్టిలో సరైనదని, ఐఐటి గాంధీ నగర్‌కు విజిటింగ్ ప్రొఫెసర్ అన్నారు. ఈ ప్రత్యామ్నాయ లేదా పర్యాయ పదాలను వాడటం అన్నది సరైన మార్గంలో ఒక ‘మంచి తొలి అడుగు’ అని, భవిష్యత్తులో ఆ దిశగా మరిన్ని అడుగులు వేయవలసి ఉందని అన్నారు.

కాగా, మన ప్రాచీన నాగరికతను వెలుగులోకి తేవడమే కాదు, జన్యు పరీక్షల ద్వారా మన వామపక్ష మేధువులు ప్రచారం చేసే ‘ఆర్యన్ ఇన్వేజన్ (దురాక్రమణ)’ సిద్ధాంతాన్ని కూడా శాస్త్రీయంగా తోసిపుచ్చడం కూడా జరిగిందన్న సంగతి మనం తెలుసుకోవడం అవసరం. గత ఏడాది, హరియాణాలోని హిసార్ జిల్లాలోని ప్రాచీన క్షేత్రమైన ‘రాఖీగఢీ’లో బయటపడిన మానవ అవశేషాలు సుమారు 8,000 సంవత్సరాల కిందటివని పూణెకు చెందిన డెక్కన్ కాలేజీ, కేంద్ర ఆర్కియలాజకల్ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ)కి చెందిన పరిశోధకులు కనుగొన్నారు.

వారు తవ్వకాలు జరుపుతున్న సమయంలో, ముందెన్నడూ లేని విధంగా భూగర్భంలో అతి పెద్ద ప్రాచీన గృహాలు కలిగిన పట్టణం బయటపడింది. ఆ ఇళ్లలో పెరడు, మురుగు నీటి వ్యవస్థ కూడా ఉండడం విశేషం. అంతేకాదు, మనం ఇప్పుడు చెప్పుకునే డబుల్ బెడ్‌రూం ఇళ్ల నుంచి ఆరు బెడ్‌రూంల ఇళ్లు కూడా ఆ కాలంలోనూ అందుబాటులో ఉండేవి. పరిశోధన బృందానికి రంగు రంగుల వస్త్రం, షాలు, స్కర్టు వంటివి లభించడంతో నాటి వస్త్రధారణ శైలి, ఫ్యాషన్ కూడా తెలిసాయి.

“హరప్ప నాగరికత ఏడు వేల నుంచి ఎనిమిది వేల ఏళ్ల నాటిదనే బలమైన ఆధారాలను ఈ పరిశోధనలో తేలింది. ఎఎస్ఐ విభాగం, డెక్కన్ కాలేజీ కలిసి ఈ ప్రాజెక్టుపై పని చేశాయి. ఈ పరిశోధన తర్వాత మన దేశంలో నాగరికత లేక మానవుల ఆవాసం అన్నది 8,000 ఏళ్ల కిందటి నుంచే ఉందనే అంగీకారానికి వచ్చాం” అని డెక్కన్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రబోధ్ షిర్‌వాల్కర్ స్పష్టం చేశారు. అంతేకాదు, ప్రస్తుత కాలంలో మనం ఎంత ఆధునికంగా ఉన్నామనుకుంటున్నామో, నాటి ప్రజలు కూడా అంతే ఆధునికంగా ఉన్నారంటూ ఆయన పేర్కొన్నారు. ఈ అంశాలను పాఠ్యాంశాల్లో పొందుపరచడం ద్వారా మన ప్రాచీన సంస్కృతి ఆధునిక కాలంలో కూడా ఎలా కొనసాగుతోందో ప్రపంచం తెలుసుకునే అవకాశం ఉంది.

**– నీల**

భారత హాకీలో దిగ్గజ గోల్ కీపర్ శ్రీజేశ్ శకం ముగిసింది. గత పుష్కరకాలంగా భారత హాకీ రక్షకుడిగా, అనితరసాధ్యమైన గోల్ కీపర్‌గా, వరుసగా రెండు ఒలింపిక్స్‌లో కాంస్య పతకాలు అందించిన మొనగాడిగా చరిత్ర సృష్టించిన శ్రీజేశ్ హాకీ విరమణ ప్రకటించాడు.




# భారత హాకీ 'కంచుగోడ' శ్రీజేశ్!

జాతీయ క్రీడ హాకీలో భారత్ వరుసగా రెండు ఒలింపిక్స్‌లో కాంస్య పతకాలు సాధించడమే ఓ రికార్డు అనుకొంటే..ఆ అపురూప విజయాల వెనుక కేరళకు చెందిన అసాధారణ గోల్ కీపర్ శ్రీజేశ్ ఉండటం మరింత అరుదైన రికార్డుగా మిగిలిపోతుంది.

**గోల్ కీపింగ్‌కే వన్నె తెచ్చిన మొనగాడు...**

ఒలింపిక్స్‌లో భారత్‌కు ఎనిమిది బంగారు పతకాలు అందించిన ఏకైక క్రీడ హాకీ. భారత హాకీ అనగానే మేజర్ ధ్యాన్‌చంద్, అజిత్ పాల్‌సింగ్, గణేశ్, గోవిందా, మెర్విన్ ఫెర్నాండేజ్, దిలీప్ టిర్కే, ధన్ రాజ్ పిళ్లై, ముకేశ్ కుమార్ లాంటి ఫార్వర్డులు, మణికట్టు మాంత్రికులే కనిపిస్తారు. సాధారణంగా హాకీలో గోల్స్ సాధించినవారినే మొనగాళ్లుగా పరిగణిస్తారు. అయితే.. గోల్స్ కోసం ప్రత్యర్థి జట్లు చేసిన వెరుపుదాడులను సమర్థవంతంగా అడ్డుకొంటూ తన జట్టు రక్షణ వలయానికి కవచంలా, కంచుకోటగా నిలవటం ద్వారా గోల్ కీపర్లు సైతం మొనగాళ్లుగా నిలువగలరని శ్రీజేశ్ చాటి చెప్పగలిగాడు. 2020 టోక్యో, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ వరుసగా కాంస్య పతకాలు గెలుచుకోడంలో గోల్ కీపర్ శ్రీజేశ్ ప్రధానపాత్ర పోషించడం హాకీ అభిమానులు కలకాలం గుర్తుంచుకోదగిన ఘనతగా నిలిచిపోతుంది.

**తిరువనంతపురం నుంచి ప్రపంచస్థాయికి...**

కేరళ అనగానే పీటీ ఉష, షైనీ విల్సన్ లాంటి అథ్లెట్లు, విజయన్ లాంటి ఫుట్ బాల్ దిగ్గజాలు, సంజు శాంసన్ లాంటి క్రికెటర్లు మాత్రమే గుర్తుకు వస్తారు. అయితే..హాకీ నేపథ్యం ఏమాత్రం లేని కేరళ గడ్డ నుంచి భారతహాకీలోకి రెండు దశాబ్దాల క్రితం దూసుకొచ్చిన మొనగాడే శ్రీజేశ్.



కృష్ణారావు చొప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

1998లో తన 12 ఏళ్ల వయసులో హాకీలో ఓనమాలు దిద్దుకోడానికి తిరువనంతపురంలోని జీవీ రాజా స్పోర్ట్స్ స్కూల్‌లో శ్రీజేశ్‌ను చేర్చడానికి అతని తండ్రి రవీంద్రన్ తమ ఇంటి దైవంగా భావించే గోమాతను విక్రయించాల్సి వచ్చింది.




అప్పటి వరకూ అథ్లెటిక్స్, ఫుట్ బాల్ లాంటి క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించడమే కాదు.. ఆల్ రౌండర్‌గా పేరు తెచ్చుకొన్న శ్రీజేశ్ తనకు ఏమాత్రం పరిచయం, అవగాహనలేని హాకీలో అడుగుపెట్టాడు. హాకీస్టిక్ పట్టిన వేళావిశేషం ఏమిటో కానీ శ్రీజేశ్ ఆ తరువాత రెండు దశాబ్దాల పాటు వెనుదిరిగి చూసింది లేదు. గత 14 సంవత్సరాలుగా భారత హాకీకి పెట్టని కోటలా నిలిచాడు. సునిశిత దృష్టి, ప్రత్యర్థి ఆటగాళ్ల కదలికలను ముందుగానే పసిగట్టే నేర్పు, ఓర్పులకు అద్భుత విన్యాసాలను జోడించి గోల్ కీపింగ్‌కే అంతులేని గుర్తింపు తెచ్చాడు.

**41 ఏళ్ల తర్వాత భారత్ కు ఒలింపిక్స్ పతకం...**

భారత్ తరపున గత పుష్కరకాలంలో శ్రీజేశ్ 328 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడటమే కాదు.. నాలుగు ఒలింపిక్స్‌లో పాల్గొని రెండు కాంస్య పతకాలు అందుకొన్నాడు. 2010 న్యూఢిల్లీ ప్రపంచకప్ ద్వారా తన తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన శ్రీజేశ్ అంతకు ముందు తరానికి చెందిన దిగ్గజ గోల్ కీపర్లు ఆడ్రియన్ డిసౌజా, భరత్ ఛెత్రీల నీడలో ఎదగడం ద్వారా రాటుదేలాడు. ప్రత్యర్థిజట్ల పాలిట సింహస్వప్నంగా మారాడు. కేవలం తన గోల్ కీపింగ్ ప్రతిభతోనే భారత్‌కు ప్రపంచమేటి జట్లలో ఒకటిగా గుర్తింపు తెచ్చాడు.

2010, 2014, 2018, 2023 ప్రపంచకప్ టోర్నీలు, 2014, 2018, 2022 కామన్వెల్త్ గేమ్స్, 2012 లండన్, 2016 రియో, 2020 టోక్యో, 2024 పారిస్ ఒలింపిక్స్‌ల్లో పాల్గొన్న ఘనత శ్రీజేశ్‌కు మాత్రమే సొంతం.

**అవార్డులు- రివార్డులు...**

భారత హాకీకే చిరునామాగా నిలిచిన శ్రీజేశ్‌ను భారత ప్రభుత్వం 2021 సంవత్సరానికి దేశ అత్యున్నత క్రీడాపురస్కారం మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్నతో సత్కరించింది. 2021, 2022 సీజన్లలో ప్రపంచ అత్యుత్తమ గోల్ కీపర్ అవార్డులు సైతం అందుకొన్నాడు. పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతకానికి భారత హాకీ సమాఖ్య నుంచి రూ. 15 లక్షలు, కేరళ ప్రభుత్వం నుంచి రూ.2 కోట్లు నజరానాగా అందుకొన్న శ్రీజేశ్..రానున్న కాలంలో భారత హాకీకి శిక్షకుడుగా సేవలు అందించాలని, ఆయన నేతృత్వంలో భారత హాకీ 'బంగారు కల' నెరవేరాలని కోరుకొందాం! ★

# ఘనంగా విజయనగర్ కాలేజీ ఆఫ్ కామర్స్ స్వర్ణోత్సవాలు

**భాగ్యనగర్ :** విజయనగర్ కాలేజ్ ఆఫ్ కామర్స్ స్వర్ణోత్సవ వేడుకలు ఆగస్ట్ 22న హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగాయి.

విజయనగర్ కాలేజీ అఫ్ కామర్స్‌లో చదివిన విద్యార్థులను ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దుతున్న అధ్యాపకుల పాత్ర విశిష్టమైనదని ముఖ్య అతిథిగా విచ్చేసిన త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. ఉన్నత విద్యా ప్రమాణాలను పాటించే ఇలాంటి కళాశాలలను కాపాడుకోవలసిన బాధ్యత యాజమాన్యం పైనే గాక కొంతమేర పూర్వ విద్యార్థులపైన ఉంటున్నదన్నారు. స్వర్ణోత్సవాలకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు విచ్చేయడం కళాశాల పట్ల, గురువుల పట్ల వారికి ఉన్న గౌరవానికి తార్కాణం అన్నారు.

కళాశాల ప్రెసిడెంట్ డా॥ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గడచిన యాభై ఏండ్లలో కాలేజీ కార్యనిర్వాహక సభ్యుల సేవలను కొనియాడారు.



ఆరుగురు పూర్వవిద్యార్థులకు టి. హరిహర శర్మ స్మారక అవార్డు ప్రదానం చేశారు.

ప్రతిభావంతులైన విద్యార్థులకు రాబోయే విద్యాసంవత్సరం నుండి గోల్డ్ మెడల్ ఇస్తానని డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పూర్వవిద్యార్థిని, తెలుగు యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రెడ్డి శ్యామల మరో గోల్డ్ మెడల్‌ను ప్రకటించారు.

కళాశాల కరెస్పాండెంట్ డా॥గోపాల్ మాట్లాడుతూ ఇకపై ప్రతిసంవత్సరం అక్టోబర్ 2న పూర్వ విద్యార్థుల దినోత్సవాన్ని, జనవరి 2న మాతృవందన మహోత్సవాన్ని జరపాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. విద్యా సమితి వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ శివరాజ్, కార్యనిర్వాహక సభ్యులు డాక్టర్ అశోక్ కుమార్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె వి రమణ మూర్తి, శివకోటి తదితరులు పాల్గొన్నారు. ★



# ఓటమి లేని సంస్కృతి మనది

**భాగ్యనగర్ :** జ్ఞాన,విజ్ఞానాల సమ్మేళనమే భారతీయ సంస్కృతి అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. సంస్కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్ట్ 19న జరిగిన ఏటీసీ సెంటర్ శక్తి ఆడిటోరియంలో రాఖీ ఫర్ సోల్జర్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారతదేశం అనేక సంస్కృతుల సమ్మేళనం అయినప్పటికీ ప్రధాన సంస్కృతి మాత్రం అందరూ పాటిస్తారని, అందుకే భారత్ ఎన్నటికీ ఓడిపోదని ఆయన తెలిపారు. పూల దండకు అనేక రకాల పూలు గుచ్చినా దారం మాత్రం ఒకటేనని, అందుకే భారత్ అజేయమైనదని వ్యాఖ్యానించారు.

రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ రామచంద్రరావు మాట్లాడుతూ దేశ సరిహద్దులను అనుక్షణం కాపాడే సైనిక సోదరులకు రక్ష కట్టడం ఓ గొప్ప కార్యక్రమమని ప్రముఖ వ్యాపారవేత్త భగవతి బల్‌దేవ మాట్లాడుతూ దేశాన్ని రక్షించే సైనిక సోదరులకు రక్ష కట్టడం మహిళలందరికీ గర్వకారణం అన్నారు. మేజర్ జనరల్ రాకేష్ మనోచా మాట్లాడుతూ ఈ






కార్యక్రమంలో పాలొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. సంస్కృతి ఫౌండేషన్ చైర్మన్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి మహోన్నతమైనదని తెలిపారు. విద్యార్థినులు, సంస్కృతి ఫౌండేషన్ మహిళా సభ్యులు గవర్నర్‌తో సహా ఆర్మీకి చెందిన అధికారుల, సైనికులకు రక్ష కట్టారు. ★



# గ్రామ సమితుల అభ్యాస వర్గ

**హిందూపురం :** సత్యసాయిజిల్లా సున్నంపల్లిలో గ్రామవికాస్ ఆధ్వర్యంలో గ్రామ సమితుల సమావేశం ఆగస్ట్ 17న జరిగింది. ఈ సమావేశంలో సహక్షేత్ర ప్రచారక్ భరత్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. గ్రామాలలో వ్యవసాయం చేసేవారు తగ్గిపోతున్నారని, ప్రస్తుతం రైతులు తమ పిల్లలను ఉద్యోగం సాధించాలని ఆలోచనలే కాకుండా ఉద్యోగంతో పాటు వ్యవసాయం గురించి కూడా చెప్పాలని సూచించారు.

గ్రామ వికాస ప్రాంత సంయోజక్ తిరుపతయ్య గ్రామ వికాస్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘచాలక్ రామాంజనేయులు, విభాగ్ ప్రచారక్ లక్ష్మణ్, గంగులప్ప, చంద్ర, దేవరాజ్ స్వామీజీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 30 గ్రామాల నుండి 80 మంది రైతులు పాల్గొన్నారు.

# సేవాభారతి సేవలు మరింత విస్తరించాలి

**జగిత్యాల :** సేవాభారతి ఆధ్వర్యంలో ధరూర్ క్యాంపులో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాస నూతనభవన ప్రారంభోత్సవం ఆగస్ట్ 25న జరిగింది. లక్ష్మణ్ కుమార్, ఎంపీ ధర్మపురి అరవింద్‌లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సేవాభారతి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. గ్రామీణ నిరుపేద విద్యార్థులను ఉన్నత



పౌరులుగా తీర్చిదిద్దేందుకు గత 32 సంవత్సరాలుగా వాల్మీకి ఆవాస నిర్వాహకులు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో సేవా భారతి చేపట్టబోయే ఏ కార్యక్రమానికైన తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు. జీవన్‌రెడ్డి మాట్లాడుతూ సేవాభారతి ద్వారా నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసం ఎంతోమంది నిరాశ్రయ బాలలకు అండగానిలిచి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నందుకు తన వంతు సహకారాన్నందిస్తానని తెలిపారు. సంజయ్‌కుమార్ మాట్లాడుతూ గీతా విద్యాలయం, వాల్మీకి ఆవాసంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. గతంలో ఒరిస్సాలో తుఫాను సంభవించినప్పుడు సేవాభారతి ఆధ్వర్యంలో జగిత్యాల నుండి వెళ్లి ఉచిత సేవలందించిన డాక్టర్ల బృందంలో తాను కూడా సభ్యుడిగా ఉన్నానని గుర్తు చేశారు. సేవాభారతి అఖిలభారత అధ్యక్షులు పన్నాలాల్ బన్సాలి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 1,50,000 సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని. దేశంలోని ఆరులక్షల గ్రామాలకు సేవా కార్యక్రమాలు విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఆర్ఎస్ఎస్ క్షేత్ర సేవాప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ ఆవాసం కేంద్రంగా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ భవనంలోనే గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తా మన్నారు. అలాగే ప్రభుత్వపాఠశాల విద్యార్థులకోసం అత్యాధునికమైన మొబైల్‌సైన్స్ ల్యాబ్‌తో పాటు, కిషోరి బాలికలకు వికాస శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సేవాభారతి రాష్ట్రకార్యదర్శి రామ్మూర్తి, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి–లక్ష్మణ్, వేణుగోపాలచార్య కౌశిక,కౌన్సిలర్ రాజకుమార్‌లు ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆవాస భవన నిర్మాణానికి సహకరించిన దాతలను ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆవాస విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఆవాస కమిటీ సభ్యులు డాక్టర్ భీమనాత్ని శంకర్, జీడిగే పురుషోత్తం, మదన్‌మోహన్‌రావు, టీవీ సూర్యం, అశోక్‌రావు సంపూర్ణాచారి, మధుకర్, శ్రీనివాస్, మల్లారెడ్డి,సురేష్, కైలాసం తదితరులు పాల్గొన్నారు. ★

# ప్రజాసేవ, పరిపాలనలో తరించాలి




**వరంగల్:** ఆగస్ట్ 16న హైదరాబాద్ దీక్ష ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో వాగ్దేవి గ్రూప్ ఆఫ్ కాలేజీలతో కలిసి హనుమకొండ వాగ్దేవికాలేజీ ఆడిటోరియంలో యూపీఎస్సీ రాంకర్లచే గురు వందనం కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ప్రధాన ఎన్నికల కమీషనర్ వి.ఎస్.సంపత్ మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్‌లో విజయం సాధించిన విద్యార్థులు ప్రజాసేవలో, పరిపాలనలో తరించాలని అన్నారు. వాగ్దేవి కళాశాల సెక్రటరీ డా॥ దేవేందర్‌రెడ్డి ప్రసంగిస్తూ వరంగల్‌కు చెందినవారు సివిల్ సర్వీసెస్‌కు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయ మన్నారు. ఈ కార్యక్రమంలో దీక్ష అకాడమీ సిబ్బంది, వాగ్దేవి కళాశాల, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.




తెలుసుకుందాం

# ఉమామహేశ్వరాలయం - అచ్చంపేట



మహబూబ్ నగర్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామపంచాయతీలో నల్లమల అడవీ ప్రాంతంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమే ఉమామహేశ్వరాలయం. శివుడు పార్వతీదేవితో కొలువు దీరిన ప్రాంతంగా ఇది ప్రఖ్యాతి చెందింది. శ్రీశైలం ఉత్తర ముఖ ద్వారంగా, రెండవ శ్రీశైలంగా భాసిల్లుతోన్న ఈ క్షేత్రంలో పూర్వం పార్వతీదేవి శివుడి కోసం తపస్సు చేసిందట. అలాగే చాలామంది మహర్షులు అనేక వందల సంవత్సరాల పాటు శివుడి కోసం తపస్సు చేసిన ప్రాంతమని స్కంద పురాణం ద్వారా తెలుస్తోంది. ఈ దేవాలయం కొండలో మిళితమై ఉంటుంది. ఇక్కడ సంవత్సరమంతా కొండలో నుండి నీరు సజీవ ధారగా జాలువారుతూ ఉండటం ప్రత్యేకత.

కథ

## రాక్షసుడు - కోతి

ఒక అడవిలో ఒక రాక్షసుడు ఉండేవాడు. అతను మిక్కిలి క్రూరుడు. కనిపించిన జంతువునల్లా తినేస్తుండేవాడు. దీంతో అడవిలో జంతువుల సంఖ్య తగ్గిపోతూ వస్తోంది.

ఒకనాడు అడవిలో జంతువులన్నీ సమావేశమై రాక్షసుడికి రోజుకు ఒక్క జంతువును ఆహారంగా పంపాలని నిర్ణయించుకున్నాయి. అందుకు రాక్షసుడు కూడా అంగీకరించాడు.

రోజుకొక జంతువు రాక్షసుడికి ఆహారంగా వెళుతున్నది. ఒకరోజు ఒక కోతిపిల్ల వంతు వచ్చింది. కోతిపిల్ల ఒక కట్టెల మోపును నెత్తిన పెట్టుకుని ఆడుతూ పాడుతూ బయలుదేరింది. అదురు బెదురు లేకుండా వెళుతున్న కోతిపిల్లను చూసి మిగతా జంతువులు ఆశ్చర్యపోయాయి.

కోతిపిల్ల వెళ్లి రాక్షసుడి ఎదురుగా నిటారుగా నిలుచున్నది. అది చూసి రాక్షసుడు "ఓసీ మర్కటమా? నన్ను చూస్తేనే అడవిలోని జంతువులన్నీ గజగజ వణికిపోతాయి. నీవు ఎంత పొగరుతో నిలుచున్నావు" అని హూంకరించాడు.

అప్పుడు కోతిపిల్ల "మహానుభావా! తమ వంటి



## పద్యము

ఎడ్డెమనుష్యుఁడేమెఱుఁగు నెన్ని దినంబులు గూడియుండినన్
దొడ్డ గుణాఢ్యునందుఁగల తోరపు వర్తనలెల్లఁబ్రజ్ఞ నే
ర్పడ్డ వివేకి రీతిబీ రుచిపాకము నాలుక గాకెఱుంగనే?
తెడ్డది కూరలోఁగలయ ద్రిమ్మరుచుండిననైన భాస్కరా!



భావం : భాస్కరా! మూఢాత్ముడు గుణవంతుని వెంట తిరుగుచున్ననూ అతని సద్గుణములతో కూడిన నడవడికలు గుర్తించలేడు, జ్ఞాని గుర్తించగలడు. ఎలాగనగా కూరలో తిరుగుచున్న తెడ్డు ఆ రుచిని గుర్తించలేదు. కూర యొక్క రుచి నాలుక గుర్తించును.

## శ్లోకము

గోభిర్విప్రైశ్చ వేదైశ్చ సతీభి స్సత్యవాదిభిః
అలుబ్ధై ర్దానశీలైశ్చ సప్తభిర్ధార్యతే మహీ॥

భావం : గోవులు, బ్రాహ్మణులు, వేదాలు, పతివ్రతలు, సత్యవాదులు, లోభరహితులు, దానశీలురు వల్ల భూమి వర్ధిల్లుతోంది. అంటే, ఈ ఏడుగిరి ప్రమేయం లేకపోతే ధరాతలం పాతాళానికి కుంగిపోయేదని భావం.

## జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| సన్మానం | నిరక్షరాస్యత |
| సుముఖత | సుఖం |
| కష్టం | కింద |
| పైన | విముఖత |
| అక్షరాస్యత | అవమానం |

జవాబులు : సన్మానం-అవమానం; సుముఖత-విముఖత; కష్టం-సుఖం; పైన-కింద; అక్షరాస్యత-నిరక్షరాస్యత

నిర్వహణ : నయనశ్రీ

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### మోహన్‌లాల్ పాండ్య



గుజరాత్ రాష్ట్రానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. ఆ రాష్ట్రంలో మద్యపానం, నిరక్షరాస్యత, అంటరానితనంపై పోరాటం చేశారు. 1909లో అహ్మదాబాద్‌లో వైస్రాయ్ మింటో, అతని భార్యపై పాండ్య బాంబు విసిరారు. అయితే వారు తప్పించుకున్నారు. మహాత్మా గాంధీ పిలుపు మేరకు పాండ్య క్విట్ ఇండియా ఉద్యమంలోనూ చేరారు. గాంధీజీ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఇద్దరికీ పాండ్య సన్నిహిత సహచరుడిగా మెలిగారు.



గొప్పవారికి ఆహారంగా రావడం నా అదృష్టం. కానీ నాకొక సందేహం" అన్నది.

ఏమిటది అని ప్రశ్నించాడు రాక్షసుడు. "ఎంతో ధైర్య సాహసాలు గల తమరికి నిప్పును చూస్తే భయమని అడవిలో జంతువులన్నీ ఎగతాళి చేస్తున్నాయి నిజమేనా?" అని కవ్వించింది కోతిపిల్ల.

"ఎవరా మాటన్నది? నిప్పును చూస్తే నాకు ఏమీ భయం లేదు" అన్నాడు రాక్షసుడు.

కోతిపిల్ల తను తెచ్చిన కట్టెల మోపును తీసి పరచి, దానికి నిప్పంటించి రాక్షసుడిని అందులో దూకమన్నది.

రాక్షసుడు అగ్నిలో దూకి మరణించాడు. అది చూసి కోతిపిల్ల ఆనందంతో నాట్యం చేసింది. మిగతా జంతువులన్నీ వచ్చి కోతిపిల్లను అభినందించాయి. ★

## జనరల్ నాలెడ్జ్

1. ఇజ్రాయెల్ కొత్త ప్రధాని ఎవరు?
2. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?
3. 2024 ఒలింపిక్ క్రీడలు ఏ దేశంలో జరిగాయి?

జవాబులు : 1. బెంజమిన్ నెతన్యాహు; 2. డిసెంబర్ 10; 3. ఫ్రాన్స్

## మెదడుకు మేత

ఇల్లంతా ఎలుక బొక్కలు..ఏమిటది?

జవాబు : జల్లెడ


## మంచిమాట

ఒక వ్యక్తి విలువ వారి మాటలలోని నిలకడను బట్టి తెలుస్తుంది!




# వారఫలాలు

02-08 సెప్టెంబర్, 2024



సింహంభట్ల సుబ్బారావు
6300674054

### మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

కొత్త కార్యక్రమాలు చేపడతారు. సమాజంలో మరింత గౌరవమర్యాదలు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని కష్టసుఖాలు విచారిస్తారు. రుణాలు చాలావరకూ తీరుస్తారు. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. వ్యాపారులకు పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులకు అదనపు విధులు పడవచ్చు. రాజకీయ, పారిశ్రామివర్గాలు, పరిశోధకుల కృషి ఫలిస్తుంది. 2,3 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో తగాదాలు. హనుమాన్ ఛాలీసా పఠించండి.

### వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ఆర్థికంగా మరింత అనుకూలమైన సమయం. స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. పరిచయాలు పెరుగుతాయి. విద్యార్థులకు కొన్ని అవకాశాలు సంతృప్తి. వ్యాపారులు మరింత లాభాలు దక్కించుకుంటారు. విస్తరణ యత్నాలలో పురోగతి. ఉద్యోగులకు సంతోషం కలిగించే సమాచారం. పారిశ్రామిక వర్గాల యత్నాలు సఫలం. రచయితలు, క్రీడా కారులకు నూతనోత్సాహం. 5,6 తేదీల్లో ఆస్తి వివాదాలు. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

### మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఒక ప్రకటన విద్యార్థులను ఆకట్టుకుంటుంది. వాహనాలు, భూములు కొనుగోలు. సేవాకార్యక్రమాలపై ఆసక్తి. వ్యాపారులకు అనుకున్న లాభాలు దక్కుతాయి. పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగులకు కొత్త బాధ్యతలు. రచయితలు, క్రీడాకారులకు ఊరట లభిస్తుంది. 7,8 తేదీల్లో అనారోగ్యం. కుటుంబంలో సమస్యలు. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

### కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

నిర్ణయాలలో మరింత నిదానం పాటించండి. ప్రత్యర్థుల నుంచి ఒత్తిడులు పెరుగుతాయి. ఆదాయం కంటే ఖర్చులు పెరుగుతాయి. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారులకు పెట్టుబడులు ఆలస్యమవుతాయి. ఉద్యోగులకు విధి నిర్వహణలో అవాంతరాలు ఎదురుకావచ్చు. రాజకీయవర్గాలు, కళాకారులు, రచయితలకు అవకాశాలు నిరాశ రుస్తాయి. 4,5 తేదీల్లో శుభవార్తలు. వాహనయోగం. నూతన పరిచయాలు. కనకధారాస్తోత్రాలు పఠించండి.

### సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

సమాజంలో పేరుప్రతిష్ఠలు. పాతబాకీలు వసూలవు తాయి. సన్నిహితుల నుంచి సహాయం ఉద్యోగ ప్రయత్నాలు. వ్యాపారులకు విస్తరణ కార్యక్రమాలలో పురోగతి. ఉద్యోగులకు విధి నిర్వహణలో మరింత ప్రోత్సాహకరంగా ఉంటుంది. రాజకీయ వర్గాలకు ఊహించని అవకాశాలు. కళాకారులు, పరిశోధకులకు కాస్త ఊరట. 7,8 తేదీల్లో బంధువులతో వివాదాలు. ఆదిత్య హృదయం పఠించండి.

### కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

కొత్త కార్యక్రమాలు చేపడతారు. కుటుంబంలో మీదే పైచేయి. విద్యార్థులకు కాస్త అనుకూల పరిస్థితులు. వాహనాలు, భూముల కొనుగోలులో ఆటంకాలు తొలగుతాయి. వ్యాపారులకు ఆశించిన విధంగా లాభాలు దక్కుతాయి. ఉద్యోగులకు విధుల్లో ప్రతిబంధకాలు తొలగుతాయి. పారిశ్రామిక, రచయితలకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. 2,3 తేదీల్లో మానసిక ఆందోళన. విష్ణుధ్యానం చేయండి.

### తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. కొన్ని వివాదాల పరిష్కారంలో చొరవచూపుతారు. విద్యార్థులు కొంత ఊరట చెందుతారు. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. భూములు, వాహనాల కొనుగోలు యత్నాలు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు బాధ్యతలు కొంత పెరిగినా సమర్థతను చాటుకుంటారు. 6,7 తేదీల్లో అనుకోని ఖర్చులు. అనారోగ్యం. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

### వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

శ్రేయోభిలాషులు మీకు చేదోడుగా నిలుస్తారు. గృహం, వాహనాల కొనుగోలులో ఆటంకాలు తొలగుతాయి. ధార్మిక కార్యక్రమాలపై దృష్టి సారిస్తారు. వ్యాపారులు గతం కంటే మెరుగైన లాభాలు అందుకుంటారు. పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగులకు నూతనోత్సాహంతో అడుగు. పారిశ్రామిక వేత్తలు, కళాకారులకు కాస్త ఊరట. అనుకోని ఖర్చులు. దేవీఖడ్గమాల పఠించండి.

### ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

అనుకోని విధంగా ఆదాయం మెరుగు పడుతుంది. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆలోచనలు కార్యరూపంలో పెడతారు. వ్యాపారులకు అనుకూల సమయం. ఉద్యోగులకు పని భారం నుంచి కొంత విముక్తి లభిస్తుంది. రాజకీయ వేత్తలు, కళాకారులకు గందరగోళం కాస్త తొలగు తుంది. 3,4 తేదీల్లో శారీరక రుగ్మతలు. స్నేహితులతో తగాదాలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి..

### మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఉత్సాహంగా చేపట్టిన కార్యక్రమాలు పూర్తి చేస్తారు. ఆత్మీయులు మీకు తోడుగా నిలిచి సహకరిస్తారు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారులకు విస్తరణ కార్య క్రమాలు అనుకూలిస్తాయి. ఉద్యోగులకు మరింత ప్రోత్సాహం. రాజకీయ, పారిశ్రామికవర్గాలు, రచయితలు అనుకున్న విజయాలు స్వాధీస్తారు. 4,5 తేదీల్లో బంధువిరోధాలు. ఆరోగ్యభంగం. ఆంజనేయ దండకం పఠించండి.

### కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. విద్యార్థులకు కొంత ఊరట లభిస్తుంది. కోర్టు కేసులు పరిష్కారమవుతాయి. వాహనాలు, ఆభరణాల కొనుగోలు యత్నాలు సఫలం. కొత్త పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు ఉండవచ్చు. రచయితలు, పరిశోధకులకు కొత్త ఆశలు. 7,8 తేదీలలో శారీరక రుగ్మతలు, బంధువులతో తగాదాలు. దుర్గాదేవి స్తోత్రాలు పఠించండి.

### మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతమే. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. కాంట్రాక్టర్లకు శుభవార్తలు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. ఇంటి నిర్మాణయత్నాలు కలసి వస్తాయి. బంధువులతో కీలక విషయాలు చర్చిస్తారు. వ్యాపారులకు అనుకున్న లాభాలు తథ్యం. ఉద్యోగులు విధి నిర్వహణలో ఆటంకాలు అధిగమించి ముందుకు సాగుతారు. 4,5 తేదీల్లో ఖర్చులు. కుటుంబంలో ఒత్తిడులు. గణేశాష్టకం పఠించండి.

# పదరసం-479

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | ■ | 4 | | | 5 |
| | ■ | | ■ | | ■ | | ■ | ■ | |
| 6 | | | ■ | 7 | | | | ■ | |
| ■ | ■ | 8 | | | ■ | | ■ | 9 | |
| 10 | | | ■ | | ■ | ■ | 11 | | ■ |
| | ■ | ■ | 12 | | | 13 | ■ | 14 | 15 |
| 16 | 17 | | | ■ | ■ | 18 | | ■ | |
| ■ | | ■ | 19 | 20 | | | ■ | 21 | |
| 22 | | | ■ | | ■ | 23 | | ■ | |
| ■ | | ■ | 24 | | | | ■ | 25 | |

## ఆధారాలు

**అడ్డం**

1) అడ్డూ అదుపూ లేక, యథేచ్ఛ (5)
4) వేడుకోలు, ప్రార్థన (4)
6) హద్దు (3)
7) వృద్ధుడు/వృద్ధురాలు (4)
8) రెండు ఉట్లు అమర్చి భుజాన మోసే వెదురుబద్ద (3)
9) వేగం (2)
10) ఆకతాయి (3)
11) (అరటి) దూట (2)
12) చెదరి పోయిన చరిత్ర (4)
14) తిరగబడ్డ బాణలి (2)
16) సుమారు (4)
18) బావులు కట్టుటకువాడే సిమెంటు వలయం(2)
19) అటునుంచి ఆదివారం (4)
21) మంచి (2)
22) (బిరుదు మొదలైనవి) ఇచ్చుట (3)
23) భాగం (2)
24) ఇవి దిద్దించడమంటే నేర్పడం లేదా అక్షరాభ్యాసం చేయడం (4)
25) చిన్న చెరువు (2)


**నిలువు**

1) పాటలోనిది (చరణం కాదు) పైకొచ్చింది (3)
2) ఇప్పటి కోటీశ్వరుడు ఒకప్పటి..తో సమానం (5)
3) "పైకి" లెక్కకుమిక్కిలి (6)
4) కావలసినది (4)
5) నడత (4)
9) గద్యం (3)
10) సన్నని చినుకు (3)
12) చీకటి (3)
13) కవళికలు, చేష్టలు (5)
15) దేనికోసమైనా జరిగే బాహాబాహీ, ఘర్షణ (5)
17) మోసగాడు (4)
20) గంధం (3)

## పదరసం - 478 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అ[1] | డి | యా[2] | స | ■ | తో[3] | ర | ణం[4] | ■ | కా[5] |
| ర | ■ | త | ■ | ■ | డ్వా | ■ | ర[6] | వా | ణా |
| ణ్య | ■ | న[7] | గు | బా[8] | టు | ■ | భ | ■ | చి |
| రో[9] | షం | ■ | ■ | ద | ■ | నం[10] | ఆ | స[11] | ■ |
| ద | ■ | ఊ[12] | ద | ర | ■ | ద | ■ | బ్జా[13] | క |
| న[14] | కు[15] | ■ | ■ | బం[16] | కిం | చం | ద్ర[17] | ■ | ■ |
| ■ | నా[18] | కా | బం[19] | దీ | ■ | ■ | ము | ■ | ఇ[20] |
| ■ | రి | ■ | డ | ■ | శి[21] | శు | పా | లు | డు |
| ప్రొ[22] | ల్లు | ద[23] | రి | ■ | క్ష | ■ | లో | ■ | ము |
| త్తు | ■ | మ్ము | ■ | క[24] | ణ | త | ■ | మే[25] | లు |

సినిమా



# రీ-రిలీజ్ సినిమాలే ఇక దిక్కా!?

**ఆగస్ట్ మాసంలో ఇంతవరకూ దాదాపు 30 సినిమాలు విడుదల అయ్యాయి. అందులో సక్సెస్ సాధించి, నిర్మాతలకు పెట్టుబడిని వెనక్కి తీసుకొచ్చిన చిత్రాలు రెండే రెండు. ఒకటి 'కమిటీ కుర్రోళ్ళు', రెండు 'ఆయ్'. పరిమితమైన బడ్జెట్ తో తీసిన సినిమాలు కావడంతో ఇవి రెండు సేఫ్ ప్రాజెక్ట్స్ అయ్యాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన అనేక చిత్రాలు అటకెక్కేశాయి. విశేషం ఏమంటే... ఇదే నెలలో వచ్చిన స్టార్ హీరోల రీ-రిలీజ్ మూవీస్ మంచి ఓపెనింగ్స్‌ను సాధించాయి.**

జూలై మాసం పరమ గడ్డుగా సాగింది. పట్టుమని 15 సినిమాలు కూడా ఆ నెలలో విడుదల కాలేదు. కమల్ హాసన్, శంకర్ కాంబినేషన్‌లో వచ్చిన 'భారతీయుడు-2', ధనుష్ దర్శకత్వం వహించిన 'రాయన్' వంటి అనువాద చిత్రాలే కాదు... మీడియం బడ్జెట్‌తో తెరకెక్కిన 'సారంగ దరియా, డార్లింగ్, పురుషోత్తముడు, ఆపరేషన్ రావణ్' వంటి సినిమాలు ఎలాంటి ప్రభావాన్ని చూపించలేకపోయాయి. దాంతో అందరూ ఆగస్ట్ మాసంలో రాబోతున్న సినిమాలపై ఆశలు పెట్టుకున్నారు. గడిచిన నాలుగు వారాంతాల్లోనూ 30 వరకూ సినిమాలు వచ్చాయి. కానీ పబ్లిసిటీలో చూపించిన జోరును చిన్న సినిమాలు థియేటర్లలో కలెక్షన్ల రూపంలో చూపించలేకపోయాయి. వరుణ్ సందేశ్ 'విరాజీ', రాజ్ తరుణ్ 'తిరగబడర సామీ', దర్శకుడు విజయభాస్కర్ 'ఉషా పరిణయం', అల్లు శిరీష్ 'బడ్డీ', జగపతి బాబు 'సింబా' వంటి సినిమాలు పరాజయం పాలయ్యాయి. అందరూ ఎన్నో ఆశలు పెట్టుకున్న పక్కా కమర్షియల్ సినిమాలు 'డబుల్ ఇస్మార్ట్', 'మిస్టర్ బచ్చన్' సోదిలో లేకుండా వెళ్లిపోయాయి. పూరి జగన్నాథ్, రామ్ కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' కమర్షియల్‌గా బాగా పే చేయడంతో మరోసారి వారిద్దరూ జత కట్టారు. కానీ అదే ప్యాట్రన్‌లో మూవీ సాగడంతో 'డబుల్ ఇస్మార్ట్' అభిమానులను, ప్రేక్షకులను డబుల్ డిజప్పాయింట్ చేసింది. హిందీ సినిమా 'రైడ్' ఆధారంగా హరీశ్ శంకర్... రవితేజతో తెరకెక్కించిన 'మిస్టర్ బచ్చన్' పరిస్థితీ అలానే అయ్యింది. ఈ సినిమా పాటలు బాగా పాపులర్ కావడంతో తప్పకుండా ఇది ప్రేక్షకులను అలరిస్తుందని అంతా భావించారు. రవితేజ-హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వచ్చిన మొదటి చిత్రం 'షాక్' ఆశించిన స్థాయిలో ఆడకపోయినా... ఆ తర్వాత వచ్చిన 'మిరపకాయ్' సక్సెస్ సాధించడంతో ఇదీ బాగానే ఉంటుందని అనుకున్నారు. కానీ 'మిస్టర్ బచ్చన్' ఏ మాత్రం ప్రేక్షకులను మెస్మరైజ్ చేయలేకపోయింది. ఈ యేడాది ఫిబ్రవరిలో వచ్చిన 'ఈగిల్'ను నిర్మించిన పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ సంస్థే ఇప్పుడీ సినిమాను నిర్మించింది. రవితేజతో ఆ సంస్థ గతంలో తీసిన 'ధమాకా' మంచి విజయాన్ని సాధించింది. కానీ రెండు, మూడు ప్రాజెక్ట్స్ నిరాశ పరిచాయి. ఈ నేపథ్యంలో ఇటు హీరో రవితేజ, అటు దర్శకుడు హరీశ్ శంకర్ తమ పారితోషికంలో కొంత భాగాన్ని నిర్మాతకు వెనక్కి ఇవ్వబోతున్నారనే వార్తలు ఫిల్మ్ నగర్‌లో హల్‌చల్ చేస్తున్నాయి.

**రీ-రిలీజ్ సినిమాల హవా!**

ఆగస్ట్ 9 మహేశ్ బాబు పుట్టిన రోజు. ఈ సందర్భంగా అతను నటించిన 'మురారి' సినిమా రీ-రిలీజ్ అయ్యింది. ఈ యేడాది ప్రారంభంలో సంక్రాంతి కానుకగా మహేశ్ బాబు నటించిన 'గుంటూరు కారం' వచ్చింది. అది ఫర్వాలేదనిపించినా... పూర్తి స్థాయిలో ఫ్యాన్స్‌ను, ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఆకట్టుకోలేకపోయింది. ప్రస్తుతం మహేశ్ బాబు - రాజమౌళి దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు. ఇంకా సెట్స్ పైకి వెళ్లని ఈ సినిమా కోసం ఆయన మేకోవర్ అవుతున్నారు. ఇది విడుదల అయ్యేప్పటికీ యేడాది పైగానే పడుతుందని అంటున్నారు. 2026లో సినిమా వస్తే గొప్పే అనే భావన అభిమానుల్లో ఉంది. దాంతో ఈ రెండేళ్ల పాటు మహేశ్ బాబు పాత సినిమాలతో కాలం గడిపేయాల్సి ఉంటుందని అభిమానులు ఫిక్స్ అయిపోయారు. అందుకే మహేశ్ పుట్టిన రోజున వచ్చిన 'మురారి'కి బ్రహ్మరథం పట్టారు. ఈ సినిమా మొదటి ఐదారు రోజుల్లోనే వరల్డ్ వైడ్ పది కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి, రీ-రిలీజ్ మూవీస్‌లో కొత్త రికార్డ్ సృష్టించింది. ఇక చిరంజీవి పుట్టిన రోజైన ఆగస్ట్ 22న అతని బ్లాక్ బస్టర్ మూవీ 'ఇంద్ర' విడుదలైంది. దాదాపు ఇరవై రెండేళ్ల తర్వాత వచ్చిన 'ఇంద్ర'ను ఆడియెన్స్ బాగానే రిసీవ్ చేసుకున్నారు. అదే రోజున చిరంజీవి నటించిన మరో సినిమా 'శంకర్ దాదా ఎంబీబీయస్' కూడా రీ-రిలీజ్ అయ్యింది. ఇది 20 సంవత్సరాల తర్వాత తిరిగి వచ్చింది. చిత్రం ఏమంటే... ఈ రెండు సినిమాల్లోనూ హీరోయిన్ సోనాలీ బింద్రేనే! ఈ సినిమాకూ బాగానే ఆదరణ లభించింది. దాంతో అగ్ర కథానాయకులు తమ చిత్రాలను రీ-రిలీజ్ చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. సంక్రాంతికి 'నా సామిరంగ'తో జనం ముందుకు వచ్చిన నాగార్జున నటించిన 'మాస్' సినిమాను ఆయన పుట్టిన రోజు సందర్భంగా 28న విడుదల చేశారు. ఈ మూవీతోనే డాన్స్ మాస్టర్ లారెన్స్ దర్శకుడిగా పరిచయం అయ్యాడు.

**బాలకృష్ణ నట స్వర్ణోత్సవం సందర్భంగా...**

నందమూరి బాలకృష్ణ నటించిన తొలి చిత్రం 'తాతమ్మకల' 1974 ఆగస్ట్ 30న విడుదలైంది. అంటే ఈ యేడాదితో ఆయన నటుడిగా యాభై యేళ్లు పూర్తి చేసుకున్నట్టు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 1న హైదరాబాద్ హైటెక్స్‌లో గ్రాండ్‌గా ఫంక్షన్ చేయబోతున్నారు. దీనిని పురస్కరించుకునే బాలకృష్ణ హీరోగా నటించిన ఫ్యాక్షన్ డ్రామా 'నరసింహనాయుడు' మూవీని ఆగస్ట్ 30న రీ-రిలీజ్ చేశారు. హీరోల పుట్టిన రోజు నాడే కాదు... ఏదైనా స్పెషల్ డే సందర్భంగానూ ఇలా రీ-రిలీజ్ చేయడం అనేది ఓ పద్ధతిగా మారిపోయింది. హీరో, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బర్త్ డే సందర్భంగా సెప్టెంబర్ 2న 'గబ్బర్ సింగ్', సెప్టెంబర్ 13న ధనుష్ '3', సెప్టెంబర్ 23న ప్రభాస్ 'డార్లింగ్', అక్టోబర్ 23న 'ఈశ్వర్', జనవరి 26న రిపబ్లిక్ డే కానుకగా 'ఖడ్గం' చిత్రాలను రీ-రిలీజ్ చేసే ఆలోచనలో నిర్మాతలు ఉన్నారు. పెద్ద హీరోల చిత్రాలు ఎక్కువ రాకపోవడం, మీడియం బడ్జెట్ మూవీస్ ప్రేక్షకులను మెప్పించలేకపోవడంతో ఇప్పుడు టాలీవుడ్‌లో రీ-రిలీజ్ ట్రెండే కొనసాగుతోంది. ఈ చిత్రాల కారణంగానే థియేటర్లు కొంతలో కొంత ఆక్యుపెన్సీని పొందుతుండటంతో ఎగ్జిబిటర్స్ వీటి ప్రదర్శనకే మొగ్గుచూపుతున్నారు.

– **అరుణ**, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్



# తొలి జాతీయ అంతరిక్ష దినోత్సవం

ఆకాశం తనకు హద్దు కాదని, ఒక ప్రారంభం మాత్రమేనని రుజువు చేస్తూ ప్రపంచంలో ఎవ్వరూ చేరని చంద్రుడి దక్షిణ ధృవంపై ఇస్రో పంపిన చంద్రయాన్ 3 విజయవంతంగా దిగిన ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఆగస్టు 23, 2024న భారత్ తన తొలి 'జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని' జరుపుకుంది. ప్రాచీన భారతం కూడా అంతరిక్ష రంగానికి పెద్ద పీట వేసిన విషయం తెలిసిందే. గత దశాబ్ద కాలంలో ఇస్రో 431 విదేశీ ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపింది. అంతరిక్ష వెంచర్ల ద్వారా రూ. 2,940.42 కోట్ల లాభాలను ఆర్జించగా, దాదాపు ఈ రంగానికి ద్వారాలు తెరవడంతో 300 స్టార్టప్‌లు ప్రారంభం అయ్యాయి. భవిష్యత్తులో గగన్‌యాన్, 2035 నాటికి అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రణాళికలు వేస్తున్న భారత్, అంతర్జాతీయ అంతరిక్ష నాయకుడిగా ఎదగనుంది. అనంతమైన అవకాశాలు కలిగిన అంతరిక్షంలోకి ప్రారంభమైన ఈ ప్రయాణం, విజయవంతం కావాలని కోరుకుందాం.



From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 43

